ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 338, పేజీలు : 10+4 వెల : 6.50

వచ్చే యేడాదే అయోధ్య రామమందిరం: అమిత్‌షా 5లో

ఢిల్లీ మేయర్ పీఠంపై ఆప్, బిజెపిల బాహాబాహీ

## జడ్జిల నియామకాలకు 3 రోజుల్లో కేంద్రం క్లియరెన్స్



**న్యూఢిల్లీ, జనవరి 6:** కోర్టుల్లో నియామకాలపై కేంద్రం కీలక వ్యాఖ్యలుచేసింది. మూడు రోజుల్లో 44 మంది జడ్జిల నియామకానికి క్లియరెన్స్ ఇస్తామని శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జడ్జిల నియామకంపై అలసత్వం వహిస్తున్నారని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న పేర్లను ఆమోదించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. ప్రభుత్వ వద్ద పెండింగ్‌లో ఉన్న కొలీజియం చేసిన 104 సిఫార్సులలో 44ని ప్రాసెస్ చేసి సుప్రీంకోర్టుకు పంపే అవకాశం ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి అత్యున్నత న్యాయస్థానానికి హామీ ఇచ్చారు. ఈ వారాంతంలో ప్రక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. అయితే సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతి ప్రతిపాదించిన ఐదు పేర్ల గురించి ఎస్కే కౌల్, ఎఎస్ ఒకా ప్రశ్నించారు. అయితే వీటిలో అభిప్రాయబేధాలు ఉన్నాయని అటార్నీ జనరల్ బదులిచ్చారు. దీనిపై వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని కోరారు. కాగా జస్టిస్ పంకజ్ మిథల్, సంజయ్ కరోల్‌లతో సహా ఐదుగురి పేర్లను సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం గత నెలలో సుప్రీంకోర్టు జడ్జిలుగా ప్రతిపాదించింది. అయితే దీనికి కేంద్రం నుంచి ఎలాంటి ఆమోదం రాలేదు. జడ్జిలను జడ్జిలే నియమించడం ఆదర్శవంతమైన వ్యవస్థ కాదని న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రతి వ్యవస్థకు దాని సొంత లోపాలు ఉంటాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ప్రస్తుత చట్టాన్ని అనుసరించాలని తెలిపింది. ఒకవేళన మీరు కొత్త వ్యవస్థను తీసుకురావాలనుకుంటే, శాసనకర్త దానిని చేయగలరని కోర్టు జోడించింది. గతేడాది ఏప్రిల్‌లో కొలీజియం తన సిఫార్సులను ఏకగ్రీవంగా పునరుద్ఘాటిస్తే కేంద్రం మూడు, నాలుగు వారాల్లోగా న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

## 'ఫాంహౌస్' కేసులో సిబిఐ దూకుడు

- రాష్ట్రానికి ఢిల్లీ బృందం రాక
- కేసు పూర్వాపరాలపై పరిశోధన
- సోమవారానికి అప్పీలు విచారణ వాయిదా

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఎలకు ఎరకేసు కు సంబంధించిన విచారణను సిబిఐ ఢిల్లీ విభాగానికి అప్పగించారు. ఈ కేసు విచారణను చేబట్టాలని హై కోర్టు సిబిఐ డైరక్టర్‌ను కోరడం, దీనిపై వెంటనే స్పందించిన సిబిఐ డైరక్టర్ దీని బాధ్యతలను ఢిల్లీ విభాగానికి అప్పగించడం వెంటవెంటనే జరిగిపోయాయి. అయితే ఇదే సమయంలో ఇదే కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు ఇంకా హైకోర్టులో పెండింగ్‌లో వున్నందున సోమవారం వరకు ఫైళ్ల కోసం ఒత్తిడి తేవద్దని సిబిఐకి హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఢిల్లీ సిబిఐ విభాగానికి చెందిన ఓ ప్రత్యేక బృందం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుని హైదరాబాద్‌లోని సిబిఐ అధికారులతో భేటీఅయి కేసుకు సంబంధించిన పూర్వపరాలను తెలుసుకుంది.

రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలుస్తున్న ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణ ఎట్టకేలకు సిబిఐ చేబట్టేందుకు రంగం సిద్ధమయ్యింది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం తెలిసిందే. అయితే సింగిల్ బెంచ్ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయడం విదితమే. దీనిపై వాదనలు ఇంకా సాగుతున్నాయి. సింగిల్ బెంచ్ తీర్పును సర్కారు తరపు న్యాయవాదులు తప్పుపట్టడం, దీనిని నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల తరపు న్యాయవాదులు అడ్డుకోవడం జరిగాయి.

ఈ వాదనలు శుక్రవారం కూడా హైకోర్టులో వాడిగా వేడిగా సాగాయి. ఈ కేసు విచారణ సిబిఐకి ఇవ్వడమే సరైనదని బిజెపి తరపు న్యాయవాది కూడా వాదించారు. 2014 నుంచి 37 మంది ఎంఎల్ఎలు బిఆర్ఎస్‌లో చేరారని ఆయన హైకోర్టుకు తెలిపారు. ఇతర పార్టీల నాయకులు తమ పార్టీ ఎంఎల్ఎలను కొంటున్నారని ఆరోపించే బిఆర్ఎస్ నాయకులు ఇదే సమయంలో వేరే పార్టీల ఎంఎల్ఎలకు తమ పా ర్టీలో ఎలా చేర్చుకుందని, దీని వెనుగల మతలబు ఏమిలో వివరించాలని ఆయన కోరారు. ఈ వాదనలు ఓవైపు సాగుతుండగానే ఫాం హౌస్ కుట్ర కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణను చేబట్టాలని సిబిఐ డైరక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. దీని తరువాత ఢిల్లీలోని సిబిఐ డైరక్టర్ వెంటనే రంగంలో దిగి ఈ కేసు విచారణను ఢిల్లీ విభాగానికి అప్పగించారు. అనంతరం ఈ కేసు విచారణను సోమవారానికి వాయిదా వేశారు. మరోవైపు ఫాం హౌస్ కుట్రకేసు విచారణ సిబిఐ చేబట్టాలని హైకోర్టు ఆదేశించిన ≫2



12 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

## రేవంత్ ఫిర్యాదు

### కోర్టులో ఉండాల్సిన ఫాంహౌస్ ఆధారాలు కెసిఆర్‌కు ఎలావెళ్లాయి

**మొయినాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నుండి 2014 ఎన్నికల తరువాత పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తు కంప్లైంట్ చేశారు, శుక్రవారం ఆయన మొయినాబాద్ మండల పోలీస్టేషన్‌లో కాంగ్రెస్ సీనియర్‌నేత సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్, మాజి ఎమ్మెలేలు సంపత్ కుమార్, మల్లారెడ్డి, రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజి ఎంపీ గడ్డం ప్రసాద్, తధితన సీనియర్ నాయకులతో కలిసి పార్టీ ఫిరాయించిన ఎమ్మెలేలపై, మొయినాబాద్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు, ఈ సందర్బంగా రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌ను ఏర్పాటుచేసి మాట్లాడుతూ కేసిఆర్ ఏ ఆర్దిక లాభాలను ఎరవేసి ఎమ్మెల్యేలను కోనుగోళ్ల ≫2

## లిక్కర్ స్కాంలో ఇడి రెండో చార్జిషీట్

### శరత్‌రెడ్డి బెయిల్‌పై నేడు వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి6:** ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ శుక్రవారం రౌజ్ అవెన్యూ కోర్టులో డైరెక్టరేట్ సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసింది. తాజాగా సమర్పించిన చార్జ్ షీట్‌లో పలు కీలక అంశాలు పొందుపరిచినట్లు తెలుస్తోంది. లిక్కర్ స్కామ్‌లో ఏ1గా ఉన్న మనీష్ సిసోడియా పేరును ఈడీ మొదటి చార్జ్‌షీట్‌లో చేర్చలేదు. మొత్తం 13,600 పేజీలతో ఈడీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చార్జ్‌షీట్‌లో మొత్తం 12 మంది నిందితుల పేర్లను పేర్కొన్నారు. అందులో ఐదుగురు అరెస్టయినవారు(వినయ్ నాయర్,శరత్ చంద్రా రెడ్డి, బినోయ్‌బాబు, అభిషేక్ బోయినపల్లి, అమిత్ అరోరా), 7 కంపెనీలు ఉన్నాయి. ఎన్‌ఫోర్స్ మెంట్ కేస్ ఇన్‌ఫార్మేషన్ రిపోర్టు (ఈసిఐఆర్) పాత్రపై,వివిధ ఆరోపణల కింద ఇతరులపై మరింత దర్యాప్తు జరుపుతున్నారు. సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో తెలంగాణకు చెందిన పలువురు రాజకీయ నేతలపేర్లు ఉన్నట్లు సమాచారం.

ఈడీ తన తొలిచార్జిషీట్‌లో సమీర్ మహేంద్రు, అతడి సంస్థలపై వివరాలను దాఖలు చేసింది. ఈ కేసులో ఆరోపణలపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ ఇప్పటికే నోటీసులు ఇచ్చి విచారణ జరిపిన విషయం తెలిసిందే. తొలిచార్జ్ షీట్‌లో 28సార్లు కవితపేరు ఈడీ ప్రస్తావించింది. గతంలో లిక్కర్ స్కామ్‌లో సౌత్ గ్రూప్ గురించి ఈడీ ప్రస్తావిం ≫2

## 18.29 లక్షల టన్నుల కూరగాయల కొరత

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఏడాదికి 18.29 లక్షల టన్నుల కూరగాయల కొరత ఉన్నట్లు ఉద్యాన శాఖ అంచనా వేసింది. రాష్ట్రంలో ఏడాదికి 41.75 లక్షల టన్నుల కూరగాయలు అవసరం ఉండగా, 23.46 లక్షల టన్నులు మాత్రమే సాగవుతున్నట్లు తేల్చింది. ఈ లెక్కన మిగిలిన 18.29 లక్షల టన్నుల కూరగాయలను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని పేర్కొంది.ప్రధానంగా తెలంగాణలో టమాట, వంకాయ వంటి వాటిని మాత్రమే సాగుచేస్తున్నారు. సొరకాయ, బెండకాయ, పచ్చిమిర్చి, బీరకాయ, కాకరకాయ, ఉల్లిపాయలు, ఆలుగడ్డ, బీన్స్, క్యాప్సికమ్‌ను తగినంత సాగు చేయడం లేదు. ఇక ఆకు కూరలు ఏడాదికి 1.61 లక్షల టన్నులు అవసరం ఉండగా, ప్రస్తుతం 89 వేల టన్నులు మాత్రమే సాగవుతున్నాయి. ఇక మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఢిల్లీ తదితర ప్రాంతాలనుండి కూరగాయలదిగుమతి జరుగుతోంది. ఎక్కువగారాజస్థాన్, మహారాష్ట్ర నుండి ఉల్లిగడ్డ, కర్నాటకనుండి క్యాప్సికమ్, ఉత్తర ప్రదేశ్ నుండి ఆలుగడ్డలు దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రంలో రోజు వారీ తలసరి కూరగాయల వినియోగం 325 గ్రాములు కాగా, 250 గ్రాములకు మించి లేదని లెక్క కట్టింది.

## కరెంటు లేకుండా వైద్యం ఎలా చేస్తున్నారు?

### గుడిమల్కాపూర్ పిహెచ్‌సి సేవలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



పీహెచ్‌సీలోని విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

**మెహిదీపట్నం, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గత మూడు నెలలుగా కరెంట్ లేకపోతే అధికారులంతా ఏం చేస్తున్నారని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీలు, పేషెంట్ల బాధలు కనిపించడం లేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లో పర్యటించిన మంత్రి కిషన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం అక్కడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగుల ఇబ్బందులు, వసతుల కొరత, వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో మొత్తం చీకటి ఉండటాన్ని గమనించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇదేమిటని అక్కడి అధికారులను ప్రశ్నించారు. మూడు నెలలుగా వైరింగ్ కాలిపోయి కరెంట్ లేక అంధకారంలోనే విధులను నిర్వహిస్తున్నామని పీహెచ్‌సీ అధికారులు తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫోన్‌చేసి వెంటనే పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పీహెచ్‌సీలకు కేంద్రప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేస్తుంది కాదా... మరమత్తులు ఎందు చేయించడం లేదని మరల అధికారులను అడగడంతో అలాంటిది ఏమీ ఇవ్వడం లేదని అధికారులు బదులిచ్చారు. తక్షణమే పీహెచ్‌సీలో పనులను ప్రారంభించి కరెంట్ వచ్చాలా చూడాలన్నారు. డబ్బులు లేకుంటే తన దృష్టికి తీసుకురావాలి కానీ..విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మంత్రి కిషన్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. అనంతరం పలువురు పేషెంట్లు, మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.




## ఉగ్ర సంస్థగా 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'

### కేంద్ర హోంశాఖ వెల్లడి

**శ్రీనగర్, జనవరి 6:** జమ్ముకశ్మీర్‌లో లష్కరే తోయిబా డమ్మీ సంస్థగా పనిచేస్తున్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)పై కేంద్ర హోంశాఖ చర్యలు చేపట్టింది. టిఆర్ఎఫ్‌ను శుక్రవారం ఉగ్రసంస్థగా ప్రకటించింది. యుఎపిఎ చట్టం కింద ఈ చర్యలను చేపట్టింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ వెలువరించింది. లష్కరే పరోక్ష సంస్థ 2019 నుంచి కార్యకలాపాలు చేపట్టిన టిఆర్ఎఫ్ ఓ నిషేధిత ఉగ్రవాద సంస్థ. ఉగ్ర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ ద్వారా యువతను నియమించుకుంటోంది. ఉగ్ర కార్యకలాపాలపై ప్రచారం, నియామకాలు, పాక్ నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు, ఆయుధ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి వాటికి పాల్పడుతోంది. జమ్ముకశ్మీర్ ప్రజలు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదంలో చేరేలా సామా ≫2

## ఉద్రిక్తతల మధ్య కామారెడ్డి బంద్ ప్రశాంతం

### భారీగా మోహరించిన పోలీసులు - ఎక్కడికక్కడ రైతుల అరెస్ట్

### షబ్బీర్ అలీతో పాటు పలువురు కాంగ్రెస్, బిజెపి నేతలు అదుపులోకి



కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా బంద్ నిర్వహిస్తున్న రైతు కార్యాచరణ సమితి

**కామారెడ్డి, జనవరి 6, ప్రభాతవార్త :** వ్యవసాయ భూములను సేకరిస్తూ కామారెడ్డి మున్సిపాలిటీ ప్రవేశపెట్టిన మాస్టర్ ప్లాన్ వివాదాస్పదంగా మారింది. మాస్టర్ ప్లాన్‌ను వెంటనే రద్దు చేసి తమ భూముల్లో వ్యవసాయం చేసుకోవడానికి ఇవ్వాలని కోరుతూ రైతుల కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి బంద్‌ను పాటించారు. ఉదయం నుంచి పోలీసులు పట్టణ శివార్లలో మకాం వేసి రైతులు రాకుండా అడ్డుకున్నారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట, భిక్కనూరు, రామారెడ్డి, రాజంపేట సదాశివనగర్, ఎల్లారెడ్డి తదితర పట్టణాలు, గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి పోలీసుల కళ్లు కప్పి మున్సిపల్ కార్యాలయం ఆవరణలోకి చేరుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. వెంటనే పోలీసులు రవీందర్‌రెడ్డిని, రైతులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ≫2

## ఆజాద్‌కు షాక్ : కశ్మీరీ నేతల యుటర్న్ 5లో

## దేశానికి దిక్సూచి తెలంగాణ అభివృద్ధి



హుజూర్‌నగర్‌లో శుక్రవారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న పురపాలక మంత్రి కెటిఆర్

### ప్రజల సొమ్ముతో కులుకుతున్న కేంద్రం

### తప్పయితే మంత్రి పదవికి రాజీనామా

### బిజెపికి మంత్రి కెటిఆర్ సవాల్

**హుజూర్‌నగర్, (గరిడేపల్లి) జనవరి 6 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారో ప్రజలందరు గమనిస్తునే ఉన్నారన్నారని రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు కెటిఆర్ పేర్కొన్నారు. హుజూర్ నగర్‌లో పలు అభివృద్ధి పనులను శుక్రవారం ≫2

## దేశంలో మూడు విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు

### స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్, యేల్ వర్సిటీల నజర్

### కొత్త గైడ్‌లైన్స్‌తో యుజిసి ప్రణాళికలు

**న్యూఢిల్లీ, జనవరి 6:** విదేశీ వర్సిటీల క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటుచేసేందుకు వీలుగాప్రధాని మోడీ స్వయంగా చొరవ తీసుకుంటున్నారు. ఇప్పటికే యుజిసి రూపొందించిన ముసాయిదా మార్గదర్శకాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదంచేయించాలని చూస్తున్నారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టరూపంలోకి వస్తుంది. ప్రధానంగా బ్రిటన్‌కు చెందిన యేల్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలతో పాటు అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ వర్సిటీల క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటు చేసేవిధంగా ప్రధానిమోడీ చొరవచూపిస్తున్నట్లు సమాచారం. దక్షిణాసియాలోనే విద్యారంగంలో అగ్రగామిగా భారత్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈచర్యలుచేపట్టారని చెపుతున్నారు. ముందురోజే యుజిసి తనముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయం కోసం బహిరంగపరిచింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మొట్టమొదటిసారిగా విదేశీ వర్సిటీలు క్యాంపస్‌లు భారత్ లోకి అనుమతించడం అనేది ఇదే మొదటిసారి. స్థానిక విదేశీ క్యాంపస్‌లు ప్రవేశవిధానం, దేశీయ, విదేశీ విద్యార్థులకు అనుమతులు, ఫీజుల విధానం, ఉపకారవేతనాలు వంటివాటిపైనా మార్గదర్శకాలను స్పష్టంగా రూపొందించింది. ఫ్యాకల్టీ స్టాఫ్‌ను నియమించుకునేందుకు స్వయం ప్రతిపత్తితో ఉంటాయి. అత్యధిక క్రమ బద్ధీకరణకు లోనవుతున్న భారత్‌లోని ఉన్నత విద్యారంగాన్ని ప్రక్షాళనచేసేందుకు మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ విద్యార్థులు విదేశీ అర్హతలను అందుబాటు వ్యయంతోనే సాధించేదిశగా ఈ వర్సిటీ క్యాంపస్‌ల ఏర్పాటు తోడ్పాటు నిస్తుందని అంచనా. అంతే కాకుండా భారత్‌ను ప్రపంచ విద్యాహబ్‌గా కూడా తీర్చిదిద్దేందుకు దోహదంచేస్తుంది. అలాగే



విదేశీ వర్సిటీలు కూడా భారత్‌లోని యువ ప్రతిభావంతులను చేర్చుకుని తర్ఫీదునిచ్చేందుకు అవకాశం కలుగుతుంది. కొన్ని కళాశాలలు ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆల్ఫా బెట్ ఇంక్ వంటి కంపెనీల సిఇఒలను తయారుచేసాయి. అయితేమరికొన్ని గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో అధ్వాన్నంగా ఉన్నాయి. విద్యారంగంలో గ్లోబల్‌ర్యాంకింగ్ పెరగాలంటే మరింతగా ప్రక్షాళన అవసరమని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ప్రపంచ ట్యాలెంట్ పోటీ తత్వసూచీలో చూస్తే 133 దేశాలపరిధిలో భారత్ 101వ ర్యాంకులో ఉంది. కొన్ని విదేశీ యూనివర్సిటీలు భారత్ సంస్థలతో టైఅప్ నడుపుతున్నాయి. విద్యార్థులు పాక్షికంగా భారత్‌లోచదివి పూర్తిస్థాయిలో డిగ్రీలను విదేశాల్లోనే తమ వర్సిటీల్లో పూర్తిచేసే విధంగాప్రస్తుతం కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుతం మోడీప్రభుత్వం తెచ్చిన ఈచర్యవల్ల నేరుగా భారత్‌లోనే విదేశీవిద్యను అభ్యసించే అవకాశాలు భారతీయ విద్యార్థులకు లభిస్తున్నాయి.

## అమెరికా వీసా రుసుము మరింత పెంపు

**వాషింగ్టన్, జనవరి6:** అమెరికా వెళ్లాలనుకుంటున్న వారికి ఓ విధంగా బ్యాడ్ న్యూస్. హెచ్ 1బి, ఎల్ 1ఎ, ఎల్ 1బి వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల పిటిషన్లు, అప్లికేషన్ల ఫీజులను భారీగా పెంచుతూ బైడెన్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ఫీజులకు సంబంధించిన ప్రతిపాదనలను యుఎస్‌సిఐఎస్ వెబ్‌సైట్ ద్వారా తెలిపింది. హెచ్1బి, హెచ్ 2బి, ఎల్1, ఓ1, ఇబి 5 వీసాల రుసుములు భారీగా పెరగనున్నాయి. అయితే వీటిలో ఎక్కువగా తమ ఉద్యోగులను అమెరికాకు పంపించే కంపెనీలు భరించేవే ఉన్నాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం హెచ్ 1 బి వీసా దరఖాస్తు ధరను 460 డాలర్ల నుంచి 1,055 డాలర్లకు పెరిగింది. ఎల్1 వీసా ధర 460 డాలర్ల నుంచి 1,055 డాలర్లకు పెంచాలని ప్రతిపాదించారు. హెచ్2 బి వీసా ధరను 460 డాలర్ల నుంచి 1,080 డాలర్లకు పెంచేందుకు ప్రతిపాదనలు చేశారు.



మణిపూర్‌లోని ఇంఫాల్‌లో శుక్రవారం 122 అడుగుల ఎత్తైన మార్టింగ్‌పోల్‌లో విగ్రహావిష్కరణకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# రేవంత్ ఫిర్యాదు

≫ చేసి ప్రజాస్వామ్య పరిపాలనను కూనిచేశాడని అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డతరువాత, తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు 2014లో ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు, 60 ఏండ్ల తెలంగాణ కల ఎంతో మంది అమరవీరుల త్యాగాలతో సాకారమైందని, నీళ్లు నిధులు నియామకాలు, జరుగుతాయని స్వయం పాలనతో రాష్ట్ర ప్రజలు సకల సౌకర్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటారని, తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు అధికారం ఇచ్చారని అన్నారు, కాని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ ప్రజల, అమరవీరుల ఆకాంక్షను తుంగలో తొక్కి, పరిపాలనపై దృష్టి పెట్టకుండా, పార్టీ ఫిరాయింపులనే ప్రతిపాదికను పెట్టుకొని ప్రతిపక్షాలను అన్నింటిని నిర్వీర్యంచేసి, తన అధికారాన్ని పదిలం చేసుకోవాలనుకున్నారన్నారు, 2014 నుండి 2018 వరకు చాలామంది ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రతి పక్షపార్టీలుగా ప్రజలు గెలిపిస్తే, వారిని లాలుచి పెట్టి, భయపెట్టి, లేదా, మంత్రి పదవులు, ప్రాజెక్టులు అప్పజెప్పడం ద్వారా నాయకులను కొనుగోలుచేసి తన పార్టీని పెంచుకొనే ప్రయత్నంచేసారు, ఆనాటి పార్టీ ఫిరాయింపులకు చంద్రశేఖర్ రావు, తెలంగాణ అభివృద్ధిలో భాగంగా ఆకర్షితులై, బంగారుతెలంగాణ పేరుతో పార్టీలుమారుతున్నామని చెప్పడం జరిగిందన్నారు, ఏ భేరసారాలు లేకుండా, ఏ ఆర్థిక లాభాలను ప్రలోభాలు పెట్టకుండా ముఖ్యమంత్రి ప్రతి పక్ష ఎమ్మెల్యేలను కొనుగోలుచేశారా! అని ప్రశ్నించారు, 2014 సంవత్సరంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను నియమనిబంధనలు ఉల్లంగించి మంత్రి పదవిలోకి చేర్చుకోవడం జరిగింది, అదేవిధంగా చాలా మంది ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను, పార్లమెంట్ సభ్యులను కూడ 2018 వరకు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించి తన పార్టీలో చేర్చుకున్నారు, 2018లో రెండో సారి తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు చంద్రశేఖర్ రావు పార్టీకి 88 మంది శాసనసభ్యులను గెలిపించి సంపూర్ణమైన మెజార్టిని ఇచ్చి, రెండోసారి కేసీఆర్ పార్టీ కేసీఆర్ పార్టీ నియమ నియమం ఉల్లంఘించడం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించకుండా 2014, 2018 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడం ద్వారా పరిపాలన మీద దృష్టి పెట్టాలని చెప్పి తెలంగాణ ప్రజలు ఇష్టమున్నా లేకపోయినా చంద్రశేఖర్ రావు కు సంపూర్ణమైన మెజార్టీని ఇచ్చి గెలిపించడం జరిగిందన్నారు, అయినా కేసీఆర్ పార్టీ ఫిరాయింపుదారులను ప్రోత్సాహించి ప్రజా స్వామ్యాన్ని కూనిచేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికివదిలేసి పరిపాలన వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ఇష్టారాజ్యంగా ఫామ్‌హౌస్‌లో పడుకొని పరిపాలనను ఈరోజు తెలంగాణ ప్రజలు ఏవిధంగా చూడాలని అన్నారు, ఇది రాజకీయ పాలనా? లేదా ప్రజా స్వామ్యపాలనా అర్ధం కాని పరిస్థితి తెలంగాణలో దాపురించిందన్నారు, ఏ అధికారం దుర్వినియోగానికి పాల్పడమని మేము ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రమాణం చేస్తామని అన్నారు, ఆ ప్రమాణ స్వీకారం ప్రకారం, చట్టం ప్రకారం ముఖ్యమంత్రి చట్టాలను ఉల్లంగించారని అన్నారు, పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేల పై తక్షణమే విచారణ జరిపించాలని కోరారు, తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేల కొనుగోళ్ల పై మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఆధారాలు కోర్టులో ఉండాలని, కాని అవి కేసీఆర్ వద్దకు ఎలాచేరాయన్నారు, ఎమ్మెల్యేల కొనుగోళ్లకేసులో ముఖ్యమంత్రి పర్యవేక్షణలో జరిగే ఏ విచారణను కూడ పర్యవేక్షణలోకి తీసుకోకూడదని కోర్టు చెప్పి సీబీఐ విచారణకు ఆదేశించిందం జరిగిందన్నారు.

# బంద్ ప్రశాంతం

≫ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు కామారెడ్డిలోని ఇందిరాచౌక్ వద్ద ధర్నా చేపట్టారు. పోలీసులు బలగాలు అక్కడికి చేరుకుని వారిని అరెస్ట్ చేసి కామారెడ్డి పోలీసు స్టేషన్‌కు తరలించారు. రైతు కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతులు, వారికి మద్దతు తెలిపిన వారు పెద్ద సంఖ్యలో కామారెడ్డికి తరలివచ్చారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నేతలు వారికి సంఘీభావం తెలుపుతూ ఉద్యమంలో భాగస్వాములు అయ్యారు. పెద్ద సంఖ్యలో రైతులు, నేతలు రావడంతో పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ నేత వెంకటరమణారెడ్డిని అరెస్ట్ చేసి రాజంపేట పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన నేతలను అరెస్ట్ చేసి కామారెడ్డి, మాచారెడ్డి, దేవునిపల్లి తదితర పోలీసు స్టేషన్లకు తరలించారు. భారీ సంఖ్యలో పోలీసులు వాహనాల్లో గస్తీ తిరుగుతూ ఎక్కడికక్కడ రైతులను అరెస్ట్ చేసి సమీపంలోని పోలీసు స్టేషన్లకు తరలించారు. మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 11వ తేదీ వరకు తెలియజేయవచ్చని అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం అభ్యంతరాలు చెబుతూ సుమారు 550 మంది కోర్టు నుంచి నోటీసులు పంపించారు. మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా రైతులు సంతకాలు సేకరణ చేసిన లేఖను రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సోమేష్‌కుమార్‌కు పంపించారు. అదేవిధంగా పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు కూడా లేఖను పంపించారు.

దీనిపై స్పందించిన మంత్రి కేటీఆర్ ఒక ప్రకటన చేస్తూ ఇది కేవలం ప్రతిపాదనలు మాత్రమేనని, దీనిపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, రైతుల కమిటీతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో అధికారులు రైతులకు అవగాహన కల్పించలేకపోవడం వల్ల రైతుల నుంచి నిరసన వ్యక్తం అయ్యిందని ఆయన అన్నారు. రైతుల భూములు ఎక్కడికీ పోవని, అందరితో చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకుంటామని, రైతులు ఆందోళన విరమించి సహకరించాలని ఆయన కోరారు. మాస్టర్ ప్లాన్ అన్నది ఆయా ప్రాంతాల అభివృద్ధికోసం తయారుచేస్తారని, అమలు ఏకపక్షంగా ఉండదని, అందరితో చర్చించి లోపాలు ఉంటే సవరించి అమలుచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అయితే తమకు స్పష్టమైన హామీ ఇవ్వడమే కాకుండా పచ్చటి పంటపొలాల స్థానంలో మాస్టర్ ప్లాన్ అమలుచేసే అంశాన్ని బేషరతుగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులను ఉపయోగించి తమను ఎంత ఇబ్బందులు పెట్టినా తమ లక్ష్యం చేరేవరకు ఉద్యమం నిలిపేది లేదని రైతుల కార్యాచరణ కమిటీ నాయకులు స్పష్టం చేశారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్రాల ప్రధానకార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

# 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'

≫ జిక మాధ్యమాల వేదికగా టీఆర్‌ఎఫ్ ప్రభావితం చేస్తోంది. జమ్ముకశ్మీర్‌లోని అమాయక ప్రజలు, భద్రతా దళ సభ్యుల హత్యల పథక రచనకు సంబంధించి ఇప్పటికే టీఆర్ఎస్ సభ్యులు, అనుబంధ వర్గాలపై భారీ సంఖ్యలో కేసులు నమోదయ్యాయి అని ఆనోటిఫికేషన్‌లో వెల్లడించింది. లష్కరే-ఈ-తొయిబా-హరిన్ పేరుతో టీఆర్‌ఎఫ్‌ను వ్యవహరిస్తుంటారు. ఇక టీఆర్‌ఎఫ్ కమాండర్ షేక్ సజాద్ గుల్‌ను యుఏపీఏ చట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. దేశ జాతీయ భద్రత, సార్వభౌమత్వానికి ఈ సంస్థ కార్యకలాపాలు ప్రమాదకరంగా పరిణమించాయని కేంద్రం పేర్కొంది. కశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాజ్యాంగ ప్రతిపత్తిని తొలగించిన తొమ్మిది నెలల తర్వాత ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్) పేరు బయటకు వచ్చింది. 2020 ఏప్రిల్ 1వ తేదీన కుప్వారాలోని కెరాన్ ప్రాంతంలో మొదలైన ఎన్‌కౌంటర్ సందర్భంగా ఈ సంస్థను గుర్తించారు. టీఆర్‌ఎఫ్ తొలితరం కేడర్‌లోని స్థానిక కశ్మీరీలను వాఘా సరిహద్దు మీదుగా పాక్‌కు రప్పించి అక్కడ శిక్షణ ఇచ్చింది. మరికొందరు యువకులను నియంత్రణ రేఖ నుంచి అక్రమంగా భారత్‌లోకి పంపింది. గతేడాది ఆగస్టులో టీఆర్‌ఎఫ్‌అగ్రనాయకుడు అబ్బాస్ షేక్‌ను భారత సైనిక దళాలు కశ్మీర్‌లో అంతమొందించాయి. స్పోర్ట్స్ వేర్ ధరించిన దళాలు అతడి స్థావరాన్ని చుట్టుముట్టి కాల్చిచంపాయి. ఇతను గత వరిష్ఠిలో వివిధ ఉగ్రసంస్థల్లో పని చేశాడు. ఇతర సంస్థల్లో పనిచేసిన పలువురు ఉగ్రవాదులు ఇప్పుడు టీఆర్‌ఎఫ్‌లో కనిపిస్తున్నట్లు దళాలు పేర్కొన్నాయి. ఉగ్రదాడి మొత్తాన్ని బాడీ కెమెరాలతో చిత్రీకరిస్తారు. వీటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారంచేసి మరికొంత మంది యువకులను ఆకర్షిస్తారు.

# సిబిఐ దూకుడు

≫ దరిమిలా ఢిల్లీ సిబిఐ విభాగం నుంచి ఓ ప్రత్యేక బృందం హైదరాబాద్‌కు చేరుకుని ఇక్కడి సిబిఐ అధికారులతో మంతనాలు జరిపి ఈ కేసు పూర్వపరాలను పరిశీలించింది. మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ చేబట్టేందుకు సిట్ నుంచి తమకు ఎలాంటి వివరాలను సిట్ ఇవ్వడం లేదని, దీనిపై చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన ప్రయోజనం కలగడం లేదని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ఈ కేసులో సర్కారు అప్పీలుపై తుది నిర్ణయం వెలువడే వరకు విచారణకు సంబంధించి సిట్ చేబట్టిన విచారణ తాలూకు వివరాలను అడగ రాదని ఆదేశించింది. ఈ కేసుపై సర్కారు అప్పీలుకు సంబంధించి హైకోర్టు సోమవారం వెలువరించే తీర్పు తరువాత ఢిల్లీ సిబిఐ బృందం కొత్తగా ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేసి విచారణ చేబట్టే వీలుంది. అనంతరమే ఆ బృందం సిట్ అధికారులను కలిసి అన్ని పత్రాలను ఇతర వివరాలను సేకరించే వీలుంది.

# రెండో చార్జిషీట్

≫ చింది. ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో పలు సంచలన విషయాలు ఉన్నట్లు సమాచారం. అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి సహా మరో నలుగురిపై తొలి చార్జ్‌షీట్ దాఖలైంది. ఈ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి శరత్ చంద్రారెడ్డి బెయిల్ పిటీషన్‌పై శనివారం సిబిఐ కోర్టులో విచారణ జరగనుంది. శరత్ చంద్రారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించనున్నారు. విజయనాయర్, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రాంరెడ్డి, బినయ్‌బాబు జ్యూడిషియల్ కస్టడీ శనివారం ముగియనుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ నిందితులను ప్రవేశపెట్టనుంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన నిందితులందరిపై మరో కామన్ చార్జ్‌షీట్‌ను 2023 జనవరి 6న దాఖలు చేస్తామని ఈడీ ఇది వరకు స్పెషల్ జడ్జీ ఎంకె నాగ్‌పాల్‌కు తెలిపింది. ఈ మేరకు రెండో చార్జ్‌షీట్‌ను ఈడీ తాజాగా దాఖలు చేసింది. కాగా ఆరో నిందితుడు అమిత్ అరోరా కూడా ప్రస్తుతం జుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

7-1-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాషాఢ

పాడ్యమి తె.05-07; పునర్వసు రా.01-54

వర్జ్యం మ.12-38 ల 02-24

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:06/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 135428
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
09076 10837 15687 20578 40034
41005 54068 85107 90791 92274
4th Prize Rs.200/-
1072 1214 2072 4910 5743 6162 6446
7282 7668 9880
5th Prize Rs.100/-
0461 1558 1948 3410 3903 7248 7396
7712 8769 8815
6th Prize Rs.50/-
0025 1340 2456 3897 5586 7086 8456
0042 1363 2477 3942 5609 7265 8703
0088 1445 2627 4032 5669 7327 8845
0241 1473 2638 4062 5918 7458 8882
0353 1582 2754 4072 5921 7581 8893
0417 1604 2779 4115 5981 7605 9052
0427 1683 2908 4119 6140 7841 9340
0460 1748 2912 4166 6168 7856 9381
0491 1924 2936 4242 6175 7931 9729
0529 2136 3118 4265 6206 8015 9789
0759 2162 3233 4321 6239 8042
0935 2165 3374 4770 6271 8304
1105 2222 3479 4977 6416 8314
1194 2359 3625 5298 6567 8320
1254 2438 3691 5424 7025 8401

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 637945
2nd Prize Rs.7000/- 36181
3rd Prize Rs.3500/-
01805 09572 14988 21433 30092
35991 46656 50801 55840 70736
4th Prize Rs.200/-
3995 4652 4961 5958 6325 6567 6844
8024 8278 9526
5th Prize Rs.100/-
0231 3871 4315 4680 5205 5948 6612
7771 8306 8849
6th Prize Rs.50/-
0041 1730 3341 5082 6048 7241 8783
0055 1971 3398 5147 6143 7316 8893
0085 1990 3497 5207 6203 7476 8927
0227 2004 3595 5244 6310 7601 8994
0325 2018 3622 5323 6464 7674 9019
0461 2019 3626 5374 6543 7716 9136
0513 2201 3828 5463 6628 7778 9142
0781 2371 3876 5469 6811 7854 9599
0864 2615 4051 5517 6826 8147 9706
0899 2639 4104 5641 6949 8349 9707
0966 2789 4143 5770 6980 8417
1187 2916 4324 5871 7017 8509
1300 2946 4337 5932 7024 8511
1495 3133 4559 5935 7030 8622
1625 3244 4783 5946 7144 8733

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:06/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 291364
2nd Prize Rs.7000/- 50282
3rd Prize Rs.3500/-
04808 09026 17191 18506 61634
65388 77360 79903 90358 97061
4th Prize Rs.200/-
0244 1305 2598 2993 3480 4770 7849
7983 9306 9539
5th Prize Rs.100/-
2284 2593 3473 4640 6477 7189 7402
7956 8140 9512
6th Prize Rs.50/-
0038 1538 3242 4697 6152 7672 8955
0304 1572 3365 4826 6183 7681 8970
0321 1645 3422 4859 6415 7710 9011
0378 1775 3474 4948 6546 7778 9514
0537 1950 3496 5236 6716 7780 9584
0560 2033 3499 5268 6768 7863 9590
0719 2049 3655 5291 7010 7990 9758
0746 2241 3667 5312 7074 8333 9813
0858 2326 3776 5482 7179 8355 9943
0867 2520 4185 5555 7180 8466 9945
0956 2635 4232 5557 7310 8570
1130 2772 4295 5770 7380 8602
1365 2813 4437 5853 7399 8865
1378 2996 4523 6074 7435 8871
1499 3129 4634 6138 7514 8917

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 469637
2nd Prize Rs.7000/- 81859
3rd Prize Rs.3500/-
04924 11083 13076 25120 58044
62045 64704 67466 73805 96263
4th Prize Rs.200/-
0116 2661 2871 3385 3710 5983 6614
6961 8716 9180
5th Prize Rs.100/-
0087 1579 1686 2206 2900 3715 4448
5689 6691 7051
6th Prize Rs.50/-
0025 1920 3600 4887 6474 7897 9222
0045 1956 3644 5010 6675 7930 9229
0290 1965 4018 5101 7079 7940 9312
0437 1983 4148 5102 7143 7964 9390
0498 2273 4210 5192 7269 8227 9393
0666 2436 4214 5193 7285 8319 9579
0940 2642 4233 5203 7309 8339 9618
1272 2808 4314 5289 7311 8410 9753
1301 2823 4321 5510 7330 8463 9764
1321 2903 4430 5630 7372 8677 9897
1572 2993 4483 5700 7395 8679
1715 3090 4687 5724 7447 8840
1766 3227 4747 6131 7602 8855
1797 3267 4791 6296 7689 8943
1849 3414 4853 6448 7808 9197

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:06/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 947842
2nd Prize Rs.7000/- 99271
3rd Prize Rs.3500/-
04136 15986 16778 19248 32394
59737 61154 62140 79778 87688
4th Prize Rs.200/-
3974 6215 6885 7053 7099 7476 7799
8125 9489 9851
5th Prize Rs.100/-
0918 1268 2620 3886 3919 5451 5856
8355 9598 9685
6th Prize Rs.50/-
0030 1967 2757 3994 5662 7330 8749
0113 1997 2833 4250 5868 7343 8961
0137 2045 2862 4252 5946 7598 9076
0326 2050 2902 4283 6009 7676 9099
0399 2091 2953 4321 6251 7780 9310
0588 2213 3077 4530 6622 8175 9344
0991 2287 3353 4957 6695 8254 9416
1039 2418 3530 5107 6861 8277 9446
1065 2471 3569 5305 6869 8296 9960
1415 2557 3643 5313 6993 8299 9962
1573 2572 3683 5339 7139 8301
1601 2583 3688 5487 7164 8309
1650 2658 3727 5573 7271 8323
1793 2665 3761 5583 7272 8412
1807 2668 3828 5605 7327 8628

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 232876
2nd Prize Rs.7000/- 75628
3rd Prize Rs.3500/-
14742 29284 33435 41640 52700
69973 83305 91295 93693 97577
4th Prize Rs.200/-
0045 1015 2302 2748 3774 3856 5265
5722 6981 7688
5th Prize Rs.100/-
1928 2939 3306 4077 4929 5532 6104
6187 7373 9616
6th Prize Rs.50/-
0044 1689 2730 4455 5824 7029 9425
0194 1727 2809 4507 5982 7082 9512
0446 1749 2814 4561 6000 7407 9714
0474 1783 2857 4613 6043 7493 9741
0606 1826 2933 4978 6139 7519 9759
0636 1909 3012 5052 6151 7614 9773
0654 1936 3097 5060 6243 7674 9802
0780 2201 3455 5082 6393 7827 9883
0869 2251 3491 5223 6477 7911 9886
1072 2393 3516 5305 6499 8060 9948
1146 2422 3968 5402 6525 8329
1304 2423 4236 5521 6550 8373
1329 2452 4260 5587 6602 8460
1366 2649 4268 5808 6658 8962
1645 2693 4435 5818 6853 9355

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:06/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 569507
2nd Prize Rs.7000/- 81817
3rd Prize Rs.3500/-
04939 16771 25425 40592 47393
47541 51116 91676 96020 98273
4th Prize Rs.200/-
0765 1467 2133 3647 5553 6637 7194
7355 7699 7834
5th Prize Rs.100/-
0819 2347 2829 3481 6965 7310 7824
7863 7865 8269
6th Prize Rs.50/-
0006 0880 2235 3996 4752 6486 8742
0016 0910 2399 4101 4825 6647 8911
0130 1094 2423 4107 4841 6906 9052
0183 1132 2441 4206 4926 7098 9100
0265 1277 2621 4276 4942 7118 9120
0273 1289 2627 4323 4982 7125 9216
0278 1413 2712 4344 5472 7317 9329
0311 1485 2763 4439 5485 7505 9365
0361 1548 2820 4477 5539 7706 9673
0365 1575 3020 4518 5591 7997 9831
0368 1682 3043 4531 6002 8004
0431 1832 3405 4561 6112 8346
0606 1899 3507 4640 6207 8545
0649 2053 3601 4676 6289 8582
0807 2177 3603 4704 6349 8682

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 741789
2nd Prize Rs.7000/- 50724
3rd Prize Rs.3500/-
03762 33675 50692 68155 71673
73336 77259 78811 83784 98426
4th Prize Rs.200/-
0032 0792 1199 1395 3230 3588 3948
7159 7489 8107
5th Prize Rs.100/-
1553 1699 3885 4148 5283 5507 6249
6735 7592 8484
6th Prize Rs.50/-
0122 1148 2536 3780 5152 6818 8821
0123 1253 2588 3805 5165 7289 8873
0189 1433 2684 3975 5208 7437 8887
0213 1467 2703 4020 5363 7727 9116
0262 1522 2881 4037 5491 7728 9643
0378 1788 2940 4038 5582 7736 9650
0574 1832 3112 4061 5901 8073 9733
0599 1839 3264 4079 5957 8208 9825
0603 1970 3381 4230 5980 8289 9862
0669 2099 3617 4345 6292 8311 9938
0693 2135 3618 4364 6422 8323
0747 2258 3635 4528 6476 8325
1043 2392 3639 4737 6488 8353
1081 2406 3685 4997 6689 8708
1127 2495 3734 5027 6804 8816

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:06/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 632200
2nd Prize Rs.7000/- 45192
3rd Prize Rs.3500/-
03686 03778 07014 07105 25944
48474 49188 52459 74510 86046
4th Prize Rs.200/-
0698 3536 3539 3691 4064 4382 6858
7097 7211 8507
5th Prize Rs.100/-
1176 2655 3374 5138 5333 5496 6051
6544 7113 8851
6th Prize Rs.50/-
0068 1912 2944 4482 6069 7987 9074
0270 2159 3237 4598 6079 8042 9175
0540 2311 3286 4602 6165 8057 9287
0569 2313 3355 5001 6196 8155 9332
0744 2541 3421 5036 6256 8181 9507
0831 2558 3623 5041 6508 8213 9527
0915 2564 3809 5052 6694 8265 9573
1175 2681 3925 5065 6746 8375 9631
1230 2697 4027 5098 7060 8458 9832
1273 2699 4063 5285 7215 8475 9838
1286 2753 4129 5354 7237 8524
1475 2787 4193 5481 7250 8624
1651 2789 4194 5655 7255 8938
1778 2796 4356 5710 7405 8980
1800 2826 4455 5792 7799 9042

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 256277
2nd Prize Rs.7000/- 67700
3rd Prize Rs.3500/-
14300 16703 30938 34149 43257
44876 46047 60250 79384 91117
4th Prize Rs.200/-
1809 2944 3384 3535 4013 5361 6189
7217 7585 8917
5th Prize Rs.100/-
0305 0469 2336 4113 6245 6456 6909
8013 9207 9225
6th Prize Rs.50/-
0150 1975 3213 4842 6069 6988 8651
0243 2031 3302 4863 6117 6989 8741
0485 2108 3313 4873 6244 7026 8903
0502 2149 3415 4882 6276 7150 8923
0590 2437 3736 4949 6300 7490 9009
0787 2491 4007 5047 6326 7741 9150
1224 2653 4047 5101 6475 7799 9266
1271 2669 4097 5240 6513 7932 9638
1277 2722 4174 5254 6563 7945 9674
1554 2767 4206 5435 6565 8179 9774
1651 2768 4288 5503 6650 8236
1670 2861 4343 5658 6690 8241
1760 2945 4603 5870 6778 8384
1836 3114 4700 5891 6880 8488
1947 3180 4807 5998 6923 8581

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:06/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 948739
2nd Prize Rs.7000/- 61699
3rd Prize Rs.3500/-
15543 26940 37718 48116 59338
61220 72548 83428 83666 94225
4th Prize Rs.200/-
0238 0763 0792 1331 1473 1584 1816
5960 8389 8691
5th Prize Rs.100/-
0407 0476 2312 4645 4802 5522 6249
7287 9153 9159
6th Prize Rs.50/-
0136 1314 2966 4562 6218 8055 9039
0147 1355 2993 4722 6285 8065 9264
0206 1497 3023 4919 6484 8080 9297
0242 1557 3031 4964 6553 8244 9429
0391 1578 3184 5173 6962 8255 9512
0562 1601 3236 5474 7017 8416 9660
0621 1655 3269 5574 7026 8458 9701
0751 1711 3290 5596 7290 8472 9839
0936 1780 3435 5601 7537 8489 9847
1029 1786 3456 5719 7567 8513 9954
1088 1866 3940 5728 7849 8568
1114 2125 4077 6018 7855 8585
1176 2269 4218 6095 7904 8619
1219 2647 4235 6195 7924 8749
1237 2769 4305 6197 8001 8927

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 836462
2nd Prize Rs.7000/- 58238
3rd Prize Rs.3500/-
14284 14915 25676 47273 58779
69427 71346 71801 82188 93738
4th Prize Rs.200/-
1012 3907 4852 5358 6461 6680 6868
8938 8988 9202
5th Prize Rs.100/-
1359 2522 2788 3681 5292 5912 6717
7494 7518 9192
6th Prize Rs.50/-
0094 1484 3177 4347 5867 7259 8674
0113 1577 3480 4348 5984 7533 8777
0206 1614 3504 4689 6030 7652 8935
0264 1835 3528 4698 6089 7663 8997
0287 1887 3600 4857 6149 7704 9149
0655 1927 3602 4941 6150 8068 9286
0716 2004 3604 4973 6233 8072 9398
0770 2018 3620 5008 6535 8085 9548
0813 2043 3705 5134 6657 8192 9716
0906 2128 3901 5399 6663 8278 9809
0994 2133 3984 5486 6719 8309
1015 2176 4048 5501 6863 8410
1069 2484 4090 5624 6872 8514
1207 2659 4158 5737 7057 8638
1295 3097 4294 5797 7256 8654

# రాష్ట్రంలో కొత్తగా 9 కరోనా పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి6:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,401పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5262 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,98,651మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,228మంది కోలుకోగా (99.50శాతం)శుక్రవారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో8 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణ అభివృద్ధి

≫ ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజల సొమ్ముతో కేంద్ర ప్రభుత్వం కులుకుతుందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డ ఎనిమిదిన్నర సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వానికిమన రాష్ట్రం పన్నుల రూపంలో రూ.3,68,000 కోట్లను చెల్లిస్తే మన రాష్ట్రానికి మాత్రం కేవలం రూ.1 లక్ష 68వేల కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈ విషయంలో తాను చెప్పింది తప్పయితే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కెటిఆర్ సవాల్ విసిరారు. నేను చెప్పింది నిజమైతే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేయకపోయినా కనీసం తెలంగాణ ప్రజల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల రూపకల్పన నేడు దేశానికి దిక్సూచిలా నిలిచాయని తెలిపారు. దేశంలో తలసరి ఆదాయం రూ.1 లక్ష 49వేలు అయితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2లక్షల 79వేలుగా ఉందన్నారు. దీనిని బట్టి ఎవరు సమర్థవంతమైన పాలన అందిస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. మోడీ కంటే ముందు ఉన్న 14మంది ప్రధానమంత్రులు అందరు కలిసి రూ.56 లక్షలకోట్ల అప్పులు చేస్తే ఎనిమిదిన్నర సంవత్సరాలకాలంలో ఒక్కమోడీనే రూ.100 లక్షల కోట్లు అప్పు చేసి ప్రతి భారతీయుడిపై రూ.1లక్ష 25వేల అప్పు భారాన్ని మో పాడని ఆరోపించారు. రాష్ట్రంలో చేసిన అప్పులు పెట్టుబడులుగా మార్చి సంపదను పెంచే విధంగా పునరుత్పత్తి చేస్తుంటే మోడీ ప్రభుత్వం కళ్లు మండుతున్నాయన్నారు. అవార్డులు ఉత్తగానే రావని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల ద్వారానే దేశంలోనే అత్యుత్తమ అవార్డులన్నీ మన రాష్ట్రానికి దక్కాయని తెలిపారు. తెలంగాణలో ఆదర్శపాలన అందిస్తున్న కెసిఆర్ నాయకత్వపటిమను, దక్షతను దేశాభివృద్ధికి అవసరమైన కార్యక్షేత్రంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అందిస్తున్న సంక్షేమపథకాలు ఇతరరాష్ట్రాలలో విస్తరించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. విషయ పరిజ్ఞానం లేని అవగాహన లేని బిజెపి నాయకులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి నలుగురు సన్నాసి ఎంపిలు తోడై నిరంతరం కెసిఆర్‌పై దుర్భాషలాడుతున్నారని, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ పేరు బిఆర్ఎస్‌గా మారిందే తప్ప జెండా, అజెండా మారలేదని అదే డిఎన్ఏతో అభివృద్ధి వైపు, ప్రజాసంక్షేమం వైపు పరుగులు తీస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలిచిన మూడేండ్ల కాలంలో రూ.3వేల 500 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉప ఎన్నిక సమయంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిధులను మంజూరు చేయడమే కాకుండా పనులు పూర్తి చేసేందుకు పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సాగు నీటిరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రూ.2వేల కోట్లతో కొత్త ఎత్తిపోతల పథకాలు గతంలో ఉన్న లిఫ్ట్‌ల మరమ్మతులు వ్యవసాయానికి సాగునీటిని అందజేసే కాలువల మరమ్మత్తుల కోసం నిధులు వెచ్చించినట్లు తెలిపారు.

రూ.35కోట్లతో నియోజకవర్గంలోని తండాలకు ప్రధాన రహదారులతో పాటు లింక్‌రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో ప్రస్తుతం ఇఎస్ఐ, డిస్పెన్సరీని ప్రారంభించుకున్నామని, త్వరలోనే పూర్తిస్థాయి హాస్పటల్‌ను నిర్మిస్తామని తెలిపారు. పెండింగ్‌లోఉన్న 2,100 డబల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం రూ.60కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు రైతుబంధు ద్వారా 66 లక్షలమంది రైతుల ఖాతాలలో రూ.65వేలకోట్లను జమ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని హు జూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకోసం రూ.35 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే సైదిరెడ్డి కోరగా మంత్రి కెటిఆర్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పాలకీడు మండ లంలోని జాన్‌పహాడ్ దర్గాను, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ జహంగీర్‌దర్గా మాదిరిగా అభివృద్ధిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తక్కువకాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప విజనరీ కెటిఆర్ నిలిచారని తెలిపారు. తెలంగాణలో కెసిఆర్ అందిస్తున్నపాలనతో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని దీంతో తెలంగాణలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కెసిఆర్‌నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో దేశంలో ఒకసంచలనం సృష్టిస్తుందనితెలిపారు. మొదట ఇఎస్ఐడిస్పెన్సరీ తోపాటు ఎస్‌టివో కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోసంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు శానంపూడి సైది రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, భాస్కర్‌రావు, భరత్, చిరుమర్తి లింగయ్య, గాదరికిశోర్, కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్‌తోపాటు మున్సిపల్ చైర్మన్లు గెల్లి అర్చన రవి,చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, నియోజకవర్గంలోనిజడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృషభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగులకు స్థాన చలనం. వాహన యోగం.

**కన్య:** వ్యాపారులకు పోటీ. శత్రువులు మిత్రులవుతారు.కళాకారులకు ప్రోత్సాహం.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు పోటీ.


**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

- **పాలకుర్తి సంతోష్ శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.75 కోట్లు

మరణాలు-67.07 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

# ప్రతి పేద ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు

● గట్టుప్పల్‌లో చేనేత క్లస్టర్లు ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**చండూరు / గట్టుప్పల్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రతి పేదవారి గడప గడపకు చేరేలా సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పురపాలక, పట్టణ అభివృద్ధి, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం మును గోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలంలో 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 8 కోట్ల 91లక్షల 75వేల రూపాయలతో గట్టుప్పల్, తేరట్‌పల్లి చేనేత సమూహాలకు భూమి పూజ, నేతన్న సహాయం చేసే సంక్షేమ పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేతన్నకు ఇచ్చిన మాట ప్రకారం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని చెప్పి శుక్రవారం శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ఈ చేనేత క్లస్టర్ వల్ల గట్టుప్పల్‌లో 460 మంది లబ్ధిదారులకు మేలు కలుగుతుందని, చేనేత శాఖ ద్వారా ఆసు యంత్రాలు, భీమా, పొదుపు కార్యక్రమాల కింద సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మును గోడు ఉప ఎన్నికల సందర్భంగా గట్టుప్పల్ మండల ఇన్నాళ్లలో పనిచేసిన మండలాన్ని అన్ని హంగులతో తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. మునుగోడు శాసన సభ్యులుగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించారని, ఆతరువాత రెండు సార్లు నియోజకవర్గంలో పర్యటించినట్లు తెలిపారు. గతంలో పనిచేసిన శాసన సభ్యులు 4 సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, ప్రస్తుత శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు, జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎంఎల్‌సీలు ఎల్ రమణ, ఎంసి కోటిరెడ్డి, శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి,గాదరి కిశోర్, రవీంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, ఆర్డీవో జయ చంద్రా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా చండూరులో హెలిపాడ్‌కు చేరుకున్న మంత్రి కెటిఆర్‌కు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, జెడ్‌పి చైర్మన్ నరేందర్‌రెడ్డి, శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చండూరుటౌన్:** చండూరు మున్సిపాలిటీలో ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంసి కోటిరెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలతో కలిసి రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. చండూరులో రహదారి సుందరీకరణకు రూ. 30కోట్లు, రూ. 2 కోట్లతో సమీకృత మార్కెట్, 5లక్షలతో షాపింగ్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా రూ.30కోట్లతో మెయిరోడ్ సెంటర్ లైట్స్, 10వార్డులకు సిసి రోడ్డుకు 2కోట్ల రూపాయలు, 2కోట్ల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్,2కోట్ల రూపాయలతో చండూరు మున్సిపల్ భవనం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేశారు.కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కోడి వెంకన్న, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్; కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాదిక శ్రీనివాస్ గుంటి వెంకటేశం, మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం మాదవి వెంకట్‌రెడ్డి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పథకాల ఆర్థిక సహాయానికి ఆమోదం

చైర్మన్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి. రమణాచారి అధ్యక్షతన శుక్రవారం ఉదయం బొగ్గులకుంటలోని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం ధార్మిక భవన్‌లోని పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వైస్‌చైర్మన్ వనం జ్వాలా నర్సింహారావు, సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, పురాణం సతీష్, డా. సువర్ణ సులోచన, సభ్యకార్యదర్శి వి.అనిల్‌కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి, పరిషత్తు కార్యనిర్వాహణాధికారి యు.రఘురామశర్మ తదితర కార్యనిర్వాహక కమిటీ హాజరై పలు పథకాలకు సంబంధించి అర్హులైన వారికి పరిషత్తు ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వివేకానంద విదేశీవిద్యా పథకం కింద ఇటీవల నిర్వహించిన మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన 120మంది విద్యార్థులకు గరిష్టంగా ఒక్కొక్కరికి 20లక్షల రూపాయల స్కాలర్‌షిప్ మంజూరుచేస్తూ వారికి ధృవపత్రాలు అందజేయాలని; శ్రీ రామానుజ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద పేదవర్గాలకు చెందిన 21మంది పోస్ట్‌మెట్రిక్ బ్రాహ్మణ విద్యార్థులకు మొత్తం 2లక్షల 80వేల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయుటకు; బ్రాహ్మణ ఆర్థిక సహాయ పథకం బెస్ట్ కింద ఎంపికైన 510మంది లబ్ధిదారుల జాబితాను ఆమోదించి సదరు లబ్దిదారులకు 16కోట్ల 76లక్షల రూపాయల మొత్తాన్ని సబ్సిడీ రూపంలో వారివారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలలో జమచేయుటకు సూచనలు; వేదశాస్త్ర / వేదపండితులకు ఆర్థిక సహాయ పథకం కింద 75 సంవత్సరాలు పైబడిన ఇద్దరు వేద / శాస్త్ర పండితులకు ప్రతినెల 2వేల 500రూపాయల చొప్పున గౌరవభృతి ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ మొత్తమును నెలనెలా వారి వ్యక్తిగత బ్యాంక్‌ఖాతాలో జమచేయడానికి కార్యనిర్వాహక కమిటీ సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.



మంత్రి హారీశ్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య

## బిసిల బడ్జెట్ 20వేల కోట్లకు పెంచండి

ఆర్థికమంత్రి హారీశ్‌రావుకు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** బిసిల బడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హారీష్‌రావును కోరారు. ఈమేరకు శుక్రవారం హారీష్‌రావునివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు బిసి డిమాండ్లపై చర్చించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 52శాతం ఉన్న బిసిలబడ్జెట్ ఇప్పటివరకు 2శాతానికిలోపే ఉందని దానిని కనీసం 10శాతానికైనా పెంచాలన్నారు. అలాగే బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాలు కోసం 3వేల కోట్లు, ఎంబిసి కార్పొరేషన్‌కు 2వేలకోట్లు కేటాయించాలన్నారు. అంతేకాకుండా బిసి ఫెడరేషన్లకు 2వేలకోట్లు కేటాయించాలని, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న విధంగానే ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ,పిజీ, డిగ్రీ,ఇంటర్ తదితర కాలేజీ కోర్సుల చదివే బిసి విద్యార్థులకు మొత్తం ఫీజుల స్కీంను పునరుద్దరించాలని కోరినట్లు తెలిపారు. అలాగే పెరిగిన ధరల ప్రకారం మెస్‌ఛార్జీలు పెంచాలనీ, విదేశీ విద్యా స్టైఫాండ్‌కు కేటాయించే బడ్జెట్ మూడింతలు పెంచాలని కోరినట్లు పేర్కొన్నారు.మంత్రి కలిసినవారిలో లాల్‌కృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి రేలింగ్‌ను ఢీకొన్న స్కూటీ

ఇద్దరు దుర్మరణం

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 6. ప్రభాతవార్త:** స్కూటి అదుపుతప్పి రోడ్డుపక్కనున్న రేలింగ్‌ను ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌ష్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హాయత్‌నగర్ గణేష్‌నగర్‌కు చెందిన పతులోతు రవి కుమారుడు హారికృష్ణ(22) ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటాడు. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అతను తన బంధువుల అమ్మాయి నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన దరావత్ అనుష(21)తో కలిసి వనస్థలిపురం నుంచి కుంట్లూర్ మీదుగా గౌరెల్లి రేడియల్ రోడ్డులో వెళ్తున్నారు. ఇందుకూరి వెంచర్ సమీపంలో మలుపు వద్ద వారి స్కూటీ అదుపుతప్పి రోడ్డుపక్కనున్న రేలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళ్తున్న వారు వారిరువురిని చికిత్స నిమిత్తం హాయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా... అప్పటికే వారు మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలి పారు. హారికృష్ణ తండ్రి రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి అమానుషం

బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

ప్రభుత్వానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై కొందరు యువకులు దాడి చేయడం అమానుషమని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) విమర్శించింది. ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన యువకులను వెంటనే అరెస్టు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శి చైతన్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు డిమాండ్ చేశారు. ఈ నెల 2వ తేదిన నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎం మల్లికార్జున్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు పాఠశాలలోకి చొరబడి ఎంఈవో, హెచ్‌ఎం సమీక్షంలోనే కులం పేరుతో దూషించి, బూతులతో తిట్టారని చైతన్య తెలిపారు. ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ సంఘం పక్షాన అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒక ఉపాధ్యాయున్ని అవమానించేలా వ్యవహారించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. శాస్త్రీయ దృక్పథంతో పనిచేసే ఉపాధ్యాయులను టార్గెట్ చేసి అవమానించడం హేయమైన చర్య అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్ గతంలో వినాయక చవితి చందాను ఇవ్వలేదనే సాకుతో టీచర్‌పై కక్షగట్టి గ్రామ వీధుల్లో తిప్పుతూ గుడిలోకితీసుకెళ్లి బలవంతంగా చేయని తప్పుని.. అలాగే చెప్పని మాటలను అతనిపై రుద్ది అతని చేత క్షమాపణ చెప్పించడం అంటే అది కుల దురంహాకారమేనని కాబట్టి దుండగులను వెంటనే అరెస్టు చేసి.. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కల్పదర్శి చైతన్య డిమాండ్ చేశారు.

### ఉపాధ్యాయుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి: పిడిఎస్‌యు

నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర అధ్యక్షులు పి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడికి రక్షణ కల్పించాలన్నారు.

## పోలీసు ఉద్యోగాల భర్తీలో ముగిసిన మరో అంకం

### రాత పరీక్షకు లక్షా 11 వేలకుపైగా అభ్యర్థులకు అర్హత

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి మరో అంకం ముగిసింది. పిఎంటి, పిఈటి పరీక్షల నిర్వహణ ఈ నెల ఐదవ తేదీ సాయంత్రంతో ముగియడంతో మార్చి రెండవ వారం నుంచి ఏప్రిల్ మూడవ వారం వరకు జరగనున్న రాత పరీక్షలకు లక్షా 11,209 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీసు నియామక మండలి శుక్రవారం మీడియాకు వెల్లడించింది. పిఎంటి, పిఈటి పరీక్షల కోసం రెండు లక్షల 7106 మంది అభ్యర్థులు హాజరవగా ఇందులో లక్షా 11,209 మంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. కాగా పిఎంటి, పిఈటి పరీక్షలు డిసెంబర్ ఐదవ తేదీన మొదలై జనవరి ఐదవ తేదీతో ముగిశాయి. ఇందులో హైదరాబాద్‌లో 24 రోజులు, నల్లగొండలో 23 రోజులు, రాచకొండలో 23 రోజులు, సైబరాబాద్‌లో 22 రో జులు, వరంగల్‌లో 22 రోజులు, ఖమ్మంలో 22 రోజులు, మహబూబ్‌నగర్‌లో 22 రోజులు, కరీంనగర్ లో 20 రోజులు, నిజామాబాద్‌లో 11 రోజులు, ఆదిలాబాద్ లో 10 రోజుల పాటు పిఎంటి, పిఈటీ పరీ క్షలను నిర్వహించారు. ప్రాంతాల వారిగా పిఎంటి, పిఈటి పరీక్షలకు హాజరైన వారు ఉత్తీర్ణులైన వారి వివరాలు పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో 9178 మంది హాజరైతే 4780 మంది ఉత్తీర్ణత సాధించారు. సైబరాబాద్‌లో 21,639 మంది హాజరైతే 9638 మంది ఉత్తీర్ణత సాధించారు. హైదరా బాద్‌లో 21,166 మంది హాజరైతే 10,697 మంది ఉత్తీర్ణత సాధించారు. కరీంనగర్‌లో 19.209 మంది హాజరైతే 11,515 మంది ఉత్తీర్ణత సాధించారు. ఖమ్మం 21,809 మంది హాజరైతే 12,567 మంది ఉత్తీర్ణత సాధించారు. మహబూబ్‌నగర్‌లో 21,600 మంది హాజరైతే 15,413 మంది ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండలో 23,554 మంది హాజరైతే 12,124 మంది ఉత్తీర్ణత సాధించారు. నిజామాబాద్‌లో 10.136 మంది హాజరైతే 5311 మంది ఉత్తీర్ణత సాధించారు. రాచకొండలో 21,224 మంది హాజరైతే 9638 మంది ఉత్తీర్ణత సాధించారు. సంగారెడ్డిలో 7264 మంది హాజరైతే 2989 మంది ఉత్తీర్ణత సాధించారు. సిద్దిపేటలో 8742 మంది హాజరైతే 4360 మంది ఉత్తీర్ణత సాధించారు. వరంగల్‌లో 21,585మంది హాజరైతే 12,387 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఉత్తీర్ణులైన వారిలో పురుష లు 83,449 మంది వుండగా మహిళలు 27,760 మంది, మాజీ సైనికులు 416 మంది వున్నారు. ఇదే సమయంలో బిసి కేటగిరిలో 52,433, ఓసి కేటగిరిలో 7300, ఎస్‌సి కేటగిరిలో 25,023, ఎస్‌టి కేటగిరిలో 26, 453 మంది వున్నారు.

ఇక 2018లో వెలువడ్డ నోటిఫికేషన్‌లో 48.52 మంది అభ్యర్థులు అన్ని పోస్టుల కు అర్హత సాధించగా ఈ సారి నోటిఫికేషన్‌లో ఇది 53.70 శాతానికి పెరిగింది. అంటే అప్పటి కంటే 5.18 శాతం ఎక్కువగా వుంది. ఇక సివిల్ ఎస్‌ఐ పోస్టులకు 52,786 మంది ఉత్తీర్ణత సాధించగా ఇదే సమయంలో సివిల్ కానిస్టేబుల్ పోస్టుల కోసం 90,488 మంది ఉత్తీర్ణత సాధించారు. దీని తరువాత అ బ్కారీ కానిస్టేబుల్ పోస్టులకు 59,325 మంది అర్హత సాధించారు. ఇతర పోస్టులకు కొంత మంతి మాత్రమే అర్హత సాధించారు.

## టిఎస్‌పిఎ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ శాండిల్య



పోలీసు అకాడమి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమి డైరెక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సందీప్ శాండిల్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హిమా యత్ సాగర్‌లోని అకాడమి డైరక్టర్ కార్యాలయంలో ఆయన వివి శ్రీనివాసరావు నుంచి బాధ్యతలు అందుకున్నారు. ఈ కార్య్ర కమంలో డిప్యూటీ డైరక్టర్లు డాక్టర్ నవీన్ కుమార్, జానకీ షర్మీల, రావుల గిరిధర్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్యకు అకా డమిలో ఘన స్వాగతం లభించింది.

## ఇండస్ట్రియల్ జోన్‌కు పచ్చటి భూములే దొరికాయా?

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** ఇండస్ట్రియల్ జోన్‌కు పచ్చటి భూములే దొరికాయా అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కామారెడ్డి పట్టణ రైతులు ఆందోళన చేస్తుంటే మున్సిపల్ మంత్రికి కనిపించడం లేదా? అంటూ ప్రశ్నించారు. ఈమేరకు ట్వీట్టర్‌లో పేర్కొన్నారు. ఒక రైతు ప్రాణాలు విడిస్తే తప్ప మీ సర్కారు స్పందించదా అన్నారు. మీ దిక్కుమాలిన నిర్ణయాలతో రైతులను బలి చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఇంకెంత మంది చనిపోతే మీ కండ్లు చల్లబడుతాయ్ అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని, రైతులకు న్యాయం చేయాలని వైఎస్సాఆర్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకునేది లేదన్నారు.

## తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు చెల్లించండి

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** గిరిజనులు, కూలీలకు ఉపాధి కల్పించే తునికాకు(బీడి ఆకు) సేకరణ బోనస్‌ను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అటవీ,పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అరణ్యభవన్‌లో కూలీలకు తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లింపులు, ఈ సీజన్‌లో తునికాకు సేకరణకు తీసుకోవాల్సి చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 జిల్లాల్లోని 37 డివిజన్‌లలో విస్తరించిన అటవీ ప్రాంతాల్లో సేకరించిన బీడి ఆకులను రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇరు రాష్ట్రాల నెట్ రెవెన్యూ షేర్‌లను తేల్చడం, కూలీలు వేర్వేరు ప్రాంతాలలో ఉండటంతో వారి వివరాల సేకరణ వల్ల బోనస్ చెల్లింపుల్లో జాప్యం జరిగిందన్నారు. తునికాకు సేకరించే కూలీల పేర్లు,బ్యాంక్ ఖాతాల వివరాల సేకరణ పూర్తయిందని, దాదాపు రూ.233 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోనస్ చెల్లింపులో తీవ్ర జాప్యం జరిగిందని, వీలైనంత త్వరగా కూలీలకు బోనస్ డబ్బులు చెల్లించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో సుమారు 2.50 లక్షల మంది గిరిజన, గిరిజనేతల కూలీలకు ఆదాయం సమకూర్చిపెట్టే తనికాకు సేకరణ ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అడవిపై స్థానిక ప్రజలకే పూర్తి హక్కులు ఉన్నాయని, అటవీ సంపదపై వచ్చే ఆదాయం కూడా ఈ ప్రాంత ప్రజలకే చెందాలనే ఉద్దేవ్యంతో రాయల్టీ డబ్బులను కూలీలకు బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, అటవీశాఖ స్పెషల్ సిఎస్ శాంతికుమారి, పిసిసిఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, అటవీ అభివృద్ధి సంస్థ విసి ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు పిసిసిఎఫ్ వినయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో దక్కని చివరిచూపు

- ఆధార్‌కార్డు ఉన్నా గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు
- మృతదేహం కుళ్లిపోయాక కుటుంబసభ్యులకు సమాచారం
- జిల్లా కేంద్రంలో కుటుంబసభ్యుల ఆందోళన



పోలీసులను నిలదీస్తున్న మృతుని బంధువులు

**సంగారెడ్డి టౌన్, జనవరి 6, ప్రభాతవార్త:** పుట్టినవాడు గిట్టక తప్పదు. పుట్టినప్పుడు సంతోషంతో పండగలు జరుపుకునే కుటుంబ సభ్యులు ఓ వ్యక్తి మృతి చెందితే చివరి చూపు కోసం ప్రయాస పడైనా మృతదేహాన్ని చూసి కన్నీటి వీడ్కోలు పలకడం చూస్తూ ఉంటాం. ఆ యువకుడు రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకు చేరి పోయాడు. క్షతగాత్రుడి జేబులో ఆదర్ కార్డు ఉన్నా అటు పోలీసులు కాని, ఇటు ఆస్పత్రి వర్గాలు కాని గుర్తించకుండా గుర్తు తెలియని వ్యక్తిగా పేర్కొంటూ చికిత్సలు, పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివారాల్లోకి వెళితే... డిసెంబరు 18న సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో క్షతగాత్రుడు (28)ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ డిసెంబరు 23న యువకుడు తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తిగా అటు పోలీసులకు కేసు నమోదు చేయడంతో ఆస్పత్రి చికిత్సలు అందు కుంటూ మృతి చెందిన వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చారు. మార్చురీలోని శవం కుళ్లిపోవడంతో దుర్వా సన వస్తుండటంతో శవాన్ని పూడ్చేందుకు యత్నిస్తున్న తరుణంలో మృతుడి జేబులో ఆదార్‌కార్డును గుర్తించగా మృతుడు జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గా గుర్తించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు తీరగా శుక్రవారం సమాచారం అందించారు.

మృతుని కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితులు సంగారెడ్డిలోని ఆస్పత్రికి చేరుకుని ఆస్పత్రి బాధ్యులపై, పుల్కల్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. జేబులో ఆదార్‌కార్డు ఉన్నా ఎలా గుర్తించలేదని కుటుంబ సభ్యులు ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు సైతం రావడంతో మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన మంత్రి దృష్టికి వెళ్లకుండా అధికారులు తగు జాగ్రత్తలు వహిస్తూ కుటుంబ సభ్యులకు పోలీసు ఠాణాకు తరలించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ యం రమణకుమార్ ఏ మేరకు స్పందిస్తారో, ఇలా మునుముందు జరగకుండా ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీల విద్యార్థులు 7, 8 తేదీల్లో పరీక్ష ఫీజు చెల్లించవచ్చు

ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు అపరాధ రుసుం రూ. 100తో వార్షిక పరీక్ష ఫీజును ఈ నెల 7, 8 తేదిల్లో చెల్లించడానికి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది. విద్యార్థులు ఫీజును కాలేజీల్లో 7, 8 తేదిల్లో చెల్లించాలని.. కాలేజీ యాజ మాన్యాలు విద్యార్థుల ఫీజులను ఇంటర్ బోర్డుకు ఈ నెల 8వ తేదిలోపు చెల్లించాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశం కేవలం మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలకు మాత్రమే వర్తిస్తుందని ఇతర కాలేజీలకు కాదని స్పష్టం చేశారు. మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ప్రభుత్వం హోం శాఖ ప్రత్యేక అనుమతులను ఇస్తూ గత నెల డిసెంబర్ 23న జీవోం ఎంఎస్ నంబర్ 72ను జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 446 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంతోపాటు.. వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫైర్ ఎన్‌వోసీ లేకుండానే ఇంటర్ బోర్డు అనుమతులు ఇచ్చేలా ఉత్తర్వులో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు 446 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ ఏడాది అనుబంధ గుర్తింపును ఇచ్చింది. అయితే ఇప్పటికే ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు గడువు ముగిసిన నేపథ్యంలో ఆయా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగ కూడదనే ఉద్దేశంతో కేవలం రూ. 100 అపరాధ రుసుంతో వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 7, 8 తేదిల్లో అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని 446 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే సుమారు 80 వేల నుంచి 90 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

## మైనార్టీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణలో సబ్సిడీ రుణాలకు గాను దరఖాస్తు స్వీకరణ గడువును పొడిగిస్తూ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయించింది. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకునే గడువు 5వ తేదీ కాగా, మరింత ఎక్కువ మందికి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో పొడిగించింది. ఈ గడువు తేదీని ఈ నెల 9వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2022-23 సంవత్సరానికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద అర్హులైన మైనార్టీలకు సబ్సిడీ రుణాలు అందచేయనుంది. ఇందులో భాగంగా లక్ష రూపాయల యూనిట్‌కు 80 శాతం, 2 లక్షల రూపాయల యూనిట్‌కు 70 శాతం సబ్సిడీతో రునాలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది.

## 15న సింగరేణి సోలార్ ప్లాంటు ప్రారంభం: సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ నిర్మించిన 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను ఈ నెల 15వ తేదీన ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ సింఎడి శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ మూడో దశ సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో భాగంగా రిజర్వాయర్‌పై 15 మెగావాట్ల సామర్థ్యంలో రెండు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. వీటిలో తొలి దశలో నిర్మించిన 5 మెగావాట్ల ప్లాంటును సంక్రాంతికి ప్రారంభిస్తున్నామన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు

నిట్ నెం.2023/E-in-C (R&B)/DCE®/EE-R/DEE-4/AEE-2/2023 తేదీ: 05.01.2023 ద్వారా పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలో ప్లాన్ స్కీం క్రింద ఒక (01) రోడ్డు పనికిగాను మూడవ పిలుపుగా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 17.01.2023న సా.3.30 గం.లు.

సం/-.ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) రాష్ట్ర రహదారులు & CRN.
DIPR.No.3047-DP/CL/Advt/1/2022-23 తేదీ:06.01.2023



గౌరవనీయ
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC) సమక్షమున
5వ అంతస్తు, సింగరేణి భవన్, లక్డీకాపూల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500004.
ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టిఎస్‌ట్రాన్స్‌కో)
బహిరంగ ప్రకటన
O.P. నెం. 02 ఆఫ్ 2023 మరియు O.P. నెం. 03 ఆఫ్ 2023

1. టిఎస్‌ట్రాన్స్‌కో యొక్క ట్రాన్స్‌మిషన్ వ్యాపారం మరియు స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్‌ఎల్‌డిసి) కార్యకలాపాల కొరకు FY 2021-22 కి సంబంధించిన వార్షిక పనితీరు సమీక్ష (ట్రూ అప్) కొరకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC) సమక్షంలో ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (TSTRANSCO) ఫైలింగ్స్‌ను దాఖలు చేసినదని యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. **ఈ ఫైలింగ్స్ O.P. నెం. 2 ఆఫ్ 2023 మరియు O.P. నెం. 3 ఆఫ్ 2023** వరుసగా కమిషన్‌చే రికార్డులోకి తీసుకోబడినవి.
2. పైన తెలిపిన ఫైలింగ్స్ యొక్క ప్రతులు **చీఫ్ ఇంజనీర్ (కమర్షియల్ & ఆర్‌ఎసి) కార్యాలయం, రూమ్ నెం. 149, 'ఎ' బ్లాక్, TSTRANSCO, విద్యుత్ సౌధ, హైదరాబాద్-500 082** నందు మరియు చీఫ్ ఇంజనీర్ / (మెట్రో జోన్, రూరల్ జోన్, కరీంనగర్ జోన్ మరియు వరంగల్ జోన్) మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్/ OMC/ TSTRANSCO (ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హైదరాబాద్‌లోని మెట్రో ఈస్ట్, మెట్రో వెస్ట్, మెట్రో సెంట్రల్ మరియు సంగారెడ్డి) వద్ద లభిస్తాయి. ఆసక్తి గల వ్యక్తులు సదరు ఏదేని కార్యాలయంనందు కార్యాలయ పని వేళల్లో సదరు ఫైలింగ్స్‌ను ఉచితంగా తనిఖీ చేసుకోవచ్చును, చదువుకోవచ్చును మరియు నోట్ చేసుకోవచ్చును. ఈ ప్రతిపాదనలు **వెబ్‌సైట్: www.tstransco.in** నందు కూడా లభిస్తాయి మరియు వీటిని **www.tserc.gov.in** నందు చూడవచ్చును. ఫోటోకాపీయింగ్ చార్జీలను నగదుగా చెల్లించి ఈ ఫైలింగ్స్ యొక్క కాపీను పైన తెలిపిన కార్యాలయాల నుండి పొందవచ్చు.
3. సదరు ఫైలింగ్స్ మీద ఆక్షేపణలు / సూచనలు ఏవైనా ఉంటే, వాటిని మద్దతు మెటీరియల్‌తో పాటు **చీఫ్ ఇంజనీర్ / కమర్షియల్ & RAC, రూమ్ నెం. 149, 'ఎ' బ్లాక్, TSTRANSCO, విద్యుత్ సౌధ, హైదరాబాద్ - 500 082 వారికి 09.02.2023, సా।। 5.00 గం।।లోపు** చేరునట్లు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా దాఖలు చేయవలెను. వాటి కాపీని తప్పనిసరిగా పైన తెలిపిన చిరునామా వద్ద మరియు కమీషన్ సెక్రటరీ, TSERC వారికి కూడా దాఖలు చేయవలెను. ఆక్షేపణలు / సూచనల మీద తగువిధంగా సంతకం చేయవలెను మరియు సదరు ఆక్షేపణలు / సూచనలను పంపిస్తున్న వ్యక్తి(వ్యక్తుల) పూర్తి పేరు మరియు తపాలా చిరునామాను వాటిలో పేర్కొనవలెను. ఏదేనీ సంస్థ లేదా ఏదేనీ కంజ్యూమర్స్ కేటగిరీ తరపున ఆక్షేపణలు / సూచనలు దాఖలు చేయబడినట్లయితే, ఆ విషయాన్ని స్పష్టంగా పేర్కొనవలెను.
4. ఆక్షేపణ / సూచనతో పాటు దిగువ తెలిపిన పట్టికను జతపర్చవలెను.

| ఆక్షేపణదారు పేరు మరియు పూర్తి చిరునామా | ఆక్షేపణ(లు)/ సూచన(ల)/ యొక్క సంక్షిప్త వివరాలు | ఎస్‌ఎల్‌డిసి కార్యకలాపం మరియు ప్రసార వ్యాపారం కోసం వార్షిక పనితీరు సమీక్ష (ట్రూ అప్) కోసం టిఎస్‌ట్రాన్స్‌కో ద్వారా ఫైలింగ్‌లపై అభ్యంతరాలు. | ఆక్షేపణ కాపీ మరియు TSTRANSCO కార్యాలయం వద్ద అందజేయబడినట్టు రుజువు జతచేయబడిందా (అవును /కాదు) | ఆక్షేపణదారు స్వయంగా విచారణలో పాల్గొనదల్చారా (అవును/కాదు) |
|---|---|---|---|---|
| | | | | |

5. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి **తేది. 27.02.2023 (సోమవారం) ఉ।। 11:00 గంటల నుండి** TSERC, 5వ అంతస్తు, సింగరేణి భవన్, లక్డీకాపూల్, హైదరాబాద్‌లోని కోర్ట్ హాల్‌లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలని భావిస్తోంది. వ్యక్తిగతంగా అభ్యంతరాలను వ్యక్తం చేయాలనుకునే వాటాదారులు పబ్లిక్ హియరింగ్ తేదీకి ముందు TSERC సెక్రటరీకి తెలియజేయాలి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07.01.2023
R.O.No. 46/22

సం/-
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
TSTRANSCO

వార్త


ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది.

-లా ఎస్ట్రేంజ్

# వెట్టిచాకిరిలో రక్షక భటులు!

అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లు ఆవేశాలు, ఆవేదనతో ఆందోళనకు నడుం కట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. అలాంటి సంఘటనలపై పాలకులు నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా ఏదో వాచావాత్సల్యం చూపి పెద్దపెద్ద ప్రకటనలు చేయడం,దర్యాప్తులకు ఆదేశించడం, విచారణ పేరుతో కాలంగడిపి ఆ తర్వాత ఆ నివేదికలను అటకెక్కించడం మామూలుగా మారింది. ఇదేదో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనో, అటు ఆంధ్రప్రదేశ్ వైస్సార్‌సీపీ, ఇటు తెలంగాణలో టిఆర్‌ఎస్ (బిఆర్‌ఎస్) అధికారంలోకి వచ్చిన తర్వాతనో ప్రారంభమైందని చెప్పడం లేదు. ఇది ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఎన్నో విచారణ కమిటీల నివేదికలు వెలుగు చూడకుండానే మిగిలిపోతున్నాయి. అందుకే కొన్ని దురాచారాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అందుకు పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న వెట్టిచాకిరికి సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా ఎంతో కాలంగా ఈ దుస్సంప్రదాయం వర్ధిల్లుతూనే ఉన్నది. 1857నాటిప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత విధించేందుకు నాటి ఆంగ్లేయులు 1861లో భారత్ పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే అమలవుతోంది. ఆ చట్టప్రకారం పోలీసు ఉన్నతాధికారులకు సహకరించేందుకు అప్పట్లో ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇన్ని దశాబ్దాలు గడిచినా ఆ చట్టాన్ని ఏదోఒక రూపంలో కొనసాగిస్తూనే ఉన్నారు. దేశమంతా ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నోసార్లు ఈ విషయం పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవోనెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సు కింద రూ.125 నుండి రూ.150 అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆ తర్వాత యధావిధిగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సెటరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీని నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు ఆ వ్యవస్థను నియంత్రిం చలేకపోవడంతో 1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సును రద్దు చేయడంతో ఆర్డర్లీలను నియమించు కునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఇందువల్ల పోలీసు కానిస్టేబుళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారనే విషయం 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినా అది ఆచరణరూపం దాల్చలేదు. సాయుధ దళాల్లో పనిచేసే వారిని ఆర్డర్లీగా నియమించుకోవాలని నిబంధనలు ఉన్నా సివిల్ పోలీసు కానిస్టేబుళ్లను కూడా కొన్ని రాష్ట్రాల్లో వినియోగించుకుంటున్నారు. 2005లో రెండో పరిపాలన సంస్కరణలసంఘం, 2008 మరోవేతన సవరణసంఘం సైతం దాన్ని రూపుమాపాలని సూచించాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న కానిస్టేబుల్ మురళీనాథ్ అను మానాస్పద మరణం తర్వాత వ్యవస్థరద్దుపై డిమాండ్లు ఊపందుకున్నాయి. అదే యేడాది ఎపి ప్రభుత్వం ఆర్డర్లీ వ్యవస్థను ఎత్తివేసింది. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్యనాయుడు నేతృత్వంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కేరళ,కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ గతంలో ఉత్తర్వులు వెలువడ్డాయి. తమిళనాడు ప్రభుత్వం 1979లోనే ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినా కొనసాగిం చడం పట్ల మద్రాసు హైకోర్టు ఇటీవల ఆగ్రహంవ్యక్తం చేసింది. మాజీ పోలీసు అధికారి మాణిక్యవేల్ దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ సందర్భంగా నాలుగునెలల్లో ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఆదేశించింది. ఇలా ఎన్నిసార్లు పాలకులు పదేపదే ప్రకటించినా,అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థమాత్రం దూరం కాలేదు.గతంలో ఉన్నత చదువులు చదివినవారు ఈ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఇష్టపడేవారు కాదు.ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక ఇదే పదివేలు అనుకుంటూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ అభ్యసించిన వారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించడమే కాకుండా ఆయుధాల వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పూర్తిశిక్షణ ఇచ్చి సంఘవిద్రోహ శక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు న్యాయమోపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. అంతచదువు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు ఆత్మాభిమానం చంపుకొని ఇలాంటి పనులు చేయాల్సి రావడంతో వారు పడుతున్న మనోవేదన అంతా ఇంతా కాదు.ఆర్డర్లీ అనే పేరుతో అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏరూపంలో, ఏ శాఖలో ఉన్నా కూకటివేళ్లతో పెరికి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే, సాటిమానవులు అన్న విషయం ఎప్పుడూ విస్మరించరాదు. అందరిలాగా వారికీ ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం కలగకుండా కాపాడుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

పువ్వును కాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు. కాని మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



షెల్లీ

## ప్రజావాక్కు



### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడంఆందోళనకర పరిణామం.ఈవిషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే బేధం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా,మెదడుకేన్సర్, లింఫోమా, న్యూరో బ్లాస్టోమా,విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి.బలహీన ఆరోగ్యవ్యవస్థ కలిగినతక్కువ, మధ్య ఆదాయ దేశాల్లోనే బాల్య కేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

తెలంగాణలో కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే.కొంచెం ఆలోచనచేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలు సైతం ఈ పోస్టులు ఎప్పటినుంచి ఖాళీగాఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ చేస్తే ఉద్యోగికి చెల్లించాల్సివచ్చే కోట్ల రూపాయలు, పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### కేసుల పరిష్కారం ఎప్పుడు?

ప్రజాప్రతినిధుల అవినీతిబాగోతాలు,వారిపై కేంద్ర దర్యాప్తు,నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి,అభియోగాలను ఎదుర్కొంటున్న వారుచట్టానికి భయపడడంలేదు.నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరికని చెప్పాలి.

-జి.అరవింద్, జగిత్యాలజిల్లా

### ప్రతిపక్షాలది గురివింద గింజ నైజం

టిఆర్‌ఎస్ స్థాపించిన మొదట్లో కెసిఆర్‌పై ఎన్నో విమర్శలు చేశాయి ప్రతిపక్షాలు.ఒక్కోడని,బలంలేనోడని టిఆర్‌ఎస్ పార్టీతో తెలంగాణ సాధించడం ఆయనవల్ల కాదని, తోకముడిచి వెనక్కి పోవలసిందేనని.టిఆర్‌ఎస్‌లో తెలంగాణసాధించి ముఖ్యమంత్రి అయ్యాక కూడా కెసిఆర్‌ను విమర్శిస్తున్నాయి. ఆ విమర్శలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చాక దానిపై విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్షపార్టీలు. భారత రాష్ట్రసమితి కాదని బందిపోట్ల రాష్ట్రసమితి అని ఒకరు, బిఆర్‌ఎస్‌తో కెసిఆర్ విఆర్‌ఎస్ తీసుకోక తప్పదని మరొకరు. ప్రజలను వంచించడానికే బిఆర్‌ఎస్ అని ఇంకొకరు. తెలంగాణనే పాలించలేని కెసిఆర్ దేశాన్ని ఎలా పాలిస్తారని ఇలా ఎన్నో విమర్శలు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ముకుమ్మడిగా కెసిఆర్‌పై విమర్శల దాడి చేస్తున్నాయి. ఈ విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు.

-మిథునం, హైదరాబాద్

### దీనావస్థ ప్రజలదే

చంద్రబాబు దీనావస్థ అంటూ కొంత మంది వెకిలి వ్యాఖ్యలు చేయడం సరికాదు. నిజానికి దీనావస్థ ప్రజలదే చంద్రబాబుకి అధికారం పోతే ఆయనకు వచ్చిన నష్టం ఏమీ లేదు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాయంటే అది చంద్రబాబు కృషి మాత్రమే. ఆ వాస్తవం గ్రహించిన ప్రజలు ఇప్పుడు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. నగరాల్లో కూర్చుని చంద్రబాబుపై వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నవారికి శునకానందం. గ్రామాల్లో రైతులు, పట్టణాల్లో ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం. మహిళలకు రక్షణ లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. నిజానికి దీనావస్థ ప్రజలదే. చంద్రబాబుది కాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

తపాలశాఖ మరిన్ని మెరుగైన సేవలు ప్రజలకు అందించాల్సినఅవసరం చాలాఉంది.75సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో చాలా పోస్టాఫీసుల్లో ఇప్పటివరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించకపోవడం విచారకరం. చాలా పోస్టు ఆఫీసులలో మనియార్డర్, రిజిస్టర్‌పోస్టు, రిజిస్టర్ పార్సిల్ చేసే సౌకర్యం లేదు. మండల కేంద్రాలలో ఉండే పోస్టాఫీసులలో కూడా సౌకర్యాలు లేవు. ఈ కారణంతో చాలామంది ప్రైవేట్ కొరియర్‌లవైపు మొగ్గుచూపుతున్నారు. తపాల కార్యాలయాలను పూర్తిస్థాయిలో అన్నివిధాలా కంప్యూటరీకరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామస్వరాజ్యం వట్టిమాటే!

**ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొన్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని,చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

మొక్కులు, కానుకలు, దక్షిణతాంబూలాలు అన్నీ సమర్పించుకున్న తర్వాత కూడా దైవం కోరిన వరాలు ఇవ్వకపోతే, కోరికలు తీర్చకపోతేపోయావు, తాము చెల్లించిన కానుకలు, దక్షిణలు తిరిగి ఇవ్వాలంటూ 'మాదన్నమాకీ రాజన్నదేవుడా...' అంటూ భక్తులు వేములవాడలోని రాజరాజేశ్వరి స్వామిని వేడుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులు సమర్పించిన కానుకలు చెల్లించడానికి ఆయన దగ్గర లక్ష్మీ ఉండదుకనుక ఏదో ఒక వరం ఇచ్చి పంపుతారనేది భక్తుల ప్రగాఢవిశ్వాసం. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలైన స్థానిక సంస్థల ప్రతినిధుల (సర్పంచుల) పరిస్థితి అందుకు అద్దంపడుతున్నది. పంచాయతీలకు నిధులు,విధులు ఇస్తాం, చట్టాలు తెచ్చాం, తెస్తున్నాం, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. కొత్త అధికారాల మాట దేవుడెరుగు ఉన్న అధికారాలకే ఎసరు పెడుతున్నారు. కేంద్రం ఇచ్చిన నిధులకు కూడా మోకాలొడ్డుతున్నారు. అందుకే అయ్యా మాకేమీ కొత్త చట్టాలు చేసి అదనంగా అధికారాలు, నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజ్యాంగసవరణ ద్వారా కల్పించిన ముప్పై తొమ్మిది ప్రభుత్వ శాఖలను గ్రామస్థాయిలో తమకు అప్పగించి కేంద్రం ఇచ్చే నిధులు దారిమళ్లించకుండా ఉంటే అదే పదివేలు అని వారు ఎంతోకాలంగా వేడుకుంటున్నారు. ఇప్పటివరకు రాజ్యాంగం కల్పించిన 29 అధికరణల్లో కేవలం 13 మాత్రమే ఇచ్చారు. ఆ 13కూడా అధికశాతం కాగితాలకే పరిమితం చేశారు. మహాత్ముడు ప్రవచిం చిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్య అంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు,నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. నిధులు, విధులు అప్పగించడంలో ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతూనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018లో కొత్తచట్టానికి రూపకల్పన చేశారు. స్థానిక సంస్థల రూపురేఖలే మారిపోతాయని, స్థానిక సంస్థల ప్రతినిధులకు చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు ఇస్తున్నామని కూడా చెప్పారు. కానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు, చివరకు ముఖ్యమంత్రులు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింతపటిష్టం చేసేందుకే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తూనే మరోకపక్క సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా తయారు చేయడం ఏనాటి నుంచో ఆరంభమైంది. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించి స్పష్టమైన సిఫార్సులు చేశాయి. కానీ వాటిని అటకెక్కించారు.వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందని భయమేఇందుకు కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశంచేసి ఉన్నత స్థాయికి చేరిన కొందరునాయకులు కూడా పంచాయతీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం విచారకరం. వాస్తవానికి దేశంలోకానీ, తెలుగురాష్ట్రాల్లో కానీ పాత తరంలో సమర్థవంతంగా పేరు తెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ నుంచి పైకి వచ్చినవారే. సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా పనిచేసినవారే. ప్రజాసమస్యలు, ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల మంచి అవగాహన ఉంటుంది. అప్పట్లో సర్పంచులకు,సమితి అధ్యక్షులకు విశేషమైన అధికారాలు ఉండేవి. రోడ్లు, విద్య, వైద్యం, ఒకటేమిటి గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు వారి పర్యవేక్షణలోనే జరిగేవి. ఆ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు జీతభత్యాలు, బదలీలు, సర్వం సమితి అధ్యక్షుని పరిధిలోనే ఉండేవి. సమితి అధ్యక్షుడు అంటే ఆయన పరిధిలోని గ్రామాలకు సర్వంఆయనే అన్నట్టుగా ఉండేది. శాసనసభ్యులు ఉన్నా అప్పట్లో సమితి అధ్యక్షులకు ఉన్నవిలువ,

### ఒక్క మాట

ప్రాబల్యం ఉండేదికాదు. అందుకే కొందరు నాయకులు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇస్తామన్నా, చివరకు శాసనసభ్యుడిగా ఎంపిక చేసే అవకాశం వచ్చినా సమితి అధ్యక్షుని పదవిని వదిలిపెట్టేందుకు ఇష్టపడేవారుకాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత అలాంటి సంఘటనలు ఎన్నో ఎదురుకావడంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విస్తుపోయారు. పార్టీతరపున శాసనసభకు పోటీ చేయాలని అనేక మంది ఉబలాటపడుతూ తెలుగు దేశం పార్టీ టిక్కెట్ కోసం తీవ్రమైనపోటీ ఉన్నతరుణంలో నల్గొండజిల్లా భువనగిరి సమితి అధ్యక్షుడుగా ఉన్న ఎలిమినేటి మాధవ్‌రెడ్డిని పిలిపించి శాసనసభ్యుడిగా పోటీ చేయమంటే సమితి అధ్యక్ష పదవిని వదిలి రాలేనని సున్నితంగా తిరస్కరించారు. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాదు. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారం ఉంది. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. అవి ఏమేరకు అమలు అవుతున్నాయో, గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయా? లేదా? వాటిని ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఇంకా ఏమైనా మార్పులు అవసరమా? ఎలాంటి మార్పులు? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన వేసిన కమిటీ 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు,స్వేచ్ఛ స్థానిక సంస్థలకే ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే రాజస్థాన్, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టాయి. 1964లో గ్రామపంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు, అధ్యయనాలు, నివేదికల పరంపర కొనసాగింది. ఇక దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30తేదీ నుండి ఈచట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టంప్రకారం రాష్ట్రంలో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీ లు,జెడ్పీటీసీలు అంటూ కొత్త పదవులు సృష్టించారు.ఈ ఐదంచెల విధానంవల్ల ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతమంది ఎన్ని రకాలుగా చెప్పినా ఆనాటి పాలకుల చెవికెక్కలేదు.వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో, అసలు వారు ఏం చేయాలో, ప్రజలకే కాదు ఇప్పటికీ వారికే తెలియకుండా పోయింది. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలతో పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయాలనే తపనతో వచ్చి సర్పంచులుగా ఎన్నికైన ఎందరో విద్యావంతులైన యువతీయువకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి నిరుత్సాహంతో నీరుగారిపోతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేక, ముఖ్యంగా నిధులులేక, కేంద్రం ఇచ్చినా అవి తమకు అందక అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. మరి కొందరు ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొ న్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంతమేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని,చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. స్థానిక సంస్థల ప్రతినిధులు కొత్త చట్టాలు, కొత్త అధికారాలు, అదనపు నిధులు అడగడంలేదు. తమ చట్టం కల్పించిన అధికారాలతోపాటు నిధులు ఇవ్వాలని 'మాదన్నమాకీ రాజన్నదేవుడా' అంటూ ఆవేదనతో చేస్తున్న అభ్యర్థనలను పాలకులు అర్థం చేసుకోవాలి. ●

# మహిళా స్వేచ్ఛ కాగితాల్లోనేనా?

బి. లలితానంద ప్రసాద్

కాల ప్రవహంలో మరో సంవత్సరం గడిచిపోయింది. అదిమిగిల్చిన ముద్రలు మిగిలిపోతూనే ఉంటాయి. ఒక్కోసారి వీడకుండా వెన్నంటి పీడిస్తూనే ఉంటాయి. వాటిలో మరోసారి భయపెడుతున్న కరోనా -19, ఉక్రెయిన్,రష్యా యుద్ధం లాంటివి, వాటి పర్యవసానాలు. జపాన్, బ్రిటన్, అమెరికా లాంటి దేశాల్లో గత 40సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత ద్రవ్యోల్బణం లాంటివి కీలకమైనవి. ఇవిగాక ఆయా దేశాల్లోని ప్రభుత్వాల నిర్వాహకాల వలన అక్కడి ప్రజలు పడే అవస్థ అంతా ఇంతా కాదు. ఇందుకు దాఖలాలు అనేకం. వీటిలో అత్యంత కీలకమైనది అఫ్ఘానిస్థాన్‌లో అక్కడి తాలిబన్ల పాలకుల కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత మానవాళి అంతటినీ నివ్వెరపోయేలా చేస్తుంది. 2021లో అమెరికా అఫ్ఘాన్ నుండి అర్థాంతర నిష్క్రమణ అనంతరం అధికారానికి వచ్చిన తాలిబన్లు మరింత ఆధునికంగా ఉండునట్లు వాగ్దానం గావించారు. కానీ అది ఏమీ జరగలేదు. ఆ ప్రకటన అనంతరం అక్కడ యువతులకు మూసిన ద్వారాలు, అన్ని దార్లకు అడ్డంకులు కల్పించే తాలిబన్లు అంతటా దర్శనమిచ్చారు. ఎందరో ఆశావాహులు అఫ్ఘాన్ విద్యావంతులు అమెరికా వెళ్లిన అనం తరం మిగిలిన వారు ఇప్పుడు ఎగిరిపోవడానికి సంసిద్ధులై ఉన్నారు. కానీ వారందరికీ వీసాలకు సంబంధించిన అడ్డంకులు ఎన్నో ఉన్నాయి. కాలానుగుణంగా ప్రతిఘటనలన్నీ గతంలో అణచివేశారు. ఈ యూనివర్సిటీ నిషేధాలు పునరుద్ధరింప లేనివిగా ఉన్నాయి. యూనివర్సిటీ అధ్యాపకుడు అక్టీవిస్ట్ హూయి రాఖ్ అదేరి బిబిసితో అన్న మాటల్లో ' అఫ్ఘాన్ మహిళలకు దేశం కాదు, అదొక పంజరం' అన్న మాటల్లో ఎంతో వాస్తవం దాగి ఉంది.తాలిబన్ల ఈ అసంబద్ధ కర్కశ నిర్ణయం ముస్లింలు మెజారిటీగా ఉన్న టర్కీ, సౌదీ, అరేబియాలలో ఖండించడం గమనార్హం. డిసెంబరు 24న తాలిబన్లు మరో తిరోగమనంలో అడుగు ముందుకేశారు. అక్కడి మహిళలు ప్రభుత్వేతర సంస్థలలో దేశంలోగాని, విదేశాల్లోగాని పనిచేయరాదని ప్రకటించారు. అఫ్ఘాన్‌లో తాలిబన్ల పాలన మధ్యయుగాల వైపు వేగవంతంగా అడుగులేస్తోంది. అక్కడ ప్రైవేట్ సంస్థల్లో మహిళలను నిషేధించడానికి కారణం అక్కడ కొందరు తల నుండి పాదాల వరకు బురకాలు ధరించలేదనేది సాకు. వారికి ఈ ఆదిమకాలం బంధనాల నుండి విముక్తి ఎప్పటికి? అక్కడ వారి జీవితాలు ఏమైపోవాలి? సమాజంలో సగభాగమైన వారి నిర్వీర్యంగావిస్తే ఆ సమాజం ఏమైపోవాలి? మన స్త్రీవాద సాహితీవేత్తలు వారిని ఆకాశంలో అర్ధభాగంగా అభివర్ణిస్తుంటారు. నిజానికి వారు పూర్ణ ఆకాశమే. అలాంటి ఆకాశమంతా అక్కడ ఇప్పుడు పంజరంలో విలవిల్లాడుతుంటే గిలగిలాకొట్టుకుంటూ ఉంటే ప్రపంచం మొత్తం నివ్వెరపోయి చూస్తూ ఉంది. ప్రపంచమంతా ముక్తకంఠంతో వీటిని ఖండించడం వారికి సంఘీభావం తెలపడం ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి. ఇలాంటివి అక్కడేకాదు ఎక్కడ, ఎవరు, ఏ రూపంలో మహిళా వివక్షతకు లేక ఇతర పలు రూపాల్లో వివక్షతలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఏ మాత్రం క్షమార్హులుకారు. విజ్ఞత, వివేకం, విచక్షణ గలవారికి ఎవరికైనా ఒకే పని ఎవరు, ఎప్పుడు ఎక్కడ, ఏ రూపంలో అయినా ఒకరు చేస్తే మంచి మరొకరు చేస్తే చెడు ఏమాత్రం కాదు. ద్వంద్వ నీతులు, రీతులు, ప్రమాణాలు, కపటం, వంచన, దగా, మోసాలు, లాంటివన్నీ మానవాళి సమస్త సంక్షోభాలకు ముఖ్యకారణాలు. వీటిని సమైక్యంగా సమిష్టిగా వ్యతిరేకించ డమే మానవీయత. ఈ నూతన సంవత్సరంలో అలాంటి మానవీయత సర్వత్రా వెల్లివిరియాలి. అందుకు తగిన సమష్టి కార్యాచరణకు ఉపక్ర మించడం తక్షణ అవసరం. అది భవిష్యత్తు రక్షణ కవచం. ●

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రామ కిష్టయ్య సంగన భట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు.జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వంకోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు.వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు,బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాలను కాపాడుకుంటూ తరతరాలుగా, భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021 ప్రకారం, భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు.వారిలో ఎక్కువమంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు.ఆదివాసీలు ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధిప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది.ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మనదేశంలో సుమారు 600



ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలుకల్పించింది.1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులుకల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టంప్రకారం అటవీ భూమిపై ఆధారపడిజీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి 10ఎకరాల వరకూ పట్టాఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి అటవీప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు.అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70చట్టం అమలులోఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టిహక్కు లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించున్నారు.ఆదివాసీ తెగలవాయిద్య పరికరాలు,వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లుగడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేడు ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికినీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన, ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం వీరిస్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. 1/70 పీసా, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూదురాక్రమణపై కమిటీ వేయాలని, ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని,గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జి.ఒ.నెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేస్తూ గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవసరంగా చేయాల్సి ఉంది. ●

# ఉక్రెయిన్‌పై 36 గంటల పాటు కాల్పులు జరపొద్దు: పుతిన్



**మాస్కో, జనవరి 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రకటన చేశారు. రష్యాలో క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఉక్రెయిన్‌లో తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని తన సైన్యానికి ఆదేశాలు జారీచేశారు. రష్యా ఆధ్యాత్మిక గురువు పాట్రియార్క్ కిరిల్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని స్థానిక కాలమానం ప్రకారం జనవరి 6న మధ్యాహ్నాం 12 గంటల నుంచి జనవరి 7న అర్ధరాత్రి 12 గంటల వరకు అంటే సుమారు 36 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలని రష్యా రక్షణ మంత్రిని పుతిన్ ఆదేశించారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో డిసెంబరు 25నే క్రిస్మస్ వేడుకలు జరగ్గా, రష్యాలో తేదీ భిన్నంగా ఉండడం వల్ల క్రిస్మస్ వేడుకలు ఇప్పుడు జరుగుతాయి. రష్యాతో పాటు ఉక్రెయిన్‌లోనూ కొంత మంది జనవరి 7న ఆర్థడాక్స్ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారు. ఈ క్రమంలోనే యుద్ధానికి తాత్కాలిక విరామం ఇచ్చారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. కాగా ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా చర్చల విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన ప్రతిపాదనలు పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్‌లో తాము స్వాధీనం చేసుకున్న భూభాగాలను రష్యాలో అంతర్భాగమని అంగీకరిస్తే ఆ దేశంతో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్లో సంభాషన సందర్భంగా పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు క్రెమ్లిన్ పేర్కొంది. అంతేకాకుండా అమెరికాతోపాటు పశ్చిమ దేశాల ఆయుధ సాయంపైనా పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపింది. అయితే ఉక్రెయిన్ మాత్రం రష్యాకు తగిన గుణపాఠం చెప్పేందుకే మొగ్గుచూపుతోంది. ఇంత నష్టం జరిగిన తర్వాత తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెబుతోంది. ఉక్రెయిన్‌కు అమెరికాతో పాటు యూరప్ దేశాలు మద్దతుగా నిలుస్తున్న విషయం విదితమే. అమెరికా పంపిన ఆయుధాలు, క్షిపణులతో ఉక్రెయిన్, రష్యా దళాలపై విరుచుకుపడుతోంది. అంతేకాకుండా రష్యా ఆక్రమించిన తమ ప్రాంతాలను తిరిగి దక్కించుకునేందుకు పోరాటం చేస్తోంది.

## ప్రపంచ దేశాల్లో 66.75 కోట్లకు

# పెరిగిన వైరస్ కేసులు

## 67.07 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే రకరకాల వేరియంట్లు సోకుతూ ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కరోనా ప్రపంచంలోని చిన్న దేశాలప్రజలను మరింత భయకంపితులనుచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 66.75కోట్లమందికికరోనాసోకి 67.07 లక్షలమంది చనిపోయారు. మరో 48,871 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.33 కోట్ల మందికికరోనాసోకి వారిలో 19.85 లక్షలమంది చనిపోయారు. మరో 7529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.79 కోట్లవరకూ ఉంటే మరో 34.26లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.19 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,211 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.86 కోట్లమందికిపైగా కరోనా సోకి 15.15 లక్షలమంది చనిపోయారు. మరో14,818 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.28 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.71 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 13.43 లక్షలమందిచనిపోయారు మరో 10,318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోకొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల కరోనా బాధితులుంటే 2,58,370 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,994 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.



## బాయ్ కాట్ సెగ తప్పించుకునేందుకు

# యుపి సిఎం సాయం కోరిన బాలీవుడ్

**.ముంబై, జనవరి 6:** బాలీవుడ్‌లో 99 శాతం మంది డ్రగ్స్ తీసుకోరని, ప్రజలకు చేరువ కావడానికి కష్టపడి పనిచేయడంపై దృష్టిసారిస్తారని సీనియర్ నటుడు సునీల్ శెట్టి అన్నారు. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్న బాయ్ కాట్ బాలీవుడ్ అనే హ్యాష్ ట్యాగ్‌ను తొలగించి బాలీవుడ్ పరిశ్రమను తిరిగి గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాయం కోరారు. ముంబైలో యుపి సిఎం యోగి, బాలీవుడ్ ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో సునీల్ శెట్టి మాట్లాడారు. ఈ హ్యాష్‌ట్యాగ్ తీసివేయాలి. బుట్టలో కుళ్లిన ఆపిల్ ఉండవచ్చు. కానీ మనమందరం అలా కాదు. మన కథలు, మన సంగీతం ప్రపంచానికి కనెక్ట్ అవుతాయి. కాబట్టి కళంకం తొలగించాల్సిన అవసరం ఉంది. దయచేసి ఈ సందేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా తెలియచేయండి అని సిఎం యోగిని ఆయన కోరారు. ఈ మధ్య బాలీవుడ్ సినిమాలు సోషల్ మీడియాలో తరచూ బాయ్‌కాట్ సెగలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే షారుఖ్ ఖాన్ సినిమా పఠాన్‌లోని బేషరమ్ రంగ్ పాట రిలీజ్ సందర్భంగా మరోసారి బాయ్ కాట్ ట్రెండ్ అయింది. ఈ పాటలో నటి దీపికా పదుకొణే కాషాయ రంగు బికినీలో డ్యాన్స్ చేయడంతో, ఇది హిందూ సమాజానికి అగౌరవం అంటూ పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ముంబైకి వచ్చిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ పలువురు బాలీవుడ్ ప్రముఖులతో ముచ్చటించారు. ఉత్తరప్రదేశ్‌ను భారతదేశంలో అత్యంత చలనచిత్ర అనుకూల రాష్ట్రంగా ప్రచారం చేయడానికి ఆయన రెండు రోజుల ముంబై పర్యటనకు వచ్చారు. బాలీవుడ్ ప్రముఖులతో సమావేశం అయ్యారు. సునీల్ శెట్టితో పాటు రవి కిషన్, జాకీ భగ్నాని, జాకీ ష్రాఫ్, రాజ్‌పాల్ యాదవ్, సోనూ నిగమ్‌ల, బోనీ కపూర్, సుభాష్ ఘయ్ సహా ఇతర ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వచ్చే యేడాదే అయోధ్య రామమందిరం






## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జనవరి6:** అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ తేదీని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి1న రామమందిరాన్ని ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. అంటే సరిగ్గా ఏడాది లోపే అయోధ్యలో శ్రీరాముడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడన్న మాట. త్వరలో ఎన్నికలు జరగనున్న త్రిపురలో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన అమిత్ షా ఈ ప్రకటన చేశారు. రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్, సిపిఐ అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. అయోధ్య అంశాన్ని కోర్టు పరిధిలో సుదీర్ఘకాలం ఉండేలా చేశాయన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్నికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వడంతో ప్రధాని మోడీ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారని అమిత్ షా గుర్తుచేశారు. రాహుల్ బాబా విను 2024 జనవరి 1 నాటికి అయోధ్యలోని రామ మందిరం సిద్ధం అవుతుంది అని రాహుల్ గాంధీని ఉద్దేశించి హోంమంత్రి వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తోన్న ప్రదేశాన్ని రాముడి జన్మభూమిగా హిందువులు భావిస్తారు. ఇక్కడ రామాలయం ఉండేదని దాని స్థానంలో 16 వ శతాబ్దంలో మసీదు నిర్మించారని భావిస్తారు. 500 ఏళ్ల చరిత్ర ఉన్న బాబ్రీ మసీదు 1992లో కూల్చివేతకు గురైంది. అప్పటి నుంచి ఈ స్థలం ఎవరికి చెందుతుందనే విషయమై వివాదం నడిచింది. ఇక్కడ రామ మందిరం నిర్మిస్తామని మూడు దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల సమయంలో హామీ ఇస్తోంది. దాదాపు ప్రతి ఎన్నికల్లోనూ ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తోంది. 2019 నవంబర్ 9న అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామాలయం నిర్మించడానికి వీలుగా ట్రస్ట్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యామ్నాయంగా మసీదు నిర్మాణం కోసం ఉత్తరప్రదేశ్ వక్ఫ్‌బోర్డుకు మరో చోట స్థలం కేటాయించాలని తీర్పు వెలువరించింది. ఆలయ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో 2020 ఆగస్టులో అయోధ్య రామ మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. 2024 ఆరంభంలో రామమందిరం ప్రారంభమయితే బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య రామజన్మభూమి అంశం ఉపయోగపడుతుంది. పదకొండు రాష్ట్రాల పర్యటనలో ఉన్న అమిత్ షా ముందుగా త్రిపురలో పర్యటిస్తున్నారు. త్రతిపురలో పార్టీ తొలి ఎన్నికల రథయాత్రను ఆయన ప్రారంభించారు. త్రిపుర బిజెపి ప్రభుత్వం 84 అంశాల రిపోర్ట్ కార్డ్‌ను ప్రకటించింది. మరుసటి రోజే షా రథయాత్రను ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల్లో దేశం క్షేమంగా ఉందన్న అమిత్ షా కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రదాడి జరిగిన పదిరోజుల తర్వాత భారత సైనికులు పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించనున్నారు. ఇది మోడీ నాయకత్వంలోనే జరిగిందన్నారు.

# పతనం అంచున పాక్ ఆర్థిక వ్యవస్థ

**భారీగా తగ్గిన విదేశీ మారక నిల్వలు**
**విద్యుత్ వినియోగంపై కఠిన ఆంక్షలు**
**పెరిగిన నిత్యావసరాల ధరలు**

**ఇస్లామాబాద్, జనవరి 6:** దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ దిగజారుతున్నదని ఆ దేశ మీడియా వెల్లడించింది. ప్రజలకు నిత్యావసరాలను అందించలేని దుస్థితికి ఆ దేశం చేరిందని, విదేశీ మారక నిల్వలు వేగంగా క్షీణిస్తున్నాయని తెలిపింది. పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంకులో విదేశీ మారక నిల్వలు ఎనిమిదేళ్ల కనిష్ఠానికి చేరినట్లు పేర్కొంది. ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు పాక్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఉద్యోగుల వేతనాలు, పౌరులకు అందించే ఆహార సబ్సిడీ పథకాలకు కోత విధించింది. విద్యుత్ వినియోగంపై ఆంక్షలు విధించింది. మాల్స్, మార్కెట్లు, రెస్టారెంట్లను రాత్రివేళ త్వరగా మూసి వేయాలని ఆంక్షలు విధించింది. 30 శాతంమేర విద్యుత్ వినియోగం తగ్గించాలని ప్రభుత్వ కార్యాలయాలను ఆదేశించింది. తద్వారా విద్యుత్‌ను ఆదా చేయాలన్నది పాక్ ప్రభుత్వ వ్యూహం. నిత్యావసరాలైన చక్కెర, గోధుమ పిండి, నెయ్యిలాంటి వాటి ధరలు భారీగా పెరిగాయి. 15 కిలోల గోధుమ పిండి సంచి ధర రెండు వారాల్లోనే రూ.300 పెరిగి రూ.2050కి చేరింది. ప్రభుత్వం నిర్వహించే దుకాణాల్లో అమ్మే చక్కెర ధరను 25 శాతం, నెయ్యి ధరను 62 శాతం పెంచినట్లు ఆ దేశ వార్తా పత్రిక ' డాన్' పేర్కొంది. డిసెంబర్ 30, 2022నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మారక నిల్వలు 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆ పత్రిక వెల్లడించింది. డిసెంబర్ చివరి వారంలో రుణాల చెల్లింపునకే 245 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2022 జనవరిలో పాక్ విదేశీ మారక నిల్వలు 16.6 బిలియన్ డాలర్లు కాగా, యేడాది చివరికెల్లా 5 బిలియన్ డాలర్లు క్షీణించి 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంటే 50 శాతంమేర క్షీణించాయని అర్థం. అవి కొన్ని వారాల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని అంచనా. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గడంతో పాక్ రూపాయి విలువ కూడా అంతర్జాతీయంగా భారీగా పతనమవుతోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి ఆశించినమేర సాయం అందకపోవడం కూడా పాక్ దీనస్థితికి కారణమైందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. దివాలా దశకు చేరుకున్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థల సాయం, విదేశీ రుణాల కోసం పాక్ ప్రభుత్వం ఎదురు చూసింది. కానీ, ఆశించినమేర అవి రాకపోవడంతో దిక్కుతోచని స్థితికి ఆ దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. పాక్ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.228కి దిగజారినట్లు ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నుంచి 2019లో బెయిలవుట్ ప్యాకేజీ కింద 6 బిలియన్ డాలర్ల సాయం అందింది. గతేడాది ఆగస్టులో 1.1 బిలియన్ డాలర్లు అందింది. మరో 1.1 బిలియన్ డాలర్లు ఐఎంఎఫ్ నుంచి అందాల్సి ఉంది. గతేడాది అక్టోబర్‌లో పాకిస్థాన్‌లో సంభవించిన భారీ వరదల వల్ల ఆ దేశానికి 40 బిలియన్ డాలర్లమేర నష్టం జరిగినట్లు ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.



# ఢిల్లీ మేయర్ పీఠంపై ఉత్కంఠ

## ఆప్ - బిజెపి సభ్యుల తోపులాట



**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్ ఎన్నికకు ముందర రసాభాస చోటు చేసుకుంది. నామినేటెడ్ కౌన్సిలర్లు ప్రమాణం చేసే సమయంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో సంయమనం పాటించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ (బిజెపి) తోటి సభ్యులకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, ఎంసిడికి జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఓటమిపాలైనప్పటికీ, మేయర్ పదవిని తామే దక్కించుకుంటామని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. ఆప్ తరపున షెల్లీ ఒబెరాయ్ పోటీపడుతుండగా, బిజెపి నుంచి రేఖా గుప్తా బరిలో నిలిచారు. మరోవైపు బ్యాకప్ అభ్యర్థిగా అషు థాకూర్‌ను ఆప్ నిలబెట్టనుంది. మరోవైపు డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆప్ నుంచి ఆలె ముహమ్మద్, ఇక్బాల్, జలాజ్ కుమార్‌లు, బిజెపి నుంచి కమల్ బార్గీలు పోటీ పడుతున్నారు. బిజెపి కౌన్సిలర్ సత్య శర్మ ఈ ఎన్నికకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు ముఖేష్ గోయల్ పేరును ఆప్ ప్రతిపాదించినప్పటికీ, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రం బిజెపి అభ్యర్థినే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా నియమించడం విశేషం. ఈ పరిణామాంపై ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికలను ఎల్జీ ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఎల్జీ సక్సేనాపై మండిపడ్డారు. సాధారణంగా గెలిచిన అభ్యర్థుల్లో సీనియర్‌ని ప్రొటెం స్పీకర్ లేదంటే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఎంపిక చేస్తారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు అందరిలోకెల్లా ముఖేష్ గోయల్ సీనియర్. అందుకే ఆప్ ఆయన్ని హౌజ్ ఆఫ్ లీడర్‌గా నియమించుకుంది కూడా. పదిహేనేళ్ల తర్వాత ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలైంది. 250 స్థానాలు ఉన్న ఎంసిడిలో 134 ఆప్, బిజెపి 104 స్థానాలు దక్కించుకున్నాయి. కాంగ్రెస్ 9 స్థానాలు మాత్రమే సరిపెట్టుకుంది. తొలుత ఓటమి కారణంతో మేయర్ పదవికి పోటీ చేయమని బిజెపి ప్రకటించిది. తదనంతర పరిణామాలతో ఎందుకనో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పుతిన్‌ది ఊపిరి పీల్చుకొని దాడి చేసే ఎత్తుగడ జోబైడెన్

**వాషింగ్టన్, జనవరి 6:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా కాల్పుల విరామం ప్రకటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల ఉక్రెయిన్‌తోపాటు అమెరికా అధ్యక్షుడు అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది మరింత బలసమీకరణతో దాడి చేసే ఎత్తుగడ అని జోబైడెన్ విమర్శించారు. ' ఆస్పత్రులు, నర్సరీలు, చర్చిలపై దాడులు చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. కాస్త ఊపిరి పీల్చుకునే ప్రయత్నంలో భాగంగానే బ్రేక్ ఇచ్చారని నేను భావిస్తున్నాన్న అని బైడెన్ ఆరోపించారు. ఇదే అంశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ కూడా స్పందించారు. ' ఆయన(పుతిన్) ప్రకటనల ఉద్దేశాలపై మాకు ఎలాంటి నమ్మకం లేదు. మళ్లీ పుంజుకొని దాడి చేయడానికి ప్రయత్నించవచ్చు. పుతిన్ శాంతిని కోరుతున్నట్లు నటించడం ద్వారా ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నించవచ్చు. ఇది యుద్ధం గతిని మార్చేలా కనిపించడంలేదు. రష్యా నిజంగా శాంతిని కోరుకున్నట్లయితే ఉక్రెయిన్ సార్వభౌమ ప్రాంతాల నుంచి బలగాలను వెనక్కి తీసుకోవాల్లి అని నెడ్‌ప్రైస్ డిమాండ్ చేశారు. 11 నెలలుగా సాగుతున్న యుద్ధానికి పుతిన్ తాత్కాలిక విరామం ఇస్తున్నట్లు గురువారం చేసిన ప్రకటన పట్ల ఉక్రెయిన్ ఉన్నతాధికారులు కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది ప్రచార ఎత్తుగడ అని వారు విమర్శించారు. ఈ నెల 7న రష్యా సంప్రదాయం ప్రకారం క్రిస్మస్ సెలవు దినం. కాల్పుల విరమణను రష్యాలోని సంప్రదాయిక చర్చి అధిపతి పాట్రియార్క్ కిరిల్ ప్రతిపాదించారు. అందుకు సమ్మతి తెలిపిన పుతిన్ శుక్రవారం మధ్యాహ్నాం నుంచి శనివారం అర్ధరాత్రి వరకు కాల్పుల విరమణ ప్రకటించారు.

# శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్



**ముంబయి, జనవరి 6:** ఓ పరువు నష్టం దావా కేసులో శివసేన(యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్(ఎన్‌బిడబ్ల్యూ) జారీ అయింది. ముంబయిలోని ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. బిజెపి నేత కిరీట్ సోమయ్య, ఆయన భార్య మేధా సోమయ్య వేసిన పరువు నష్టం కేసులో ఈ వారెంట్ జారీ అయింది. గతంలో ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా రౌత్ హాజరు కానందుకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. వారెంట్ జారీ అయిన విషయం తన న్యాయవాది సన్నీజైన్ ద్వారా తెలుసుకొని, దానిని రద్దు చేయించుకునే ఉద్దేశంతో రౌత్ హుటాహుటిన కోర్టుకు హాజరయ్యారు. అందుకు స్పందించిన న్యాయమూర్తి ఈ నెల 24న కోర్టుకు హాజరు కావాలని రౌత్‌ను ఆదేశించారు. ఎన్‌బిడబ్ల్యూని రద్దు చేశారు.

ముంబయి సమీపంలోని మీరా భయాందర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి కిరీట్ సోమయ్య, ఆయన భార్య రూ.100 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని సంజయ్ రౌత్ ఆరోపించినందుకు వారు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. సోమయ్య దంపతులకు యువ ప్రతిష్ఠాన్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ ఉన్నది. ఆ సంస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాల విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రౌత్ ఆరోపించడంతో ఈ కేసు నమోదైంది. మేధా సోమయ్య ముంబయిలోని రుయా కాలేజీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.



# సుప్రీంకోర్టుకు వచ్చిన ఛీఫ్ జస్టిస్ కుమార్తెలు!

**న్యూఢిల్లీ, జనవరి 6:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు పెంపుడు కుమార్తెలను శుక్రవారం సుప్రీంకోర్టుకు తీసుకువచ్చి వారికి మొత్తంకోర్టు ఆవరణను చూపించారు. హటాత్తుగా జరిగిన ఈపరిణామానికి సుప్రీం సీనియర్ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ మొత్తం ఆశ్చర్యపోయింది. కోర్టురూమ్‌లతోపాటు ఆయన ఛాంబర్‌ఖు కూడా వారికి చూపించారు. ఉదయం పది గంటలకు కోర్టు ఆవరణకు రాగానే జస్టిస్ చంద్రచూడ్ తన ఇద్దరు పెంపుడు కుమార్తెలతో కోర్టురూమ్‌లోకి వచ్చారు. ఆ తర్వాత వారిని సిజెఐ కోర్టు ఒకటవ నంబరు గదికి తీసుకునివెళ్లారు. కోర్టులు ఎలా పనిచేస్తాయో వారికి వివరించారు. తన ఇద్దరు కుమార్తెలు మహి(16), ప్రియాంక(20)లకు జడ్జిలు కూర్చునే స్థానాలు, న్యాయవాదులు వాదనలు వినిపించే కోర్టు హాలులను కూడా చూపించారు. ఆ తర్వాత వారిద్దరిని తన గదికి తీసుకువెళ్లారు. వాళ్లిద్దరూ కూడాసుప్రీంకోర్టునుచూడాల ఆసక్తిని తమ తండ్రికి తెలియజేయడంతో వారిని సుప్రీంకోర్టుకు తీసుకువచ్చినట్లు సమాచారం.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,547

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,547 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,330 మంది కోలుకోగా 2503మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,714కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,748కి చేరగా,79,88,198 మంది వరకు కోలుకున్నారు.

# ఆజాద్‌కి షాక్..యూటర్న్ తీసుకున్న కశ్మీర్ నేతలు

**శ్రీనగర్, జనవరి 6:** జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఊరట లభించింది. ఇప్పటికే ఆ పార్టీ ప్రధాన నేతగా ఉన్న గులాంనబీ ఆజాద్ గుడ్‌బై చెప్పడంతో ఆయన మద్దతుదారులంతా కాంగ్రెస్‌ను వీడారు. శుక్రవారం దేశ రాజధానిలో పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో 17 మంది నేతలు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. మాజీ డిప్యూటీ సిఎం తారాచంద్, మాజీ పిసిసి చీఫ్ ఫీర్జాదా మహ్మద్ సయ్యద్ కూడా వీరిలో ఉన్నారు. వ ఎరికొన్నిరోజుల్లో భారత్ జోడో యాత్ర జమ్ముకశ్మీర్‌లో ప్రవేశించనున్న నేపథ్యంలో ఈ చేరిక పార్టీకి ఉత్సాహమివ్వనుంది. భారత్ జోడో యాత్ర దేశంలో అతిపెద్ద ఉద్యమంగా మారింది.

దీంతో వీరంతా తిరిగి పార్టీలోకి రావాలని నిర్ణయించుకున్నారు అని అన్నారు. అయితే ఇది ప్రారంభం మాత్రమేనని, యాత్ర జమ్ములోకి ప్రవేశించాక దేశాన్ని ఐక్యం చేయాలనుకునే వారు పార్టీలో చేరుతారని చెప్పారు. కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మేవారికి యాత్ర లోకి ఆహ్వానం ఉందని తెలిపారు. ఇతర పార్టీ నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా సయ్యద్‌లను కూడా యాత్రలో పాల్గొంటారని అన్నారు. కొన్ని నెలల క్రితం జమ్ముకశ్మీర్ కీలక నేత గులాంనబీ ఆజాద్ కాంగ్రెస్‌ను వీడిన విషయం విదితమే.

ఆ తర్వాత డెమోక్రటిక్ ఆజాద్ పార్టీని ఏర్పాటు చేశారు. ఆయనకు అండగా మద్దతుదారులు కూడా కాంప్రెగస్‌ను వీడి ఆజాద్ పార్టీలో చేరారు.

# సమయపాలనలో బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచంలోనే రెండోస్థానం

**బెంగళూర్, జనవరి 6:** సమయపాలన విషయంలో బెంగళూర్‌లోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రపంచంలోనే రెండోస్థానం లభించింది. యుకె కేంద్రంగా పని చేసే ఏవియేషన్ అనాలిటిక్స్ సంస్థ ' సిరియమ్స్' 2022 యేడాదికి నిర్వహించిన సర్వే గణాంకాల ప్రకారం బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ఈ ర్యాంక్ లభించింది. 2022 యేడాదికిగాను 2,01,897 విమాన సర్వీసులను నిర్వహించిన ఎయిర్‌పోర్టు 84.08 శాతం సమయపాలనను రికార్డు చేసిందని సిరియమ్ తన నివేదికలో పేర్కొంది. సమయపాలన విషయంలో మొదటిస్థానం టోక్యోలోని హనేడా విమానాశ్రయానికి దక్కింది. గతేడాది ఈ విమానాశ్రయం నుంచి 3,73,264 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 90.33 శాతం సమయపాలన నమోదైంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఏడోస్థానం లభించింది. ఈ ఎయిర్‌పోర్టు నుంచి 4,11,205 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 81.84 శాతం సమయపాలన నమోదైంది.



# రైతుల గోస పట్టించుకోని సర్కారు



- రైతుల భూములను గుంజుకుని దళారీ పాత్ర
- 'కెసిఆర్ హఠావో.. తెలంగాణ బచావో' నినాదంతో ఉద్యమాలు: ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వానికి రైతుల గోస పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఓబిజి మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతుల బాధలు వర్ణణాతీం అన్నారు. కామారెడ్డి రైతుల ఉద్యమం చూస్తే ఇది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కెసిఆర్ తీరు పరాకాష్టకు చేరిందని, భూసేకరణ నేపథ్యంలో భూదందాకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం దళారి పాత్ర పోషిస్తుందని, మాస్టర్ ప్లాన్, మెట్రోప్రాజెక్టు, ఫార్మాసిటీ అంటూ భూదందాలు చేస్తుందన్నారు. పాతమెట్రో వదిలి కొత్త మెట్రో కారిడార్ అంటూ భూ దందాకు తెరలేపుతున్నారని, పేదల భూములను లాక్కుంటున్నారని ప్రశ్నించారు. వాటిన ఏ ప్రాజెక్టుల కోసం వినియోగించారనేది ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కెసిఆర్ ఆప్ కి బార్ దళారి సర్కార్ అని పెట్టుకోవాలన్నారు. ధరణి పేరుతో భయభ్రాంతులకు గురి చేసి అప్పనంగా భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని అన్నారు. గ్రామస్తుల అభిప్రాయం తీసుకోకుండా, ఏ విధంగా మాస్టర్ ప్లాన్ చేస్తారని ప్రశ్నించారు. సంక్రాంతి తరువాత రైతంగా సమస్యల మీద పోరాటంచేస్తామన్నారు.

రైతులకు గోస పెడుతున్న ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్తామని, కెసిఆర్ హఠావో, తెలంగాణకు బచావో పేరుతో గ్రామ గ్రామాలకు వెళ్తామన్నారు. 10వేల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్‌లో భారీ భహిరంగ సభ నిర్వహిస్తామి, ఈ సభ నుంచి అమిత్ షా ద్వారా కెసిఆర్ మీద చార్జ్‌షీట్ వేస్తామన్నారు. హైదరాబాద్‌లో సంక్రాంతికి మేధావుల సమ్మేళనం నిర్వహిస్తామని, కెసిఆర్ దోచుకుంటున్న తీరును, కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్న నిధుల గురించి వివరిస్తామన్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ యంత్రాంగం పల్లెపల్లెకు వెళ్తుందన్నారు. శనివారం 119 కేంద్రాలలో పోలింగ్ బూత్ సమ్మేళనం ఉంటుందన్నారు. జెపి నడ్డా వర్చువల్‌గా దిశానిర్దేశనం చేయనున్నట్లు తెలిపారు. మిషన్ 90లక్షలతో ముందకు వెళ్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అన్ని బంద్ పెట్టి రైతు బంధు పేరుతో పబ్బం గడుపుతోంది. రైతు ఆత్మహత్యలలో రాష్ట్రం దేశంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. సాగును పెంచే చర్యలు తీసుకోలేదన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బడా బాబులకు సైతం రైతు బంధు ఇస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అన్ని బంద్ పెట్టి రైతు బంధుపేరుతో పబ్బం గడుపుతుందన్నారు. రైతు ఆత్మహత్యలలో రాష్ట్రం దేశంలో 4వ స్థాంలో ఉందన్నారు.

కామారెడ్డి రైతు ఉద్యమం కెసిఆర్ ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. దేశంలో భూతద్దం పెట్టి చూసినా కాంగ్రెస్ కనిపించడం లేదన్నారు. కుటుంబ, కుల పార్టీల జోడో కోసమే రాహుల్‌గాంధీ జోడో యాత్ర అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మజ్లీస్ అన్ని ఒకే గూటి పక్షులు అన్నారు. ఈ పార్టీలని ఎన్నికలకు ముందు, తరువాత అయినా కలవవచ్చు అన్నారు. గల్లీలో, ఢిల్లీలో లేని పార్టీకాంగ్రెస్ అన్నారు. మైనార్టీ ప్రాబల్యం ఉన్న అభివృద్ధి మంత్రంతోనే రాంపూర్‌లో గెలిచామన్నారు. వరణ్‌గాంధీ విషయం జాతీయ పార్టీ చూసుకుంటుందని, పార్టీలో చేరికలు నిరంతర ప్రక్రియ అన్నారు.

## కుటుంబకలహాలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జనవరి 6, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో తీవ్ర మనోవేదనకు గురై ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్యన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం చింతల్ రిడ్జ్‌టవర్స్‌లో నివాసముండే దిలిప్‌కుమార్(32) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ స్థానికంగా నివసిస్తున్నాడు. హయత్‌నగర్‌కు చెందిన ఓ యువతిని సంవత్సరం న్నర క్రితం వివాహం చేసుకున్నాడు. వీరిమధ్య గత కొన్ని నెలలుగా మనస్పర్థలు తలెత్తడంతో తరచూ ఘర్షన పడుతుండేవారు. శుక్రవారం కూడా బార్యాభర్తల మధ్య ఘర్షన చోటుచేసుకోవడంలో బార్యను హయత్‌నగర్‌లోని ఆమె తల్లిదండ్రుల వద్ద వదిలేసి వచ్చాడు. ఇంట్లో తల్లిదండ్రులతో నివసిస్తున్న దిలిప్‌కుమార్ బార్యతో జరిగిన ఘర్షణతో తీవ్రమనోవేదనకుగురయ్యాడు. తల్లిదండ్రులు బయటకు వెళ్లిన సమయం చూసి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు పాల్పడిన దిలిప్‌కుమార్ రంగారెడ్డిజిల్లా శంకర్‌పల్లి మండలంలోని మైతప్‌ఖాన్‌గూడ వాస్తవ్యులని పోలీసులు తెలిపారు. ఈమేరకు జీడిమెట్ల పోలీసు సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీఆసుపత్రిక తరలించారు.

## గోదావరిలో దూకి ఇరిగేషన్ డిఇఇ ఆత్మహత్య



**నిజామాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ డిఈఈ వెంకట రమణా రావు ఆత్మహత్యకు పాల్పడ్డారు, నవీపేట మండలం యంచ అనే ప్రాంతం వద్ద గోదవరి నదిలో దూకడంతో శుక్రవారం మధ్యాహ్నం ఆయన మృత దేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూరు డివిజన్‌లో పనిచేసిన వెంకట రమణారావు గత కొంతకాలంగా సెలవులో ఉన్నారు. దీనితో ఆయన హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. గురువారం ఆయన నిజామబాద్‌లోని తన ఇంటికి వచ్చారు. అనంతరం నవీపేట మండలం పోతంగల్‌లో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. అక్కడే భోజనం చేసి కొంతసేపు విశ్రాంతి తాసుకున్న ఇంజనీరు హైదరాబాద్‌కు వెళుతున్నానని చెప్పి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.

అయితే గోదావరి నది వద్ద మోటారు సైకిల్, చెప్పులు ఉండటాన్ని స్థానికులు గుర్తించారున అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గాలింపు చేపట్టగా మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్గంకు పంపించి అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంజనీరు ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు.

## పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన ఎఆర్ కానిస్టేబుల్

### బాధితురాలి ఫిర్యాదుతో అదుపులోకి..

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని గర్భవతిని చేసి మోసగించిన ఎఆర్ కానిస్టేబుల్‌ను పంజాగుట్ట పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు.. ఎఆర్ కానిస్టేబుల్‌గా పనిచేసే నిఖిల్ (27) కాలేజీ యువతి (21) మధ్య నాలుగేళ్లుగా స్నేహం ఉంది. దీంతో ఇటీవల ఆమెను ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. ఈ సందర్భంగా పెళ్లి చేసుకోవాలని యువతి నిఖిల్‌పై ఒత్తిడి తేవడంతో తప్పించుకు తిరుగుతున్నాడు. పైగా తాను పోలీసును.. నన్నేవరూ ఏమీ చేయలేరని బెదిరించడంతో మోసపోయానని గ్రహించిన సదరు బాధితురాలు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నిఖిల్‌ను అదుపు లోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజినెస్, బిర్యానీ గురించి చర్చించా

### హైదరాబాద్‌కు వచ్చిన సత్యనాదెల్లతో కెటిఆర్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** భారత్ పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల ప్రస్తుతం హైదరాబాద్ చేరుకున్నారు. నగరానికి వచ్చిన సత్య నాదేళ్లతో ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశమయ్యారు. ఈ విషయాన్ని కెటిఆర్ తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'ఇద్దరు హైదరాబాదీల సమా వేశంతో ఇవాళ్టిను రోజు ప్రారంభించడం సంతోషంగా ఉంది, బిజినెస్,బిర్యానీ గురించి మాట్లాడుకున్నాం' అని కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐటీ,ఐటీ అనుబంధ రంగాల వృద్ధి, హైదరాబాద్‌లో అవకాశాలు, ప్రభుత్వ విధానాలు, ప్రోత్సహాకాలను సత్యనాదెళ్లకు కెటిఆర్ వివరించినట్లు సమాచారం. కొత్త సాంకేతికతపై ఇరువరూ చర్చించినట్లు తెలిసింది. గురువారం ప్రధాని మోడీతోనూ సత్య నాదెళ్ల సమావేశమైన విషయం తెలిసిందే.

## రికార్డు బ్రేక్.. క్వింటా మిర్చి రూ.80,100

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** బంగారాన్ని మించి ఎర్ర బంగారం (మిర్చి) ధరలు పలుకుతున్నాయి. మార్కెట్‌లో ఎండు మిర్చికి పెద్ద ఎత్తున గిరాకీ వస్తోంది. ఎండు మిర్చికి మంచి డిమాండ్ ఉండటంతో వాటి రేట్లు రికార్డు బ్రేక్ చేస్తున్నాయి. తాజాగా మార్కెట్ చరిత్రలోనే తెలంగాణలోని వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఎండు మిర్చికి అధిక రేటు పలికింది. దేశీ కొత్త మిర్చి ఒక క్వింటాకు 80,100 రూపాయల చొప్పున ధర పలికింది. ఈ మార్కెట్‌కు తేజ, వండర్ హార్ట్, 341 సింగల్ పట్టి, దేశీ మొదలైన రకాల వెరైటీ మిర్చిలు విక్రయించేందుకు రైతులు ఏనుమాముల మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. తఆసియా ఖండంలోని రెండవ అతి పెద్ద మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ స్థాయిలో రేటు పలకడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వంద గణిత టేబుల్స్ చెప్పడంలో శ్రీచైతన్య విద్యార్థుల వరల్డ్ రికార్డు

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్ జారీ చేసిన వైస్‌ప్రెసిడెంట్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారత విద్యారంగంలో శ్రీచైతన్య అంటేనే ఒక సంచలనం. ఏది చేసినా విభిన్నంగా, వినూత్నంగా చేయడం, అనుకున్న లక్ష్యాన్న అద్భుతంగా సాధించి చరిత్ర సృష్టించటం శ్రీచైతన్యకు అలవాటైన విద్య, ఇప్పటికే రెండు వరల్డ్ రికార్డులను సృష్టించి తనకు తానే సాటి అని నిరూపించుకున్న శ్రీచైతన్య స్కూల్ ఇప్పుడు జనవరి 5న మరో ప్రపంచ రికార్డు సృష్టించి చరిత్ర తిరగరాసింది. 100 రోజుల శిక్షణతో 10 రాష్ట్రాల్లోని 73 బ్రాంచీల నుంచి 400 జూమ్ లింక్స్ ద్వారా 2000పైగా ప్రైమరీ, ప్రీ- ప్రైమరీ విద్యార్థులు పాల్గొని 1 నుంచి 100 వరకు మ్యాథ్స్ టేబుల్స్ 100 నిమిషాల్లోపు అప్పజెప్పి అందరినీ ఆశ్చర్యపరచి, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్-లండన్ వారు పర్యవేక్షిస్తూ, పరీక్షించి, రికార్డును నమోదు చేశారు. అనంతరం సర్టిఫికెట్‌ను ప్రధానం చేసి, ప్రశంసించారు. దీంతో శ్రీచైతన్య హ్యాట్రిక్ ప్రపంచ రికార్డును సృష్టించిన స్కూల్‌గా చరిత్రకెక్కింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ స్టూడెంట్స్, టీచర్స్ ఒక్కటై ఎంతో ఇష్టంతో కృషి చేయడం వల్లే ఇంతటి గొప్ప విజయం, వరల్డ్ రికార్డ్ సాధ్యమైందన్నారు. శ్రీచైతన్య స్కూల్స్ అంటేనే గ్రేట్ ఫ్యూచర్‌కి స్ట్రాంగ్ ఫౌండేషన్ అనీ, ప్రీ- ప్రైమరీ , ప్రైమరీ స్థాయిల్లోనే చిన్నారుల్లో దాగిఉన్న నైపుణ్యాలను మేగ్జిమమ్ వెలికితీయడం, సక్రమమైన మార్గంలో వారి బ్రెయిన్స్‌ని ట్రైన్ చేయడం, ఎలాంటి ఒత్తిడి లేకుండా వారిపై వారికి నమ్మకం పెంచుతూ చిన్న వయస్సు నుండే విజేతలుగా మార్చటం శ్రీచైతన్య స్కూల్స్ లక్ష్యమని తెలియజేశారు. శ్రీచైతన్య సైంటిఫిక్ మెథడ్స్, రీసెర్చ్ బేస్డ్ కరిక్యులమ్, వెల్‌ప్లాన్డ్ టీచింగ్ సిస్టమ్ మా విద్యార్థుల్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో టాపర్స్‌గా మారుస్తోందని అందుకే తమకే ఇంతటి వరల్డ్ రికార్డులు సాధ్యం అవుతున్నాయన్నారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాల్గొనే నాసా-ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లోనూ వరుసగా 9వ సంవత్సరమూ శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలవటం శ్రీచైతన్య స్కూల్స్ ఆధిపత్యానికి నిదర్శనమని తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఈవెంట్‌లో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు వరల్డ్ రికార్డు సృష్టించిన చిన్నారులకు, వారి తల్లిదండ్రుల, నిరంతరం కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## నేరుగా వినియోగదారులతో కమిషన్ భేటీ

- విద్యుత్ సమస్యలపై ఎస్ఇఆర్ఎఫ్ సమావేశం
- హాజరైన ఐదు రాష్ట్రాల విద్యుత్ నియంత్రణా కమిషన్ల చైర్మన్లు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యలపై దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్ల ఫోరమ్ (ఎస్ఇఆర్ఎఫ్) సమావేశం జరిగింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ నియంత్రణ కమిషన్లు పాల్గొని వివిధ విద్యుత్‌కు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చిం చాయి. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ నియం త్రణ కమిషన్ చైర్మన్ శ్రీరంగారావు మాట్లాడుతూ విద్యుత్ అంశాల విషయంలో వినియోగదారులను నేరుగా కలవడంలో కమిషన్ చొరవ చూపిందని, ఇది సత్ ఫలితాలను ఇస్తోందన్నారు. అంతేకాకుండా ఈ యేడాది తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు వార్షిక సంవత్సరానికి సంబం ధించిన నివేదికల ఫైలింగ్‌పై కూడా దృష్టి సారించాయని చెప్పారు. తమిళనాడు విద్యుత్ నియంత్రణా కమిషన్ చైర్మన్ ఎం చంద్రశేఖరన్ మాట్లాడుతూ విద్యుత్ నాణ్యతను నిర్ధారించడానికి హార్మోనిక్ నియంత్రణ రూపొందించినట్లు చెప్పారు. ఎలక్ట్రిక్ షాక్, లీకేజీల నుండి ప్రజల ప్రాణాలను రక్షించడానికి సర్వీస్ కనెక్షన్ల కోసం సర్క్యూట్ బ్రేకర్‌ను ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరి చేసినట్లు వివరించారు. విద్యుత్ నష్టాలను తగ్గించడం, సామర్థ్యాన్ని, వోల్టేజ్ ప్రొఫైల్‌ను మెరుగుపచడానికి వ్యవసాయ కనెక్షన్లలో కెపాసిటర్ల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేరళ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ టికె జోష్ మాట్లాడుతూ రాయ్‌ఘర్, పుగలూరు, త్రిస్సూర్ హెచ్‌విడిసి ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ను పరిగణలోకి తీసుకుంటే దీనికి జాతీయ ప్రాముఖ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కర్నాటక విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ పి రవికుమార్ మాట్లాడుతూ సురక్షిత సుంకం, జిఎస్టీ ఫలితంగా వినియోగదారులపై భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ స్టాండర్డ్స్ ఆఫ్ పెర్ఫార్మెన్స్ నిబంధనలను పాటించనందున జరిమానాలు విధించాలని, వినియో గదారులకు అనుకూలంగా సంబంధిత అధికారుల నుండి జరిమానాలను రికవరీ చేయాని తాము పట్టుబడుతున్నట్లు తెలిపారు. తదుపరి రాయదుర్గంలోన గ్యాస్ ఇన్సులేటెడ్ 400 కెవి సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్ల చైర్మన్లతో పాటు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు పరీక్షలు ప్రతి ఒక్కరికీ జరిగేలా చూడాలి

- అనవసర సీ సెక్షన్లు తగ్గించేందుకు కృషి చేయాలి
- ఆశా, ఎఎన్ఎంల నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు రెండో దఫాలో ప్రతి ఒక్కరికీ పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కంటి వెలుగు సందర్భంగా ఇతర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనవసర సీ-సెక్షన్లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంల నెలవారీ సమీక్షను టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రి హరీష్ రావు శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో కుటుంబ, ఆరోగ్య సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు రెండో దఫా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా చూసి మందులు, కళ్లద్దాలు అందించడంలో క్షేత్రస్థాయిలో ఉండే ఆశాలు, ఏఎన్ఎంల పాత్ర కీలకమన్నారు. సబ్ సెంటర్, పీహెచ్‌సీల పరిధిలో రోజువారీగా అందే వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని మంత్రి హరీష్ రావు అధికారులకు సూచించారు. రోగాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి ముదరకుండా తీవ్ర అనారోగ్యం బారిన పడకుండా ప్రజలను కాపాడటంలో సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలదే కీలక పాత్ర అన్నారు. ప్రాథమిక వైద్యారోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేయడంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 929 మంది వైద్యులను నియమించడం జరిగిందన్నారు. కొత్తగా విధుల్లో చేరిన వైద్యులు నూతనోత్సాహంతో అంకిత భావంతో పనిచేసి పేద, గ్రామీణ ప్రజల మన్ననలు పొందాలన్నారు. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ కృషి వల్ల ఎంఎంఆర్‌ను రాష్ట్రం ఏర్పడిన నాడు 92 ఉంటే.. అదికాస్త ఇప్పుడు 43కు తగ్గిందన్నారు. ఐఎంఆర్‌ను 39 నుంచి 23కు తగ్గించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెంచే విషయంలో కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహనాలు సహా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల శాతం రాష్ట్రం ఏర్పడిన నాడు 30 శాతం ఉంటే.. ప్రస్తుతం 66 శాతానికి పెరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లా 86 శాతంతో టాప్ స్థానంలో ఉందన్నారు. అనవసర సీ - సెక్షన్లు తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. గత మూడు నెలలుగా ఓపీని పరిశీలిస్తే రాష్ట్ర సగటు కంటే నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కుమ్రురం భీమ్, జనగాం జిల్లాల్లో తక్కువ ఓపీ నమోదు అవుతుందని.. రాబోయే రోజుల్లో ఇది మారాల్సిన అవసరం ఉందని మంత్రి హరీష్ రావు అధికారులు ఆదేశించారు.

## టెన్త్ పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలి

- పరీక్షలను రోజు విడిచి రోజు నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదటిసారి 10వ తరగతి వార్షిక పరీక్షలను రాస్తున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడిని దూరంచేసే విధంగా టెన్త్ ప్రశ్నాపత్రాల్లో 30 శాతం ఛాయిస్ ప్రశ్నలను పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు 6 పేపర్లకే పరీక్షలను నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నామని.. కానీ అబ్జెక్టివ్ ప్రశ్నలు 2 మార్కులు, 3 మార్కుల ప్రశ్నలకు ఎలాంటి ఛాయిస్ ఇవ్వలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు అన్నారు. ఈ ప్రశ్నలకు ఛాయిస్‌లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వ్యాసరూప ప్రశ్నలకు ఎలాంటి ఛాయిస్ ఇవ్వలేదని .. ఉన్నత విద్యల్లోనే ఛాయిస్ లను ఇస్తున్న తరుణంలో టెన్త్ క్లాసులో ఎందుకు ఛాయిస్‌లు ఇవ్వ కుండా ప్రశ్నాపత్రాలను రూపొందించారో ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బోర్డు పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు గత రెండేళ్లుగా ఎటువంటి వార్షిక పరీక్షలను రాయలేదని.. కనీసం వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నాపత్రాలను సిద్ధం చేయాల్సి ఉండగా.. దానిని దృష్టిలో పెట్టుకోకుండానే టెన్త్ ప్రశ్నాపత్రాలను రూపొందించి విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పడేలా రూపొందించారని వారు మండి పడ్డారు. అలాగే పరీక్షలను సైతం రోజు మార్చి రోజు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ అనుభవం ఉందని కావున తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఛాయిస్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్‌కు చోటురామ్ అవార్డు రావడం తెలంగాణకే గర్వకారణ: ఉపేంద్ర

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్సు కోసం 1934లోనే రైతు రుణ విముక్తి చట్టం.. 1936లోనే రైతు రుణ గ్రహీతల రక్షణ చట్టం తేవడానికి కృషి చేసిన.. రైతులు ఆరాధ్యంగా భావించే సర్ చోటూరామ్ అవార్డు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి రావడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఉపేంద్ర అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజాస్వామిక పద్ధతిలో సుదీర్ఘ ఉద్యమాన్ని నడిపి చివరికి తన ప్రాణానిన ఫణంగా పెట్టి సాధించిన తెలంగాణలో ముఖ్య మంత్రిగా, ఒక రైతు బిడ్డగా.. ఒకనాటి తెలంగాణ ప్రాంత రైతులు నీళ్ల కోసం కరెండు కోసం ఎరువుల కోసం పడ్డ కష్టాలు తెలిసిన మనిషిగా అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు కష్టాలు తీర్చారన్నారు. అఖిలభారత రైతు సంఘం ప్రతిష్టాత్మకమైన సర్ చోటూరామ్ అవార్డును సీఎం కేసీఆర్‌కు ప్రకటించడం తెలంగాణ రాష్ట్రానికే గర్మకారణమని ఉపేంద్ర అన్నారు.

## 12 యేళ్లుగా చోరీలు.. ఎట్టకేలకు చిక్కిన అంతర్రాష్ట్ర గజదొంగ

- రూ.50 లక్షల చోరీ సొత్తు జప్తు,
- దారిదోపిడీలకు పాల్పడుతున్న సెల్‌ఫోన్ దొంగల పట్టివేత.. సెల్‌ఫోన్లు, బైక్ జప్తు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో 12 ఏళ్లుగా చోరీలు చేస్తున్న ఓ అంతరాష్ట్ర గజ దొంగ సహా హైదరాబాద్‌లో దారి దోపిడీలకు పాల్పడుతున్న ఓ దొంగల ముఠాను తూర్పు మండల పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంతరాష్ట్ర గజదొంగ నుంచి 50 చోరీ సొత్తును, దారి దోపిడీలకు పాల్పడుతున్న నే రగాళ్ల నుంచి తొమ్మిది సెల్‌ఫోన్లు ఒక బైక్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి సునీల్‌దత్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఇందులో అంతరాష్ట్ర గజదొంగ వివరాలు పరిశీలిస్తే ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా కామవరపుకోటకు చెందిన మానుకొండ అనిల్‌కుమార్ (31) బడా నేరగాడు. 2010 నుంచి ఇతను చోరీలు చేస్తున్నాడు. ఇతను ఇప్పటి వరకు 30కి పైగా చోరీలకు పాల్పడ్డాడు. ఇతను చేసే నేరాలన్నీ పగటిపూటే చేయడం గమనార్హం. ఇతని అనుచరుడు శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన ఇచ్చాపురం గోపి (34) చోరీలలో సహకరిస్తుంటాడు. వీరిద్దరు కలిసి జనసంచారం తక్కువగా వుండే కాలనీలలో పక్కాగా రెక్కీ నిర్వ హించి తాళాలు వేసిన ఇళ్లకు కన్నాలు వేస్తూ ఉన్నదంతా ఊడ్చేస్తుంటారు. ఇద్దరు దొంగలు ఎపి, తెలంగాణలో అనేక చోట్ల నేరాలకు పాల్పడడం గమనార్హం. చోరీలకు పాల్పడే ముందు అదే ప్రాంతంలో ఒక బైక్‌ను దొంగిలించి దానిపై తిరుగుతూ నేరాలకు పాల్పడడం, నేరాలు పూర్తయ్యాక ఆ బైక్‌ను రోడ్డు పక్కన వదిలేసి పారిపోవడం వీరి హాబీ. కాగా నేరాలు చేసిన తరువాత పోలీసులకు చిక్కకుండా వుండేందుకు అనిల్‌కుమార్ కొన్నాళ్ల పాటు గోవా, బెంగళూరు లేదా ఇతర ప్రాంతాలకు ఉడాయిస్తుంటాడు.

గోపి మాత్రం ఇచ్చాపురంలోనే మకాం వేస్తాడు. కాగా అనిల్‌కుమార్‌పై పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు 2021లో పిడి నమోదు చేసి జైలుకు తరలించగా 2022 నవంబర్ 21వ తేదీన విడుదలయ్యాడు. దీని తరువాత ఇతను గోపితో కలిసి గత ఏడాది నవంబర్ నెలాఖరు నుంచి డిసెంబర్ వరకు తెలంగాణలోని వరంగ ల్, హైదరాబాద్, ఎపిలోని వైజాగ్, నర్సీపట్నం పోలీసు స్టేషన్‌లలో చోరీలకు పాల్పడి బంగారు నగలు, ద్విచక్ర వాహనాలు దోచుకున్నాడు. కాగా అనిల్‌కుమార్, గోపి లపై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వుంచగా వీరిద్దరు హైదరాబాద్‌లో గురువారం రాత్రి దొరికి పోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 690 గ్రా ముల బంగారు నగలు, రెండు బైకులు లభించాయి. కాగా వీరు నేరాలకు పాల్పడిన తరువాత చోరీ సొత్తును నగరంలోని బోడు ప్పల్‌కు చెందిన కార్తిక్ (35) అనే డ్రైవర్‌కు ఇస్తుంటారు. ఇతను పరారీలో వున్నాడు. పట్టుబడ్డ నేరగాళ్లను తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.




అంతర్రాష్ట్ర గజదొంగతోపాటు దారిదోపిడీలకు పాల్పడుతున్న దొంగల నుంచి జప్తుచేసిన నగ లు, సెల్‌ఫోన్లు మీడియాకు చూపుతున్న తూర్పుమండల డిసిపి సునీల్‌దత్

కాగా మరో ఘటనలో హైదరాబాద్‌లో రాత్రివేళలో దారి దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను, చోరీ సొత్తును ఖరీదు చేసిన రిసీవర్‌ను దక్షిణ మండల టా స్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరివద్ద నుంచి తొమ్మిది సెల్‌ఫోన్లతో పాటు ఒక బైక్‌ను జప్తు చేశారు. దక్షిణ మండల పరిధిలోని మాదన్న పేట్‌కు చెందిన మహమ్మద్ ఇషాక్ (20), అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ తాహదుద్దీన్ (19)లు చిన్ననాటి స్నేహితులు. ఇంట్లో పెద్దల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఇద్దరు 2018 నుంచి నేరాలు చేయసాగారు. మొదట ఒక బైక్‌ను చోరీచేసి దానిపై రాత్రి 11 గంటల తరువాత తిరుగుతూ జన సంచారం తక్కువగా వున్న సమయం లో ఒంటరిగా వెళ్లే వ్యక్తులు లేదా మహిళలను టార్గెట్ చేస్తూ వారి చేతిల్లోని సెల్‌ఫోన్లను దొంగిలించడం వీరి ప్రత్యేకత. గడచిన నాలుగు నెలల వ్యవధిలో వీరిద్దరు సుల్తాన్‌బజార్, నారాయణగూడ, మీర్‌పేట్, ఎల్‌బి నగర్, చైతన్యపురి, వనస్థలిపురం, కాచిగూడ, ఎస్ఆర్ నగర్‌లలో మొత్తం తొమ్మిది చోట్ల సెల్‌ఫోన్‌లను దొంగిలించా రు. ఈ నేరాలకు పాల్పడేందుకు ఎస్ఆర్ నగర్‌లో బైక్‌ను దొంగిలించారు. కాగా వీరిపై నిఘా వుంచిన దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి ఇద్దరిని పట్టుకోగా వారి వద్ద నుంచి తొమ్మిది సెల్‌ఫోన్లు ఒక బైక్‌ను జప్తు చేశారు. ఇదే సమయంలో చోరీ సొత్తును ఖరీదు చేసిన మాదన్నాపేట్‌కు చెందిన మహమ్మద్ కైఫ్‌ను కూడా అరెస్టు చేశారు. పట్టుబడ్డ నేరగాళ్లను తదుపరి విచారణ నిమిత్తం సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపితో పాటు దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఏడుకు పెరిగిన రేంజిల సంఖ్య

## కొత్తగా మూడు జోన్ల ఏర్పాటు.. ఐజి రేంజిలు యధాతథం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో డిఐజి రేంజిలు ఎట్టకేలకు పెరిగాయి. ఇప్పటి వరకు నాలుగు డిఐజి రేంజిలు వుండగా వాటిని ఏడుకు పె ంచుతూ సర్కారు నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో రేంజిల పేర్లను కూడా మార్చారు. అయితే ఐజి రేంజిలు మాత్రం ఇదివరకటిలా రెండుకే పరిమితం చేశారు. ఇంతకు ముందు డిఐజి రేంజిలు హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ పేరిట వుండడం తెలిసిందే. తాజా మార్పుల ప్రకారం హైదరాబాద్ స్థానంలో చా ర్మినార్ జోన్, కరీంనగర్ జోన్ స్థానంలో కాళేశ్వరం జోన్, నిజామాబాద్ జోన్ స్థానంలో బాసర జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో వరంగల్ జోన్ స్థానంలో యాదాద్రి పేరిట కొత్తగా మరో జోన్‌ను ఏర్పాటు చేయగా దీంతో పాటు భద్రాద్రి పేరిట మరో జోన్‌ను, జోగులాంబ గద్వాల్, రాజన్న సిరిసిల్ల పేరిట మరో రెండు జో న్లను ఏర్పాటు చేశారు. మొత్తం మీద ఏడు డిఐజి జోన్ల ఏర్పాటవగా ఇందులో యాదాద్రి జోన్‌ను నల్లగొండ ఎస్‌పిగా వున్న రెమా రాజేశ్వరిని, జోగులాంబ రేంజికి ఎల్ చౌహాన్‌ను, రాజన్న సిరిసిల్ల జోన్‌కు రమేష్ నాయుడును సర్కారు నియమించింది.

చార్మినార్, బాసర, కాళేశ్వరం, బాసర జోన్లకు ఇంకా ఎవరిని నియమించలేదు. ఇక ఐజి రేంజ్‌ల వరకు వస్తే ఇంతకు ముందు ఉత్తర జోన్, పశ్చిమ జోన్‌లు వుండగా వీటి స్థానంలో మల్టిపుల్ జోన్ వన్‌గా, మల్టిపుల్ జోన్ 2గా మార్చారు. మల్టిపుల్ జోన్ కింద కాళేశ్వరం, భద్రాద్రి, బాసర, సిరిసిల్ల జోన్లను వుంచగా మల్టిపుల్ 2 జోన్ కింద చార్మినార్, జోగులాంబ, యాదాద్రి జోన్లను వుంచారు. కాగా మల్టిపుల్ జోన్ 1 ఐజిగా చంద్రశేఖర్ రెడ్డిని, మల్టిపుల్ జోన్ 2 ఐజిగా షా నవాజ్ ఖాసింను నియమించగా వారు బాధ్యతలు స్వీకరించారు. కాగా డిఐజి రేంజిల అధికారాలను కూడా సర్కారు కేటాయించింది.

చార్మినార్ జోన్ డిఐజి సైబరాబాద్ కమిషనరేట్ రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాల ను చూస్తారు. యాదాద్రి జోన్ డిఐజి రాచకొండ కమిషనరేట్‌తో పాటు యాదాద్రి, ఉమ్మడి నల్లగొండలోని జిల్లాల పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాలను చూస్తారు. హైదరాబాద్ కమిషనరేట్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఇక్కడి కమిషనర్ చూస్తారు. ఇతర రేంజిల డిఐజిలు వారి వారి పరిధుల్లోని జిల్లాల పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాలను చూస్తారు.



## ఉత్తర భారత్‌లో చలిగాలుల తీవ్రత

### పలు ప్రాంతాలను కప్పేయనున్న పొగమంచు: ఐఎండి హెచ్చరిక

### ఢిల్లీలో 2 డిగ్రీల దిగువకు పడిపోయిన ఉష్ణోగ్రత

**న్యూఢిల్లీ, జనవరి 6:** హిమాలయాల నుంచి వీస్తున్న చలిగాలుల వల్ల ఉత్తర భారత్‌లోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోతాయని భారత వాతావరణశాఖ(ఐఎండి) హెచ్చరించింది. చలిగాలుల తీవ్రత మరో 24 గంటలపాటు కొనసాగుతుందని, ఆ తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశమున్నదని తెలిపింది. అయితే, పంజాబ్, హర్యానా, ఛండీగఢ్, ఢిల్లీ రాష్ట్రాల్లో, ఉత్తర్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడుతుందని ఐఎండి పేర్కొంది. మరోవైపు ట్రోపోస్పిరిక్ ద్రోణి కొనసాగుతుండటం వల్ల ఈ నెల 7,8,9 తేదీల్లో పశ్చిమ హిమాలయ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. 10 నుంచి 13 తేదీల వరకు కొన్నిచోట్ల మెరుపులతో కూడిన వర్షాలు కురియనున్నట్లు తెలిపింది. వాయువ్య హిమాలయ ప్రాంతంలో వర్షాలు అధికంగా ఉండనున్నట్లు పేర్కొంది. శుక్రవారం ఢిల్లీలో ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోయాయి. అయానగర్‌లో 1.8 డిగ్రీలు, సఫ్దార్‌గంజ్‌లో 4 డిగ్రీలు, ఢిల్లీ రిడ్జ్‌లో 3.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఢిల్లీతోపాటు జమ్మూకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగింది. విపరీతంగా మంచు కురుస్తుండటంతో ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోతున్నాయి.

## ఉద్యోగులు కెసిఆర్ తొత్తులు కాదు.. ఆత్మబంధువులు

### బండి సంజయ్‌కు ఎమ్మెల్సీ కవిత కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమంత్రి కెసిఆర్ తొత్తులు కాదు, ఆత్మబంధువులు అని ఆమె ఉద్ఘాటించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ డైరీ, క్యాలెండర్‌ను నాంపల్లిలోని టీఎన్జీవో కార్యాలయంలో శుక్రవారంనాడు ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎన్జీవోతో, తెలంగాణ ఉద్యోగులతో బిఆర్‌ఎస్‌కి, కెసిఆర్‌కు ఒక తల్లికి, బిడ్డకు ఉన్న పేగు బంధం ఉందని పేర్కొన్నారు. భారత దేశం ప్రపంచంలో విజయవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉండటానికి ఉద్యోగులే ప్రధాన కారణమని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఉద్యోగ ఉపాధ్యాయులు పడే శ్రమ ఫలితంగానే భారత దేశ గౌరవం ప్రపంచ వ్యాప్తంగా వెలుగొందుతుందని, ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగులు చేసిన త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. ఉద్యోగులపై పూర్తి నమ్మకం ఉందని సిఎం కెసిఆర్ అనేకసార్లు చెప్పారని, ప్రభుత్వ ఆలోచన విధానాలను ప్రజలకు చేరవేసి అమలు చేస్తారని తెలిపారు. భారత దేశంలో ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ప్రకటించుకున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని కవిత స్పష్టం చేశారు.

## ఎటిఎం, డెబిట్‌కార్డులపై 41,375 ఫిర్యాదులు

### యుపిఐతో తగ్గిన డెబిట్‌కార్డుల వాడకం

### రిజర్వ్ బ్యాంక్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఏటీఎం, డెబిట్ కార్డుల విషయమై ఫిర్యాదులు తగ్గుముఖం పట్టాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఏటిఎంలు, డెబిట్ కార్డులకు సంబంధించి బ్యాంకులకు మొత్తం 41,375 ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు వీటికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఒక నివేదికలో పేర్కొంది. దేశంలో ఏటీఎం, డెబిట్ కార్డులపై ఫిర్యాదులు తగ్గాయని, అయితే అదే సమయంలో రుణాలు, అడ్వాన్స్‌లపై ఫిర్యాదులు కూడా పెరిగాయని వెల్లడించింది. 2019-20 సంవత్సరంలో ఈ ఫిర్యాదుల సంఖ్య 67,800 కాగా, 2020-21లో ఫిర్యాదుల సంఖ్య 60,203గా ఉన్నాయి. అది మరింత తగ్గి 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి 41,375కు తగ్గాయని వివరించింది. డెబిట్ కార్డులకు సంబంధించిన ఫిర్యాదులు సంవత్సరానికి 22 శాతం నుండి 15.4 శాతానికి తగ్గాయని పేర్కొంది. ఇక రుణాలు, అడ్వాన్స్‌ల విషయంలో ఫిర్యాదులు పెరగడం విశేషం. 2019-20 సంవత్సరంలో రుణాలకు సంబంధించి మొత్తం 16,437 ఫిర్యాదులు నమోదయ్యాయి. అదే 2021-22 సంవత్సరంలో అవి 24,507 ఫిర్యాదులకు పెరిగాయి. మరోపక్క దేశంలో డెబిట్ కార్డు వినియోగదారుల సంఖ్య వేగంగా తగ్గుతోందని తెలిపింది. దీని వెనుక ఉన్న అతి పెద్ద కారణం ప్రజలు తమ ఖాతాల నుండి నేరుగా యూపీఐ ద్వారా చెల్లించడంతోనే డెబిట్ కార్డుల వాడకం తగ్గినట్లు నివేదికలో విశ్లేషించింది.

## ఆలయ శిఖరాన్ని ఢీకొట్టిన విమానం

**భోపాల్, జనవరి 6:** మధ్యప్రదేశ్‌లోని రేవాలో ట్రైనీ విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక పైలట్ మృతి చెందగా, మరో ట్రైనీ పైలట్ పరిస్థితి విషమంగా ఉంది. గురువారం అర్థరాత్రి ఈ ప్రమాదం జరిగింది. విమానం ఆలయ శిఖరాన్ని తాకడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణం పొగమంచు అని ప్రాథమిక దర్యాప్తులో అంచనాకు వచ్చారు. రాత్రి 11.30 గంటలకు పైలట్ కెప్టెన్ విమల్ కుమార్ పాట్నాకు చెందిన విద్యార్థి సోనూ యాదవ్‌కు శిక్షణ ఇస్తున్నాడు. సోనూ యాదవ్ ఫ్లైట్ నడుపుతుండగా, విమల్ పక్కన ఉండి సూచనలు చేస్తున్నాడు. ఈ క్రమంలో పొగమంచు వల్ల సరిగా కనిపించకపోవడం, సోనూ సరైన అవగాహన లేకపోవడంతో విమానం ఆలయ శిఖరాన్ని ఢీకొట్టింది. ఈ సమయంలో భారీ పేలుడు సంభవించి విమాన శకలాలు చెల్లాచెదురుగా పడ్డాయి. దీంతో ఈ ప్రాంతంలోని ఇళ్లలో నిద్రిస్తున్న ప్రజలు భయంతో వచ్చినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## గే మ్యారేజెస్‌పై సుప్రీం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలో స్వలింగ సంపర్క వివాహాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గే మ్యారేజెస్‌కు చట్టబద్ధత కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టుకే బదిలీ చేశారు సిజెఐ చంద్రచూడ్. వీటిపై ఫిబ్రవరి 15 లోగా స్పందన తెలపాలని కేంద్రాన్ని ఆదేశించారు. ఇందుకు సంబంధించి అన్ని పిటిషన్లను కలిపి మార్చిలో విచారించనున్నట్లు పేర్కొన్నారు. పిటిషనర్లు ఎవరైనా ప్రత్యక్షంగా వచ్చి కోర్టులో వాదనలు వినిపించే పరిస్థితి లేకపోతే వారు ఉన్న చోటు నుంచే వర్చువల్‌గా అయినా వాదించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. స్వలింగ సంపర్క వివాహాలపై పిటిషనర్లు, కేంద్రం చర్చించి లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని చెప్పింది. పిటిషన్లలో పేర్కొన్న ఏ ఒక్క అంశాన్ని విడిచిపెట్టకుండా అన్నింటినీ పరిశీలించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది. భారత్‌లో స్వలింగసంపర్క వివాహాలకు చట్టబద్ధత లేదు. ఇద్దరు పురుషులు లేదా స్త్రీలు పెళ్లి చేసుకుంటే చట్టపరంగా చెల్లదు. అయినా చాలా మంది స్వలింగసంపర్కులు తమ భాగస్వాములను పెళ్లి చేసుకుంటున్నారు. భారీ ఎత్తున సెలబ్రేట్ చేసుకుని ఒక్కటైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గే మ్యారేజెస్‌కు చట్టబద్ధత కల్పించాలని దేశంలోని వివిధ హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో వీటన్నింటిని కలిపి సుప్రీంకోర్టే విచారిస్తానని చెప్పింది.

### బియ్యం సేకరణలో మతలబు

## కేంద్రం, తెలంగాణ మధ్య మళ్లీ లొల్లి!

**ముడి బియ్యమే తీసుకోవాలని ఎఫ్‌సిఐ ఆదేశం**

**9 నుండి అమలుకానున్న నిబంధన**

**ఎఫ్‌సిఐ డివిజన్ కార్యాలయాలకు చేరిన సర్క్యులర్**

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** లెవీ బియ్యం సేకరణ విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య మళ్లీ లొల్లి మొదలయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వానికి చెందిన భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తాజాగా ఇచ్చిన ఆదేశాల పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ నెల 9వ తేదీ నుండి లెవీ బియ్యం సేకరణకు సంబంధించిన ఉత్తర్వులు అమలుకానున్న నేపథ్యంలో ప్రజాపంపిణీ (పీడీఎస్) కోసం ఫోర్టిఫైడ్ ముడి బియ్యాన్ని (బలవర్థక బియ్యం) మాత్రమే సేకరించాలని తెలంగాణలోని ఎఫ్‌సిఐ డివిజన్ కార్యాలయాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ పంపిన సర్క్యులర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం 2021-22 సంవత్సరం నుండి కొంత మొత్తంలో నాన్ ఫోర్టిఫైడ్ ముడి బియ్యాన్ని అంగీకరిస్తోందని, ఇదే ఏడాది యాసంగి సీజన్, 2022-23 వానాకాలం సీజనులో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే అంగీకరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇప్పుడు, రాబోయే రోజుల్లో నాన్ ఫోర్టిఫైడ్ బియ్యానికి డిమాండ్ ఉండదని స్పష్టం చేసింది. తెలంగాణలోని హైదరాబాద్, సనత్‌నగర్, తార్నాక, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్‌లోని ఎఫ్‌సిఐ డివిజనల్ కార్యాలయాలకు ఈ సర్క్యులర్ గురువారం అందింది.

అయితే ఈ ఉత్తర్వులకు అందుకు అనుగుణంగా తెలంగాణలోని రైస్ మిల్లుల్లో తగినన్ని ఏర్పాట్లు లేకపోవడంతో ఈ రకమైన ఆదేశాలు ఇవ్వడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల్లో ఫోర్టిఫైడ్ ముడి బియ్యాన్ని ఉత్పత్తి చేసేందుకు అవసరమైన బ్లెండింగ్ యంత్రాలు లేవు. మెజార్టీ రైస్ మిల్లులు ఏర్పాటు చేసినా, వాటిలో కొన్ని అంతంత మాత్రంగానే పనిచేస్తున్నట్లు తెలియవచ్చింది. వరి ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో బియ్యంతో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్‌ఆర్‌కె) కలపడానికి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్లెండింగ్ మిషన్లను ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. రైస్ మిల్లర్లు చెబుతున్న ప్రకారం బ్లెండింగ్ మిషన్ ధర దాదాపు 5 లక్షల రూపాయలకు పైగా ఉంటుందని అంటున్నారు. తెలంగాణలోని కొన్ని రైస్ మిల్లుల్లో బ్లెండింగ్ మిషన్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేసినప్పటికీ మెజార్టీ మిల్లుల్లో చెప్పుకోదగ్గ సంఖ్యలో ఇవి లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదానికి తావిస్తోందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనతను ఎదుర్కోవడానికి 2024 నాటికి ఆహార భద్రతా పథకాలు, పీడీఎస్ ద్వారా పంపిణీ చేయబడిన బియ్యం మొత్తాన్ని ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో కూడిన బలవర్ధకమైనదిగా ఉండాలని ఇటీవల కేంద్రం ప్రకటించింది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడంతో అందుకు అనుగుణంగా తెలంగాణలోని 2,200 రైస్ మిల్లుల్లో కొన్ని ఈ యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగినట్లు సమాచారం. ఇంకా దాదాపు 700 రైస్ మిల్లుల్లో ఈ యంత్రాలను సమకూర్చుకోవాల్సి ఉంటుంది.

అయితే ఇప్పటికే బ్లెండింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకున్న కొన్ని రైస్ మిల్లుల్లో ఇవి పనిచేయడం లేదని తెలుస్తోంది. కాగా గత ఏడాది యాసంగి సీజనులో బియ్యం సేకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం తలెత్తింది. పచ్చి బియ్యం నిల్వలను అంగీకరించేందుకు కేంద్రం నిరాకరించింది. యాసంగిలో ముడి బియ్యం నిల్వలు ఉండాలని పట్టుబట్టింది. అయితే వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో బియ్యం మాత్రమే ఉత్పత్తి అవుతుందని, మిల్లుల్లో ముడి బియ్యం ఉత్పత్తి చేస్తే , బ్రోకెన్ రైస్ వస్తుందని తెలంగాణ ప్రభుత్వం వాదించింది. ఈ నేపథ్యంలో ముడి బియ్యం విషయంలో తాజాగా మరోసారి కేంద్రం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది.

## పౌరసరఫరాల గోదాముల్లో సోలార్

● చైర్మన్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల సంస్థ పరిధిలోని అన్ని గోదాములలో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సంస్థ చైర్మన్ రవీందర్‌సింగ్ వెల్లడంచారు. శుక్రవారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో రెడ్కో మేనేజింగ్ డైరక్టర్ జానయ్య, తెలంగాణ సోలార్ అసోసియేషన్ ప్రసిడెంట్ అశోక్‌కుమార్‌గౌడ్‌తో సమావేశం నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంతో పాటు పౌరసరఫరాల సంస్థ కరెంటు వినియోగ చార్జీలను తగ్గించుకోవడానికి సోలార్ సిస్టమ్ మంచి మార్గమని ఈ సందర్భంగా చైర్మన్ వెల్లడించారు. మొదటి దశలో 26 పౌరసరఫరాల సంస్థ గోదాములలో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా ఈ గోదాములతో పాటు సంస్థపరిధిలోని పెట్రోల్ బంకులలో ఈవి చార్జింగ్ పాయింట్లకు అనువైన గోదాములను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో టిఎస్ రెడ్కోతో అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం చైర్మన్ రవీందర్ సింగ్ హైదరాబాద్ జిల్లా పౌరసరఫరాల కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా కార్యాలయం సోలార్ సిస్టంకు అనువుగా ఉండడంతో తక్షణ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల సంస్థ గోదాముల్లో సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని చైర్మన్ రవీందర్‌సింగ్ నిర్ణయం పట్ల సోలార్ అసోసియేషన్ ప్రసిడెంట్ అశోక్‌కుమార్‌గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిఎం భాస్కర్, డిప్యూటీ ఇంజనీరింగ్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యార్థుల ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

● నిబంధనలకు విరుద్ధంగా వత్తాసు పలుకుతున్న అధికారులు: ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు స్కూల్స్, జూనియర్ కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభమంటూ విస్తృత ప్రచారం చేస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రైవేటు విద్యా సంస్థల ముందస్తు ప్రచారాలను విద్యా శాఖ అధికారులు పట్టించుకోకుండా వారు చేస్తున్న ప్రచారానికి, విద్య వ్యాపారానికి పూర్తిగా సహకరిస్తున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసరిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు, కార్పొరేట్ పాఠశాలలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు అడ్డుకోకపోతే ఏఐఎస్‌ఎఫ్ అధ్వర్యంలో తాము అడ్డుకోవల్సి వస్తుందని వారు హెచ్చరించారు. 2022-23 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే.. 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం పెద్ద పెద్ద హోర్డింగ్‌లు.. ప్రచార రథాల ద్వారా ప్రచారం చేస్తూ.. ఇంటింటికి తిరుగుతూ అప్పుడే అడ్మిషన్లను తీసుకుంటున్నారని..ముందుగా అడ్మిషన్లు తీసుకుంటే ఆఫర్ అంటూ మాయ మాటలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ముందస్తు అడ్మిషన్ల కోసం ఇంటికి వచ్చే పీఆర్‌ఓలను విద్యార్థుల తల్లిదండ్రులు తరిమికొట్టాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

## బీడీలు చుట్టిన సాధారణ కూలి నేడు అమెరికాలో జడ్జి!

**వాషింగ్టన్, జనవరి 6:** జీవితంలో ఏదైనా సాధించాలనే తపనతో కొందరు అవకాశాలను సృష్టించుకుని అంబరాన్ని అందుకుంటారు. అలా జీవితంలో ఎదిగిన వ్యక్తుల పోరాటం నేటి యువతకు ఆదర్శం. నేడు అగ్రరాజ్యం అమెరికాలోని టెక్సాస్‌లో భారతీయ సంతతికి చెందిన న్యాయవాది సురేంద్రన్ కెపటేల్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేసి చరిత్ర సృష్టించారు. పేదరికంలో పుట్టిన సురేంద్రన్ లాయర్‌గా ఎదగడం నుండి యునైటెడ్ స్టేట్స్‌లో జడ్జి పదవిని చేపట్టే వరకు స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని సాగించారు. జనవరి 1న, టెక్సాస్‌లోని ఫోర్ట్ బెండ్ కౌంటీలో ఉన్న 240వ జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తిగా 51 ఏళ్ల సురేంద్రన్ పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు. కేరళలోని కాసరగోడ్‌లో అత్యంత పేద కుటుంబంలో జన్మించిన పటేల్‌కు ఇది భారీ విజయం. సురేంద్రన్ తండ్రి రోజువారి కూలి. దీంతో కుటుంబ పోషణ నిమిత్తం సురేంద్రన్ యుక్తవయసులో ఉన్నప్పుడు తన సోదరితో కలిసి డబ్బు సంపాదించడానికి బీడీలు, సిగరెట్లను చుట్టారు. మరోవైపు పటేల్ కూలీగా కూడా పనిచేశారు. 10వ తరగతి తర్వాత చదువుకు గుడ్‌బై చెప్పి ఫుల్‌టైమ్ బీడీలు చుట్టే పని ప్రారంభించారు. అయితే కాలం తన నిర్ణయాన్ని మార్చింది. ఒక సంవత్సరం విరామం తరువాత మళ్లీ తాను చదువు కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. సురేంద్రన్ ఇకె నాయనార్ మెమోరియల్ ప్రభుత్వ కళాశాలలో చేరారు. ఓ వైపు కూలి పని చేస్తూనే మరోవైపు చదువు కొనసాగించడం కష్టంగా మారింది. దీంతో హాజరు తక్కువని సురేంద్రన్‌ను పరీక్షలు రాయడానికి కాలేజి సిబ్బంది నో చెప్పింది. అప్పటికే లా చదవాలని నిర్ణయించుకున్న పటేల్ తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులను వేడుకున్నారు. అంతేకాదు తనకు పరీక్షల్లో మంచి మార్కులు రాకపోతే చదువు మానేస్తానని చెప్పారు. దీంతో ఉపాధ్యాయులు పరీక్షలు రాసేందుకు అవకాశం ఇచ్చారు. కాలేజీ టాపర్‌గా నిలిచారు సురేంద్రన్. దీంతో నెక్ట్స్ ఇయర్ పటేల్ చదువుకు ఎంతగానో ఉపాధ్యాయులు సహకరించారు. దాంతో కాలేజీ టాపర్‌గా పట్టా పొందారు. తర్వాత పటేల్ కాలికట్ గవర్నమెంట్ లా కాలేజీలో ఎల్ఎల్‌బి చేయాలనుకున్నారు. అయితే చదువుకోవాలంటే ఆర్థిక సమస్య ఉంది. ఫస్ట్ ఇయర్‌లో అతని స్నేహితులు అతనికి సహాయం చేశారు. ఆ తర్వాత సురేంద్రన్ ఓ హోటల్‌లో హౌస్‌కీపింగ్ ఉద్యోగంలో చేరారు. ఓ వైపు వివిధ పనులు చేస్తూనే చివరికి తనకు ఇష్టమైన లా లో1995 న్యాయశాస్త్ర పట్టా పొందారు. 1996లో కేరళలోని హోస్‌దుర్గ్‌లో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. దాదాపు ఒక దశాబ్దం తరువాత అతను సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేసే అవకాశం దక్కింది. 2007 సంవత్సరం సురేంద్రన్ కుటుంబానికి యుఎస్‌కు వెళ్లేందుకు అవకాశం వచ్చింది. యుఎస్ వెళ్లిన రెండు సంవత్సరాల తరువాత పటేల్ టెక్సాస్ బార్ పరీక్ష రాశారు. తొలి ప్రయత్నంలోనే క్లియర్ చేశారు. పటేల్ యుఎస్ చట్టం గురించి పూర్తిస్థాయిలో అవగాహన సాధించారు. అంతర్జాతీయ చట్టానికి సంబంధించి 2011లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం పటేల్ కాంట్రాక్ట్ పని, కుటుంబ చట్టం, క్రిమినల్ డిఫెన్స్, సివిల్, కమర్షియల్ లిటిగేషన్, రియల్ ఎస్టేట్ లావాదేవీలకు సంబంధించిన కేసులను చూసేవారు. తరువాత సొంతంగా న్యాయసంస్థను స్థాపించారు. డెమొక్రటిక్ పార్టీతో జతకట్టిన పటేల్ నేడు యుఎస్‌లో సక్సెస్‌ఫుల్ న్యాయవాది. ఇప్పుడు జడ్జిగా పదవిని స్వీకరించి చరిత్ర సృష్టించారు.



## త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

### డ్రైవర్ గుండెపోటుతో మృతి

### పొదల్లోకి దూసుకెళ్లిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్

### 40 మంది యాత్రికులు సురక్షితం

**వెంకటాపురం ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దర్శనం పొంది యాత్రకు బయటుదేరిన 40 మంది ఈ యాత్రికుల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌కు హఠాత్తుగా హార్ట్ ఎటాక్ సంభవించడంతో డ్రైవర్ మృతి చెందాడు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు పొదల్లోకి దూసుకెల్లడంతో పెను ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎవరికి కూడా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఈ సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామం వద్ద శుక్రవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా కాణిపాకం చెందిన ఈ 40 మంది యాత్రికులు హైదరాబాదుకు బయలుదేరారు. మర్గాం మధ్యలో వీరభద్రాం గ్రామం వద్ద రాగానే ఈ సంఘటన జరిగింది. ఈ పెను ప్రమాదంలో 40 మంది యాత్రికులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. స్వల్ప గాయాలకు గురైన యాత్రికులను వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు.



## ఎన్టీపిసి చైర్‌పర్సన్‌కు హైకోర్టు విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** ఎన్టీపీసీ చైర్‌పర్సన్‌కు కోర్టు ధిక్కారం కింద తెలంగాణ హైకోర్టు విధించిన రెండు నెలల జైలు శిక్షపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం ఎన్టీపీసీ చీఫ్ తరఫున హాజరైన సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇవ్వాలని పెట్టుకున్న వినతిని పరిగణలోకి తీసుకుంది. హైకోర్టు ఉత్తర్వుపై మేము స్టే ఇస్తున్నాము అని ధర్మాసనం తెలిపింది. దీనికి ముందు ఇదే రోజున ఎన్టీపీసీ చైర్మన్, ఎండీ గురుదీప్ సింగ్ పెట్టుకున్న అప్పీల్‌ను విచారించడానికి సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.' కొందరు నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల నియామకానికి సంబంధించిన కేసులో కోర్టు ధిక్కరణ పాల్పడినందుకుగాను ఎన్టీపీసీ చైర్‌పర్సన్‌ను రెండు నెలల జైలు శిక్షను విధించిన కేసు ఇది అని ఆయన మధ్యాహ్నానికి ముందు కోర్టుకు తెలిపారు.' మేము ఈ కేసును విచారిస్తాము అని ధర్మాసనం హామీ ఇచ్చింది. అంతేగాక పిటీషన్ కాపీలను మూడింటిని న్యాయమూర్తులకు సమర్పించాల్సిందిగా న్యాయవాదిని కోరింది. తెలంగాణ హైకోర్టు డిసెంబర్ 31న కోర్టు ధిక్కరణ సింగ్‌కు శిక్ష విధించింది.

## ప్యాసింజర్‌ను చితకొట్టిన టిసిలు

### సస్పెండ్ చేసిన రైల్వే

**ముంబై, జనవరి 6:** ఊహించని అనూహ్య ఘటన ఒకటి రైల్లో జరిగింది. రైలులో టిక్కెట్ తనిఖీలకు వచ్చిన ఇద్దరు అధికారులు కోపంతో ప్రయాణికుడిపై దాడి చేశారు. దీనిపై రైల్వే శాఖ సీరియస్‌గా స్పందించింది. ఇద్దరు టిసిలను విధుల నుంచి సస్పెండ్ చేసింది.



టిక్కెట్ తనిఖీ పేరుతో రైలులోకి ప్రవేశించిన తనిఖీ అధికారులు (టిసిలు) ప్రయాణికుడి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సదరు ప్రయాణికుడు రైలులో పై బెర్త్ మీద కూర్చున్నాడు. దీంతో ఇద్దరు టీసీల్లో ఒకడు ప్రయాణికుడి కాలు పట్టుకుని కిందకు లాగేందుకు ప్రయత్నించగా, అతడు రెండుచేతులతో బెర్త్‌కు ఉన్న ఐరన్ రాడ్‌ను పట్టుకుని బలంగా నిరోధించాడు. దీంతో ఇద్దరు టీసీలు ప్రయాణికుడి కాళ్లను చెరొకరు పట్టుకుని బలమంతా ఉపయోగించి కిందకు ఈడ్చిపడేశారు. అతడు ఒక్కసారిగా కింద పడిపోగా, ఒక టీసీ అతడిని నడుముపై తన్నగా, మరో టీసీ ముఖంపై తన్నాడు. దాడి చేసే హక్కు లేదంటూ టీసీలను తోటి ప్రయాణికులు అడ్డుకున్నారు. ఈ ఎపిసోడ్‌ను ఒకరు తన సెల్‌ఫోన్‌లో బంధించారు. ముంబై నుంచి జైనగర్ వెళుతున్న రైలులో దోలీ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. బాధితుడు టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు సమాచారం. దీనిపై రైల్వే శాఖ అధికారి ఒకరు స్పందిస్తూ ఇద్దరు టీసీలను వెంటనే సస్పెండ్ చేశామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


## క్రీడలను ప్రోత్సహించాలన్నది మాజీమంత్రి ముఖేఖ్‌గౌడ్ కల

### బిజెపి సీనియర్ నేత విక్రమ్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** క్రీడలు అభివృద్ధి చెందాలన్నది మా నాన్న(మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్) కల అని బిజెపి సీనియర్ నేత విక్రమ్‌గౌడ్ అన్నారు. శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖేష్‌గౌడ్ మెమోరియల్ జాతీయ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన పోటీల వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. జాతీయ చాంపియన్‌షిప్‌లు భారతదేశంలోని హైదరాబాద్‌లో ఫిబ్రవరి 2023 రెండవ వారంలో జరగనున్నాయన్నారు. భారతదేశంలో మొదటిసారిగా మల్ల యుద్ధ చాంపియన్‌షిప్‌లలో 17 విభాగాలలో మొత్తం 57 బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు అదనంగా 31లక్షలకుపైగా మనీ విజేతలు ఇస్తున్నట్లు తెలిపారు. మల్లా యుద్ధం 5000 సంవత్సరాల చరిత్ర కలిగిందని, పురాతన భారతీయ యుద్ధ కళ అని, ఇది ప్రపంచంలో అత్యంత పురాతనపోరాట రూపాలలో ఒకటిగా నిలిచిందన్నారు. భారతదేశంలో, మల్ల యుద్ధం ప్రజలు, రాయల్టీల మధ్య నిష్పక్షపాతంగా ఆచరించారన్నారు. మల్లయుద్ధను విబేదాలు, యుద్దాలను కూడా పరిష్కరించేందుకు ఉపయోగపడతాయన్నారు.

# నాగచైతన్య 'కస్టడీ' చివరి షెడ్యూల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'.. షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.. కాగా యూనిట్ శుక్రవారం చివరి షెడ్యూల్ షూట్‌ను ప్రారంభించింది. దీంతో



మొత్తం ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తవుతాయి.. ప్రధాన నటీన టులందరూ పాల్గొంటున్న ప్రస్తుత షూటింగ్ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. నాగచైతన్య ఫరోషియస్ అవతార్‌లో కన్పించిన కస్టరీ గ్లింప్స్ న్యూ ఇయర్ కానుకగా విడుదలైంది.. ఈ టీజర్‌లో టెక్నికల్ బ్రిలియన్స్ అందరినీ ఆశ్చర్యపరిచింది.. టీజర్‌లో నాగచైతన్య విలన్‌లపై పంచ్‌లు, కిక్‌లు ఇస్తూ యాక్షన్‌లోకి దిగటం ఆకట్టుకుంది.. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవిందస్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్,ప్రేమి విశ్వనాద్ తదితరలు నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో 'కస్టడీ' ఒకటి.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన తారాగణం , అద్భుతమైన సాంకేతిక బృందం ప్రస్తుతం చిత్రీకరణలో బిజీగా ఉంది.. ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తున్నారు. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# త్వరలో యంగ్‌హీరో పెళ్లికి రెడీ!



టాలీవుడ్ యంగ్, ఎనర్జిటిక్ హీరో శర్వానంద్ నటుడిగా విభిన్న సినిమాలతో ప్రేక్షకులకు చేరువైన సంగతి తెలిసిందే. ఇటీవల 'ఒకే ఒక జీవితం' మూవీతో ప్రేక్షకాభిమానుల ముందు కు వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్నారు. తాజాగా 'ఆహా'లో బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న అన్‌స్టాపబుల్ సీజన్2కి గెస్ట్‌గా విచ్చేసి అలరించారుకూడ.. కాగా ఈ యువ హీరో త్వరలో పెళ్లిచేసుకోవటానికి రెడీ అయినట్టు టాలీవుడ్ లో బజ్ విన్పిస్తోంది.. ఈనెల 26న ఆయన వివాహ నిశ్చితార్థం జరగనుందని తెలిసింది. రానున్న వేసవిలో ఆయన పెళ్లివైభవంగా జరగనుందని అంటున్నారు. ప్రస్తుతం ఈవిషయంలో టాలీవుడ్‌లోనూ, మీడియా మాధ్యమాల్లో విన్పిస్తోంది.. అయితే అధికారిక ప్రకటన రావల్సి ఉంది. అప్పటి వరకు వెయిట్ చేయాల్సిందే మరి.

# అజిత్ సినిమాలో విలన్‌గా..?!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తునీవు'. ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్ కాబోతోంది. భారీ హైప్ మధ్య వస్తున్న ఈ సినిమా తర్వాత అజిత్ నెక్స్ సినిమా దర్శకుడు విగ్నేష్‌తో స్టార్ట్‌చేయ నున్నారు.. మరి ఈచిత్రంపై కూడ సాలిడ్ హైప్ నెలకొంది.. ఈ చిత్రంపై తాజా ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటివిన్పి స్తోంది. ఈచిత్రంలో ప్రముఖ వెర్సటైల్ నటుడు అరవింద్ స్వామి విలన్‌గా నటించనున్న ట్టుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని లైకా ప్రొడ క్షన్స్ నిర్మాణం వహి స్తోంది.. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.


# అందరితోనూ ఆత్మీయానురాగం..

## నేడు బిఎ రాజు 63వ జయంతి సందర్భంగా..



బిఎ రాజు.. సూపర్‌స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్వోగా సినీ కెరీర్‌ను ఆరంభించిన ఆయన ఆ తర్వాత కృష్ణగారిప్రోత్సా హంతో సినీపాత్రికేయుడిగా రాణించారు. దిన, సినీ వారపత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేసి పిమ్మట ఆయన సతీమణి బి.జయ సహచర్యంతో 1994లో సినిమా వారపత్రికను స్థాపించారు. తెలుగు సినీవార పత్రికల్లో సంచలనం సృష్టించారాయన.. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్ కాకుండా 27 ఏళ్లపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు. అంతేకాకుండా అగ్రదర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్‌లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్‌కు ఒకింత మార్గదర్శకుడిగా నిలిచారు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇన్‌చార్జిగా పనిచేశారు.. ఇండస్ట్రీలో ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకున్న అజాత శత్రువు ఆయన.. తెలుగు సినీరంగం హైదరాబాద్‌కు బదిలీ కావటంతో 2001లో ఆయన సినిమా పత్రిక కార్యాలయాన్ని కూడ హైదరాబాద్‌కు షిఫ్ట్ చేశారు. అంతేకాకుండా ఆయన నిర్మాతగా ఆయన భార్య బి. జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కల్యాణ్ అనే చిత్రంతో నిర్మాణరంగంలోకి అడుగుపెట్టారు. ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. సూపర్‌స్టార్ కృష్ణ, యంగ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబులతో మంచి అనుబంధం ఉండేది.. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడ పనిచేశారు. సినీపాత్రికేయులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ఆర్థిక, హార్థిక భరోసా ఇచ్చేవారు. 24 గంటలూ సినిమా గురించి ఆలోచించే బిఎ రాజు ఏ లోకాన ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన 63వ జయంతి తరుణంలో ఆయన నివాళులర్పిస్తూ ఈ ప్రత్యేక వ్యాసమిది..

# రూ.100 కోట్ల క్లబ్‌లోకి ..



మాస్‌మహారాజా రవితేజ హీరోగా నటించిన తాజా భారీహిట్ చిత్రం 'ధమాకా'.. దర్శకుడు త్రినాధ రావు నక్కిన తెరకెక్కించారు. ఈచిత్రం లో యంగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈచిత్రం ఇపుడు సంక్రాంతి పండక్కి విజయవంతంగా దూసుకెళ్తోంది.. ఈ రెండు వారాలు కూడ పెద్దసినిమాలు లేకపోవటంతో ధమాకా చిత్రం మానియాకు ఎదురులేకుండా పోయింది.. దీంతో ఈచిత్రం కలెక్షన్లు కూడ రవితేజ కెరీర్‌లో రికార్డు మొత్తంలో నమోదు అవుతున్నాయి.. తాజాగా అయితే ఈచిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. దీంతో యూని ట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. ఈ సక్సెస్‌తో రవితేజ తన బాక్సాఫీపు స్టామినా ఏంటోమళ్లీ నిరూపించుకున్న ట్టయింది.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం వహించారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు

# అలాంటి విస్పోటనే 'వీరసింహారెడ్డి'

గ్రహాలన్నీ ఆకాశంలో కలిసినపుడు ఓ విస్ఫోటన అంటామని అలాంటి విస్ఫోటనే ఈ 'వీరసింహారెడ్డి' చిత్రమని ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు అని 'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నటసింహ నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు 'నటసింహ' బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'వీరసింహారెడ్డి'.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్‌పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పై ప్రముఖ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా భారీగానిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్య సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జనవరి 12న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఒంగోలులో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ




**ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు -ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణ**

మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి నన్ను మీ అందరి గుండెల్లో ఆ మహానుభావుడి స్వరూపంగా నిలిపినందుకు , దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన మహానుభావుడు నా తండ్రి, నా గురువు, నా దైవం ఆ కారణజన్ముడైన ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియజేస్తున్నాను. దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎటుచూసినా, ఎటు వెతికినా అలాంటి నటధీరుడు, నటనలోప్రయోగాలు చేసిన నటనాచారుడు, ఇక్కడ ఎక్కడా లేడు అనేది నేనే కాదు ఏ నటుడైనా ఒప్పుకోక తప్పదు అన్నారు. ఆయన నటిస్తుంటే పౌరాణి కాలు ప్రాణం పోసుకున్నాయని, జానపదాలు జావళీలు పాడాయని, సాంఘికాలు సామజవరగమనాలు. .అయ్యాయని అన్నారు. కళామతల్లి కళకళలాడింది కనులపండువ చేసుకుందని గలగలా నవ్వింద‌న్నారు. ఇవాళ ఈ చిత్రం ప్రీరిలీజ్‌కు, ఆంధ్ర, తెలంగాణలతోపాటు విదేశాల నుంచి విచ్చేసిన అభిమానులకు ,ప్రేక్షక దేవుళ్లకు, కళాభిమానులకు, కళాపోషకులకు నా హృదయపూర్వక కళాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. మా కుటుంబ సభ్యుడు ఒంగోలియన్ బి.గోపాల్‌గారికి ధన్యవా దాలు అన్నారు. లక్షల కోట్లాది మంది అభిమానులను పొందటం ఎన్నో జన్మల బంధం అన్నారు. అభిమానం అనేది డబ్బుతో కొనేది కాదు, ప్రలోభాలకు లొంగేది కాదన్నారు. సింహం అడవిలో వేటాడుతుంది.. కానీ మానవారణ్యంలో కల్మషం, కుతంత్రాలను వేటాడే సింహరాజుని, సింహాన్ని నేనే అన్నారు. అభిమానులకు, ప్రేక్షకదేవుళ్ల అంతులేని అభిమానానికి అంతులేని అభిమానానికి మీకు అందరినీ అందని ఈ ప్రేమాభిమానాలకు నేను అపూర్వంగా అనురాగంగా పరిచే మనసు మీ బాలకృష్ణది అన్నారు. ఎన్నో రకాల సినిమాలు చేశానని, ఇంకా కాక తీరలా.కసి తీరలా అన్నారు. క్రమశిక్షణ, మనిషికి విలువ ఇవ్వటం నా తండ్రిగారు నేర్పారన్నారు. ప్రేక్షకులకు ఏదో ఒక కొత్తదనం ఇవ్వాలనే తపన ఉందన్నారు. అటువంటి ప్రయోగంలో భాగంగానే అన్‌స్టాపబుల్ చేయటం జరిగిందన్నారు. 'ఏ ఒక్కడూ కత్తిపడకూడదనే నేను కత్తిపట్టాను.. అనే డైలాగ్ ఈసినిమాలో ఉందన్నారు. థియేటర్ల లో సౌండ్ బాక్సులు బద్ధలవుతాయని అన్నారు. శ్రుతిహాసన్ చాలా అందంగా కనులవిందుగా మంచి పెర్ఫార్మ్‌చేసిందన్నారు. మంచి సక్సెస్‌ఫుల్ నటి అన్నారు. హనీరోజ్‌కు తెలుగులో మొదటి సినిమా అని తన పాత్రలోపరకాయ ప్రవేశం చేసిందన్నారు. ప్రముఖ దర్శకుడు బి.గో పాల్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం బి.గోపాల్ మాట్లాడుతూ,ఒంగోలు అంటే నాకు ఎంతో ఇష్టం.. నేనిక్కడే చదివాను, ఈ వీధిలోనే తిరిగాను అన్నారు. మాది ఒంగోలు దగ్గర ఎం నిడమానూరు. దిగ్రేట్ ఎన్టీరామారావుగారి సినిమాలే చూసేవాళ్ల మని అన్నారు. నేల టిక్కెట్లు కొనుక్కుని 35పైసలు ఉండేదన్నారు .తాను ఎన్టీఆర్‌గారి వీరాభిమానిని అని చెప్పారు. ఎన్టీఆర్ సినిమా అడివిరాముడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరానని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ అంటే త్రిమూర్తులు అని తనకు బ్రహ్మ,విష్ణు, మహేశ్వ రుడు అన్నీ ఎన్టీఆరే అన్నారు. బాలయ్యబాబు ఒక అద్భుతమైన నటుడు అని సింహా, లెజెండ్, అఖండ, నారీనారీ నడుమ మురారి, ముద్దుల మామయ్య, వంటి అద్భుతచిత్రాలు చేశారన్నారు. నాకు లారీడ్రైవర్, రౌడీఇన్‌స్పెక్టర్, సమరసింహారెడ్డి, నరసింహానాయుడు నాలుగుసినిమాలు చేసిపెట్టారన్నారు. అన్నీ సూపర్‌హిట్ సినిమాలనే అన్నారు. సంక్రాంతి పండక్కి వీరసింహారెడ్డి ఒక గొప్ప పండుగ అని అన్నారు. ప్రముఖ డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాట్లా డుతూ, ప్రపంచ వ్యాప్తంగా బాలయ్య అభిమానులు గర్వించేలా, కాలర్ పైకిలేపేలా అన్ని అంశాలు ఇందులో ఉంటాయన్నారు. బాలయ్య బాబు ఫ్యాన్స్ అందరూ పండుగ చేసుకునేలా ఉంటుం దన్నారు. ఇలాంటి సినిమాలో నేను ఒక భాగమని చెప్పుకోవటానికి గర్వపడుతున్నానని, గౌరవంగా ఫీలవుతున్నానని చెప్పారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ, 1999 సంవత్సరం ఒంగోలులో సమరసింహారెడ్డి సినిమా చూడాలని బొద్దులూరివారిపాలెం నుంచి 20 మంది మిత్రులతో కలిసి ఆ సినిమా చూడటానికి వచ్చామని గుర్తుచేసుకున్నారు. నేను ఒక బాలయ్యబాబు ఫ్యాన్.. ఇవాళ బాలయ్యగారి సినిమాకు డైరెక్టు చేస్తున్నాడంటే ఈ జీవితానికి ఇంతకంటే ఏంకావాలి అన్నారు. జీవితంలో ఇలాంటి అవకాశం ఎవ్వరికీ రాదని ఒక అభిమాన హీరోను డైరెక్టు చేయటం మామూలు విషయం కాదన్నారు.నిర్మాతలు నవీన్ యెర్నేని మాట్లాడుతూ ఇండస్ట్రీకి వచ్చి 7,8 ఏళ్లు అవుతుందన్నారు. బాలయ్యగారు అవకాశం ఇచ్చిన బాలయ్యగారికి, దర్శకుడు గోపీగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 12న ఈచిత్రం పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వబోతోందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ తదితరులు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రుతిహాసన్ , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చందు, అనీల్ యెర్నేని, గాయకుడు నాగూర్‌బాబు, దునియా విజయ్, హనీరోజ్, నటుడు సప్తగిరి, రామ్‌లక్ష్మణ్, వెంకట్, సుధాకర్, అంబికా కృష్ణ, అజయ్‌ఘోష్, సప్తగిరి, దునియా విజయ్, చంద్రిక రవి, పీఆర్వోలు వంశీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సినిమా హాలంటే నాకు దేవాలయం'

## న్యూయార్క్ క్రిటిక్స్ అవార్డుల సభలో రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



దర్శకదిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి రూపొందించిన ప్రతిష్టాత్మక భారీ పాన్ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ .. గత ఏడాది భారీ క్రేజ్‌తో రిలీజ్ అయిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయల కలెక్షన్లను సొంతం చేసుకుంది. అంతేకాదు వివిధ దేశాల, భాషల ఆడియెన్స్ అభినంద నలు అందుకున్న సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ చిత్రానికి ప్రపంచ ప్రఖ్యాత న్యూయార్క్ క్రిటిక్ సర్కిల్స్ అవార్డుల్లో భాగంగా బెస్ట్ డైరెక్టర్ అవార్డును రాజమౌళి సొంతం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన తన సతీమణి రమా రాజమౌళితో కలిసి న్యూయార్క్ వెళ్లిన ఆయన అవార్డును స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు సినిమా హాల్ అంటే దేవాలయం వంటిదని అన్నారు. చిన్నతనం నుంచి అనేక సినిమాలు చూస్తే పెరిగిన తనకు దర్శకుడిగా మారిన తర్వాత సినిమా తీస్తే తప్పకుండా ఆడియెన్స్ అందరూ గొప్పగా ఆదరించేలా తీయాలనే ఆలోచన ఉండేదని అన్నారు. కేవలం ఒక్కడ మాత్రమే కాకుండా ఈస్ట్‌లో కూడ ఆర్ఆర్ఆర్ మూవీకి ఇంత గొప్పగా ఆదరణ దక్కటం, ఎంతో సంతోషాన్ని ఇవ్వటంతోపాటు తదుపరి తానుచేయబోయే సినిమాపై మరింతగా బాధ్యతను పెంచిందన్నారు. ఈసందర్భంగా యూనిట్‌లోని ప్రతిఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా హీరోలైన ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారాయన.




స్టార్ దర్శకుడు కొరటాల శివ, యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సినిమాపై ఇటీవల అధికారిక ప్రకటన వచ్చిన సంగతి విదితమే.. అంతేకాదు ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రిలీజ్ డేట్‌ను కూడ ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో అభిమానులు ఒకింత రిలాక్స్ అయ్యారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. కాగా హీరోయిన్ విషయంలో స్పష్టత ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని తెలిసింది.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్టీఆర్ తన కెరీర్‌లో నటించబోతున్న 30వ సినిమాలో ఇప్పటికే హీరోయిన్‌గా జాన్వీకపూర్‌ను ఎంపిక చేశారని, కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది.. పారితోషికం, ఇతర విషయాలపై చర్చలు కూడ జరిగినట్టు సమాచారం.. ఇవన్నీ ఒకే కావటంతో జాన్వీకపూర్‌హీరోయిన్‌గా నటిస్తుందంటూ యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# వెబ్ సిరీస్ రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్‌లో టాప్ దర్శకుల్లో ఒకరైన హరీష్‌శంకర్ తాజాగా ఓ సినిమాతోపాటు కొన్నాళ్ల క్రితం ఎటిఎం అనే వెబ్‌సిరీస్‌ను ప్రకటించిన సంగతి తెలిసందే.. ప్రముఖ స్ట్రీమింగ్ గ్యాప్ జీ తో కొలాబరేట్ అయి స్టార్ట్ చేసిన ఈ వెబ్‌సిరీస్ ఇపుడు రిలీజ్‌కు వచ్చేసింది.. ఈ సిరీస్‌ను జీ5 సొంతం చేసుకుంది.. ఇపుడు మేకర్స్ రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈనెల 20 నుంచి అందుబాటులోకి రానుందని కన్ఫర్మ్ చేశారు. బిగ్‌బాస్ ఫేం సన్నీతోపాటు ఇతర స్టార్ నటులు సుబ్బరాజు తదితరులు నటించారు. ఈ వెబ్ సిరీస్‌కు ప్రశాంత్ ఆర్ విహారి సంగీ తం అందిస్తున్నారు. హర్షిత్, హర్షిత నిర్మాణం వహిస్తు న్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ

# ఓటిటిలోకి వచ్చేసింది.



ప్రామిసింగ్ హీరో అడివి శేష్ హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్-2'. దర్శకుడు శైలేష్ నుంచి వస్తున్న తన హిట్ ప్రాంఛైజీలో రెండో సినిమా ఇది. కాగా ఈచిత్రం మొదటి సినిమా కంటే ఎక్కువ హిట్ అయ్యింది. థియేటర్ల లో మంచి వసూళ్లు రాబట్టింది.. ఇపుడు ఓటిటిలో రిలీజ్ అయ్యింది.. ఈసినిమా తాజాగా స్ట్రీమింగ్ హక్కులను ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. శుక్రవారం రనుంచి ఈచిత్రం తెలుగు స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈచిత్రానికి నాచురల్‌స్టార్ నాని నిర్మాణం వహించారు. అంతేకాదు ఈచిత్రంలోఆయన సర్కార్ అనే పవర్‌ఫుల్ క్యామియో పాత్రలో కన్పించారు.

# స్టార్ భామ ఈజ్ బ్యాక్



సౌత్‌స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. చాలా కాలంగా మయో సైటిస్‌తో బాధపడి ఎట్టకేలకు కెమెరా ముందుకు వచ్చారు.. కొంతకాలంగా ఆమె పూర్తిగా ఇల్లు, లేదా హాస్పిటల్‌కు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. ఇపుడు మళ్లీ కెమెరా ముందకు వచ్చారు. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సందడిచేశారామె.. దీనికి సంబంధించి వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె త్వరలో షూటింగ్‌లకు హాజరు కాబోతున్నారనే వార్తలు వస్తు న్నాయి.. ఇంతలోనే ఆమె ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవ్వటంతో ఆమె సినిమా షూటింగ్‌లకు హాజరుకానున్నట్టు మీడియా సర్కిల్స్ లో విన్పిస్తోంది.. అయితే ఎయిర్‌పోర్ట్‌లో ఆమె ఏమంతగా ఉత్సాహంగా కన్పించలేదని తెలిసింది. ఇదిలా ఉంటే మునుపటి కళ లేదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయగా, ఇనాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న సమంత ఇప్పటికైనా కెమెరా ముందుకు రావటం సంతోషంగా ఉందని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ఆమెలో మునుపటి ఉత్సాహాన్నిచూస్తారని పేర్కొంటున్నారు.

# సేవలోనే నా సంతృప్తి



**టీచరమ్మగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూనే.. సేవకీ సై అంటున్నారామె. చిన్నతనంలోనే వివాహం, ఆపై కుటుంబ బాధ్యతలు మీదపడ్డా.. సంకల్పం బలంగా ఉంటే ఇవేమీ ఆడవాళ్లను అడ్డుకోలేవు అని నిరూపించారు నర్సారావుపేటకి చెందిన డాక్టర్ సాంబేలు శాంతిబాయి.. తన మనసులోని మాటను తెలుసుకుందాం..**

మేం ముగ్గురు అక్కాచెల్లెల్లం. అమ్మ ఆరోగ్యం బాగాలేదని మాకు ఆరునెలల వ్యవధిలోనే పెళ్లిళ్లు చేశారు. అలా 18 ఏళ్లకే పెళ్లి.. ఆ తర్వాత ముగ్గురాడపిల్లలు. ఇదేనా జీవితం అని నిరాశ పడుతున్న సమయంలో మావారు నరసింహారావు చదువుకొమ్మని, నచ్చిన పనిచేయడానికి వెనకాడొద్దని ప్రోత్సహించారు. ఆయన పోలీస్. అలా ఆయన ప్రోత్సాహంతోనే.. చదువుకుంటూనే.. టైలరింగ్, ఆత్మరక్షణ విద్యలు, లలిత సంగీతం వంటివన్నీ నేర్చుకున్నా. 2008ఎల్‌పిసెట్‌లో హిందీ భాషలో స్టేట్‌ఫస్ట్ ర్యాంకు సాధించా. ఎంఎ హిందీ, బిఇడి చేశా. 2014లో..హిందీ ఉపాధ్యాయనిగా ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ టీచర్‌ని.

**అలా సేవలోకి అడుగుపెట్టా...** 2005లో రేపల్లెకు వరదలు వచ్చాయి. ఏకధాటిగా కురిసిన వర్షాలకి ఎంతోమంది పస్తులున్నారు. ఇంటెదురుగా ఉన్నావిడకి వండుకోవడానికి కట్టెలు కూడా లేని పరిస్థితి. అలాంటివారి కోసం ఇంట్లోనే వంట చేసి ఆహారం పొట్లాలు, దుప్పట్లు పంచడం మొదలుపెట్టా. అప్పుడే వరల్డ్ వెల్ బీయింగ్ అనే సంస్థను స్థాపించి.. జీవితాంతం సేవచేయాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత నాకు వెల్దుర్తి మండంలోని ఓ మారుమూల గ్రామంలో టీచర్‌గా తొలి పోస్టింగ్ వచ్చింది. అక్కడ పాఠశాలలో కనీస వసతులులేవు. సగం మంది పిల్లలు మధ్యాహ్న భోజనం కూర్చుని చేస్తుంటే తక్కినవాళ్లు నిల్చోవాల్సిన దుస్థితి. ఈ సమస్యల్ని పరిష్కరిచాల్సిందిగా ఎంతమందిని అడిగినా లాభం లేకపోయింది. దాంతో.. నా జీతంతో పాటు. మావారిని సహాయం తీసుకుని నాలుగున్నర లక్షలు పెట్టి అక్కడ సౌకర్యాలు కల్పించా. ఎనిమిదేళ్ల నుంచీ ఒక ఆశ్రమాన్నీ నిర్వహిస్తున్నా. ఆర్థికంగా ఏ అండాలేని 26మంది పిల్లలు ఇక్కడ ఉంటున్నారు.

ఇప్పటివరకూ అద్దె ఇంట్లోనే ఈ ఆశ్రమం నిర్వహించినా, ఇక నుంచైనా సొంత భవనం ఉండాలని నిర్మాణాన్ని మొదలుపెట్టాం. ఇందుకోసం నా బంగారాన్ని తాకట్టు పెట్టాను. నేను, మా వారు.. మా జీతాల్లో 60శాతం ఇలా సేవా కార్యక్రమాల కోసమే వెచ్చిస్తున్నాం. విరాళాలు ఆశించకూడదనుకున్నాం. ఇక ప్రతిచోటా మా బడి పిల్లలతో హిందీ పరీక్షలు రాయిస్తుంటాను. దాని వల్ల పిల్లలకు మరొక భాష మీద పట్టొస్తుంది. సర్టిఫికెట్ వాళ్లకు ఉపయోగపడుతుంది. అందుకే శిక్షణ అందిస్తూ పరీక్ష ఫీజులూ నేనే చెల్లిస్తా. అలా నాలుగువేల మంది పిల్లలతో రాయించా.



**ఆత్మ విశ్వాసం కోసం..** నేను త్రైక్వాండోలో గ్రీన్‌బెల్ట్ సాధించాను. ప్రతి ఆడపిల్లలకూ ఆత్మరక్షణ విద్య అవసరం.. అందుకే నేనే పాఠశాలలో పని చేసినా అక్కడి పిల్లలకి త్రైక్వాండో ఉచితంగా నేర్పిస్తుంటా. నా ముగ్గురు కూతుళ్లు కరాటే, చెస్, చిత్రలేఖనాల్లో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. పోటీల్లో పాల్గొనడానికి ఏ పిల్లలకు ఆసక్తి ఉన్నా.. వాళ్లనీ ప్రోత్సహంతో పంపిస్తుంటాను. మా సంస్థ వార్షికోత్సవానికి ఏటా రక్తదాన కార్యక్రమాలు నిర్వహించి, ఆ రక్తాన్ని తలసేమియా పిల్లలకోసం ప్రభుత్వ ఆసుపత్రులకు అందిస్తున్నాం. బాల్య వివాహాలు ఎన్ని కష్టాలు తెచ్చిపెడతాయో నాకు తెలుసు కాబట్టి.. అవి ఎక్కువగా జరిగే గ్రామీణ మహిళలకు అండగా ఉండేందుకు క్యాండిళ్లు, విస్తరాకుల తయారీ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నా. 300 మంది పైచిలుకు ఈ శిక్షణ అందుకున్నారు. దాని ఆధారంగా వాళ్లంతా ఎంతో కొంత ఉపాధిని పొందుతున్నారు. ఎ.పి. ప్రభుత్వం నుంచి రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందాను. సావిత్రిబాయి ఫూలే నేషనల్ ఫెలోషిప్, తెలుగు సాహితీ పురస్కారం వంటివి ఎన్నో అందుకున్నా. ఎన్ని అవార్డులు వచ్చినా సేవను మించిన సంతృప్తిని లేదని అనుకుంటాను.

# 22వ పాశురం

**అంగణ్ మా ఞ్ఞాలత్త రశర్ అభిమాన బంగమాయ్**
**వన్దు నిన్ పళ్ళికట్టిల్ కీళే**
**శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్**
**కింగిణివాయ్ చ్చెయ్‌త తామరైప్పూప్పోలే**
**శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్ విళియావో తింగళు**
**మాదిత్తియను మెళున్దాఱ్పోల్**
**అంగణిరండుంగొ ణ్డెంగళ్ మేల్ నోక్కుతియేల్**
**ఎంగళ్‌మేల్ శాబమిళన్దేలో రెమ్బావాయ్॥**



## తిరుప్పావై

**ఇరవై రెండవ పాట**

**సర్వము తామని సర్వేషు తామని**
**అవని అంతయు తమ దన్న అహము చేత**
**విర్రవీగెడు రాజాధిరాజులంత వచ్చిదూరిరి**
**సర్వలోకైకనాథ నీపాదపీటకిందఅల్లనల్లన**
**శశిసూర్యులవతరించినయట్లు**
**మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి**
**చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ**
**జలకమాడాలి మనమంత జగన్నాథ**
**జన్మజన్మాల మా పాపమంతరించ**
**మేమునోచిన మానోము పంటపండ.**

**భావం:** సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖ మువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్ల మెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము. సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగిపోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు ! **ఫలం:** అహంకారం నశిస్తుంది. ❑


# ఆకట్టుకునే చిట్టి ముత్యాల చోకర్





ఎన్ని నగలున్నా.. కొత్తదనం కోసం వెతికే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివారి మనసును ఇట్టే ఆకట్టుకోగలవు ఈ చిట్టిముత్యాలు. అందుకే వీటి విషయంలో కొత్త ప్రయోగాలకు తయారీదారులూ వెనకాడరు. మీనాకారీ పనితనం, కుందన్లు, అన్‌కట్ డైమండ్లతో జతకట్టి అందంగా ముస్తాబయిన ఈ ముత్యాల చోకర్లు.. ఆధునిక, సంప్రదాయ వస్త్రాలతో ఇట్టే జత కట్టేస్తున్నాయి. మీ మనసూ దోచేశాయా మరి.






# హాయిగా నిద్రపోండి..

మీరు కెరియర్‌లో ముందుకెళ్లాను కుంటున్నారా? అయితే.. చక్కగా కంటినిండా నిద్రపోండి. ఇదేం పరిష్కారం అనుకుంటున్నారా? ఇది నిజమే అంటోంది వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ అధ్యయనం. మహిళలు కంటినిండా నిద్రపోతే చక్కని నిర్ణయాలు తీసుకోగలుగుతారు. ఇది వాళ్లని కెరియర్‌లో దూసుకెళ్లేలా చేస్తుందని అంటున్నారు ఈ అధ్యయనాన్ని నిర్వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లీషెపర్డ్. అలాగని ఈ సూత్రం మగవాళ్లకూ పనిచేస్తుందనుకుంటే తప్పులో అసిస్టెంట్ ప్రొఫెసర్ లీషెపర్డ్. అలాగని ఈ సూత్రం మగవాళ్లకూ పనిచేస్తుందనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఇది ఆడవాళ్లకు మాత్రమే వర్తిస్తుందట. ఎందుకంటే.. ఒక విషయాన్ని మగవాళ్లు తేలిగ్గా తీసుకుంటే, అదే విషయాన్ని ఆడ వాళ్లు మనసుకు పట్టించుకుంటారట. అలాగే కుటుంబం బాధ్యతలు, పని ఒత్తిడి, ఆఫీసులో జరిగిన చిన్న చిన్న విషయాలు వంటివన్నీ వాళ్లని గాఢ నిద్రకు దూరం చేస్తాయట. అందుకే అవసరం లేని విషయాలని పక్కన పెట్టేసి హాయిగా నిద్రపోండి అవసరమైతే మెడిటేషన్ చేయండి. ఇది తక్కువ సమయంలో ఎక్కువ సమయం పడుకున్న ఫలితాన్నిస్తుందని చెబుతోంది ఈ అధ్యయనం. ❑



# బొద్దుగా ఉంటే.. బుర్రకు సమస్య

**పిల్లలు ముద్దుగా బొద్దుగా ఉంటే చూడటానికి బాగుంటుంది? నిజానికి అలా ఉంటేనే ఆరోగ్యమని చాలామంది తల్లులు భావిస్తుంటారు. కానీ పిల్లల్లోనూ ఊబకాయం ఉంటుంది. అది వాళ్లని శారీరకంగానే కాదు. మానసికంగానూ దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు.**

యేల్ విశ్వవిద్యాయలం తాజా అధ్యయనం ప్రకారం బాగా బరువున్న పిల్లల్లో మెదడు ఆకృతి భిన్నంగా ఉంటోంది. దానిపై పొర కూడా పలుచగా తయారవుతోంది. ఇవి మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. ఆలోచనా విధానంలో లోపాలు, భావోద్వేగాలపై పట్టులేకపోవడం వంటి ఎన్నో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయట. 9,10 ఏళ్ల వయసున్న పిల్లలు 12 వేలమమందిపై చేసిన అధ్యయనంలో ఈ విషయాలను కనుగొన్నారు. అంతకు మించిన వయసు ఉన్నవారిపై చేసిన పరిశోధనలోనూ ఇవే ఫలితాలు కనిపించాయి. కాబట్టి.. పిల్లల బరువు విషయంలో చిన్నతనం నుంచే జాగ్రత్త తప్పనిసరని హెచ్చరిస్తున్నారు.



- తాజా కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలకు ఆహారంలో ప్రాధాన్యమివ్వండి. తక్కువ కొవ్వున్న పాలు, పెరుగు, చీజ్, వంటివీ మంచిదే! చిరుదాన్యాలు, గుడ్లు, చేప వంటివీ తరచూ ఇవ్వొచ్చు. చక్కెర, తీపి పదార్థాలకు దూరంగా ఉంచాలి.
- కార్బొనేటెడ్ పానీయాలు, జంక్‌ఫుడ్, ఉప్పు అధికంగా ఉండే చిరుతిళ్ల దరిచేరనీయొద్దు. పిల్లలను వీటికి దూరంగా ఉంచడం కాస్త కష్టమైన పనే! కాబట్టి, వాటికి వారానికొక్కసారే అనో, ఏదైనప్రత్యేక సందర్భంలోనే అని పరిధులు విధించండి.
- రోజూ కనీసం ఓ గంట ఆటలు ఆడేలా, వ్యాయామం చేసేలా చూడండి. దాంతో ఎముకలు దృఢంగా అవడమే కాదు. మెదడూ చురుగ్గా మారుతుంది. చదువుతోపాటు పజిల్స్, సృజనాత్మకతకు వీలుండే అంశాలకు ప్రాధాన్యమిస్తే మేలు. ఫోన్,టివి సమయాన్ని గంటకు మించనీయొద్దు. ఇదీ మెదడుపై ప్రభావం చూపేదే.
- మనకంటే పిల్లలకు ఎక్కువ నిద్ర అవసరం. కనీసం 8-9 గంటల నిద్ర కచ్చితంగా ఉండేలా చూసుకోండి. అప్పుడే ఆరోగ్యంగా ఎదుగుతారు. ❑

## ఆరోగ్య భాగ్యం

# మంకీపాక్స్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇది **అరుదుగా** కన్పించే వ్యాధి చూడడానికి సాల్స్‌పాక్స్ (పెద్దమ్మవారు) లాగా ఉంటుంది. కాని వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. (మైల్డ్ రకం). దీన్నే ఇన్ఫెక్షువస్ వైరల్ జునోటిక్ డిసీజ్ అంటారు. ఇది ఆర్థోపాక్స్ వైరస్ తరగతికి చెందిన మంకీపాక్స్ వైరస్ వల్ల వస్తుంది. ఇది జంతువుల నుండి మనుష్యులకొస్తుంది. ఇది ఆఫ్రికాలో వర్షం ఎక్కువగా పడే అటవీ ప్రాంతంలో, ట్రోపికల్ ఏరియాలో ఎక్కువగా వస్తుంది. మొదట దీన్ని డెన్మార్క్‌లోని కొన్ని జాతుల కోతుల్లో 1958లో గుర్తించారు. మొదట మనుషుల్లో 1970లో గుర్తించారు. 11 ఆఫ్రికన్ దేశాల్లో దీన్ని గుర్తించడం జరిగింది.

ఇది రెండు రకాలుగా కన్పిస్తుంది.
1. సెంట్రల్ ఆఫ్రికాలో కన్పించే డిఎన్ఎ రకం.
2. పశ్చిమ ఆఫ్రికాలో తక్కువగా కన్పిస్తుంది. అరుదుగా ఇతర దేశాల్లో యుఎస్‌లో కన్పిస్తుంది. వ్యాధిగ్రస్తమైన జంతువుల్ని ఘనా నుండి టెక్సాస్‌కి ఎగుమతి చేసేటప్పుడు 2003 వసంతకాలంలో యుఎస్‌లో కన్పించింది. 2022లో యురోప్ అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో యుఎస్‌లోని కొన్ని ఎండమిక్ ఏరియాలో వ్యాపించింది.

**వ్యాప్తి :** డైరెక్ట్ కాంటాక్ట్ ద్వారా, రక్తం, దగ్గడం వల్ల, స్రావాలవల్ల, పొక్కుల వల్ల, దుస్తులు, తాకడం వల్ల, గాలిద్వారా, కోతులు, పిల్లులు, ఎలుకలు, కుక్కలు, ఉడతల ద్వారా, శ్వాసద్వారా, శ్వాసకోశ్వాలు, కళ్ళు, నోరులోని జిగురుపొరల ద్వారా, గాయాలు, గాట్లు ద్వారా, ఎంగిలి ద్వారా, అల్సర్స్ ద్వారా, శృంగారం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఇన్ఫెక్షన్ సోకినా 5-12 రోజులకి వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి.

**వ్యాధి లక్షణాలు:** ఇది మూడు రకాలుగా కన్పిస్తుంది. 1.రాష్ రావడానికి ముందే ఫ్లూ జ్వరం లక్షణాలు కన్పించడం.
2. కొందరిలో రాష్ వచ్చిన తర్వాతనే ఇతర లక్షణాలు కన్పించడం.
3. కొందరిలో రాష్ మాత్రమే కన్పించడం ఉంటుంది. చలి, వణుకు, జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు, వళ్ళు నొప్పులు, నిస్సత్తువ, పొక్కులు మొదట మొటిమలు లాగా ఉండి. నీటి పొక్కులు ఏర్పడి చీము పట్టి దురదలుంటాయి. మొదట జననేంద్రియాలు, ముఖం పై 95%, అరిచేతులు, అరికాళ్లపై 75% ఆసనం, కాళ్ళు, ఛాతీ, నోరు కళ్ళు, 20%పై పొక్కులు ఎక్కువగా కన్పిస్తాయి. తర్వాత జెనిటల్, నోటిలో అల్సర్ ఏర్పడతాయి. కండ్లకలక, తుమ్ములు,



దగ్గు, కండ్లకలక, వికారం, వాంతులు, లింఫ్ గ్రంధుల వాపు డీ హైడ్రేషన్, ఆకలి లేకపోవడం వంటి లక్షణా లుంటాయి. ఇది ఎక్కువగా విదేశీ ప్రయాణీకుల్లో, పిల్లల్లో, పురుషుల్లో కన్పిస్తుంది. ❑

## చెలి చిట్కా

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్న ప్పుడు పెరు గన్నంతో పాటు తినచ్చు.



25 చుక్కలు
25 వరుసలు
సరిచుక్కలు



టి.యమ్. దమయంతి
సనత్‌నగర్

16 చుక్కలు 4 వరుసలు
4 వరకు
సరిచుక్కలు





గుడిపాటి నాగలలిత
విజయవాడ

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# మూడో టి20పైనే ఫోకస్



## నేడు రాజ్‌కోట్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక చివరి మ్యాచ్

**రాజ్‌కోట్:** శ్రీలంకతో మూడు టి20ల సిరీస్‌లో తొలి ఓటమి అందుకున్న టీమిండియా మూడో టీ20 పోరుకు సిద్ధం అయింది. శనివారం రాజ్‌కోట్ వేదికగా జరిగే సిరీస్ డిసైడర్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. పేలవమైన బౌలింగ్‌తో గెలిచే రెండో టి20లో ఓటమి చవిచూసిన భారత్ తప్పులు సవరించుకుంటున్నది. మ్యాచ్‌లో గెలిచిన టీమ్‌కే సిరీస్ వరించనున్న నేపథ్యంలో రెండుజట్లు విజయమే లక్ష్యంగా పోటీపడుతున్నాయి. రాజ్‌కోట్ పిచ్‌పై అదృష్టం పరీక్షించుకోనున్నాయి. రెండో టి20లో బౌలర్ల వైఫల్యం నేపథ్యంలో భారత జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. అనారోగ్యంతో తొలి టి20కి దూరం అయిన అర్ష్‌దీప్‌సింగ్ రెండో టి20లో బరిలోకి వచ్చినా ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఓవర్లు మాత్రమేచేసి ఐదు నోబాల్స్ వేసాడు. ఈ నోబాల్స్ భారత్ ఓట మిని శాసించాయి. వీటిలో హ్యాట్రిక్ నోబాల్స్ కూడా ఉన్నాయి. అందువల్లనే మూడో టి20లో అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్‌సింగ్ ప్రదర్శనపై హార్దిక్ పాండ్య పరోక్షంగా అసంతృప్తి వ్యక్తంచేసాడు. బేసిక్ తప్పులతో మూల్యం చెల్లించామని హార్దిక్ అసహనం వ్యక్తంచేసాడు. ఇపుడు ఆతడి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. బ్యాటింగ్ డెప్త్‌కోసమే కుల్దీప్‌ను కాదని సుందర్‌ను ఆడించే అవకాశం ఉంది. పేసర్‌కావాలనుకుంటే యువప్లేయర్ ముఖేష్‌కుమార్ అరంగేట్రంచేస్తాడు. లేనిపక్షంలో హర్షల్‌పటేల్‌ను మళ్లీ జట్టులోకి కూడా తీసుకోవచ్చు. అర్ష్‌దీప్‌సింగ్‌కు అండగా నిలిచి మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం ఆతడే జట్టులో ఉంటాడు.

రెండు టి20ల్లో విఫలం అయిన శుభ్‌మన్‌గిల్‌పై వేటుపడే అవకాశం ఉంది. తొలిమ్యాచ్‌తోనే టి20 ఫార్మాట్‌లోకి అరంగేట్రంచేసిన శుభ్‌మన్ ఏడు పరుగులతో వెనుదిరగ్గా రెండో టి20ల్లోను ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. గిల్‌స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకునే ఛాన్స్ లేకోలేదు. దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటిన గైక్వాడ్‌కు తొలి ప్రాధాన్యం ఇస్తారని అంచనా. హార్దిక్‌మాత్రం శుభ్‌మన్‌కు ఛాన్స్ ఇచ్చాడు. చివరి టి20లో రుతురాజ్‌ను తప్పక ఆడించాల్సి ఉంది. ఇషాన్ కిషన్‌తో కలిసి ఓపెనర్‌గా వస్తాడు. ఇక రాహుల్ త్రిపాఠికూడా రెండో టి20లో నిరాశపరిచాడు. ఆతర్వాత సూర్యకుమార్‌యాదవ్, హార్దిక్‌పాండ్యాలు బరిలోకి వస్తారు. దీపక్ హుడా ఆరోస్థానంలో ఉంటే అక్షర్‌పటేల్ ఏడోస్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. సిరీస్‌లో అక్షర్‌పటేల్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. పేసర్లు ఉమ్రాన్ మాలిక్, శివంమావి స్థానాలకు ఢోకాలేదు.

రెండో టి20లో పర్వాలేదనిపించిన యుజ్వేంద్ర చాహల్‌కూడా కొనసాగుతాడు. ఇక మూడో టి20కి అంచనా తుదిజట్టు ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌దిల్/రుతురాజ్‌గైక్వాడ్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్‌పాండ్యా, దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్/ హర్షల్‌పటేల్;/ ముఖేష్‌కుమార్/వాషింగ్టన్‌సుందర్; ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని గన్ షాట్ అంచనాలు వినవస్తున్నాయి.




## పాకిస్తాన్ వర్సస్ న్యూజిలాండ్

### డ్రాతో ముగిసిన రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్

**కరాచి:** పాకిస్థాన్ న్యూజిలాండ్‌లమధ్య చివరినిమిషం వరకూ ఉత్కంఠభరితంగాజరిగిన రెండో టెస్టుడ్రాగా ముగిసింది. రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కూడా డ్రాగానే ముగిసింది. ఇక చివరిరోజు ఆటలో పాక్ విజయానికి 15 పరుగులు అవసరం కాగా అదేవిధంగా న్యూజిలాండ్ గెలుపునకు ఒక్క వికెట్‌దూరంలో ఉన్న సమయంలో వెలుతురులేమి కారణంగా ఆటను అంపైర్లు నిలిపివేసారు. దీనితో ఇరుజట్లు డ్రాతో సరిపెట్టుకున్నాయి. 319 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ తొమ్మిది వికెట్లుతో 304 పరుగులుసాధించింది. అయితే పాక్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ అద్భుతమైన సెంచరీతో తమ జట్టును ఓటమినుంచి కాపాడాడు. రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 118 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 78 పరుగులుచేసిన సంగతి తెలిసిందే. తొలుత బ్యాటింగ్‌చేసిన మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్‌జట్టు 449 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం పాకిస్థాన్‌కూడా తమ ఒలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులుచేసి ఆలౌట్ అయింది. తొలిఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ అదనంగా మరో 277 పరుగులుచేసి పాకిస్థాన్‌ముందు 319 పరుగుల లక్ష్యం ఉంచింది. ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన సర్ఫరాజ్‌కు అవార్డు లభించింది..ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కూడ సర్ఫరాజ్‌నే వరించింది.


## పంత్‌ను వెంటాడుతున్న ఊర్వశి



**ముంబయి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్ ప్రస్తుతం ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నుదిటికి ప్లాస్టిక్ సర్జరీ జరిగింది. కుడికాలి లిగ్మెంట్‌కు కూడా శస్త్రచికిత్స చేసే ఛాన్స్ ఉంది. ఎప్పటికప్పుడు బిసిసిఐ వైద్యబృందం పర్యవేక్షిస్తోంది. టీమిండియా యువ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు ఇంతజరిగినా కూడా ఆతడిని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా వదలడంలేదు. మరోసారి నెట్టింట్లో హాట్ టాపిక్‌గా మారింది. పంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి సంబంధించిన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీస్‌లో పోస్టుచేసింది. తాను ముంబయిలోనే ఉన్నానని, లొకేషన్ పిన్‌పెట్టి ఎలాంటి క్యాప్షన్ ఇవ్వకుండాస్టోరీస్‌లో పెట్టడం గమనార్హం.

దీనితో నెటిజన్లు మరోసారి కామెంట్లు కురిపించారు. ఇలాంటి మహిళను ఎప్పుడూ చూడలేదని ఆమెదృష్టి అంతా రిషబ్‌పంత్ పేరును వాడుకోవడమేనని కొందరు, ఫేమ్‌కోసం ఇలాంటి చెత్తట్రిక్స్ ప్లేయచేయొద్దని, ఇదేమీ వినోదం కాదని మానసికంగా పంత్‌ను చిత్రవధచేయడమేనని కొందరు పోస్టులు పెట్టారు. పంత్‌కు ప్రమాదంజరిగినరోజే ప్రఖ్యాత ఫుట్‌బాల్ ఆటగాడు పీలే మృతిచెందాడు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌కూడా అదేరోజు కన్నుమూసారు. ఈక్రమంలో ఊర్వశిపెట్టిన ట్వీట్ అప్పట్లో వైరల్ అయింది. మీరు మీకుటుంబం క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా అని ఎవరినీ ట్యాగ్ చేయలేదు. దీనితో ఎవరిని ఉద్దేశించి అలా మెసేజ్‌పెట్టిందో ఎవ్వరికీ అర్థం కాకపోవడంతో ఎవరికితోచిన విదంగా వారు ట్వీట్లు వెల్లువెత్తించారు.

## ఇన్‌స్టారీల్స్‌తో వార్నర్ సినిమా ఎంట్రీ?



**ముంబయి:** ఆస్ట్రేలియా స్టార్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్ సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడా అంటే కావచ్చన్న ట్వీట్లే ఎక్కువ వస్తున్నాయి. భారత్ ఫాన్స్ వార్నర్‌ను ఇష్టంగా డేవిడ్‌భాయ్ అని పిలుస్తారు. ఆటతోనే కాకుండా ఇన్‌స్టా రీల్స్‌తో ఫ్యాన్స్‌కు మరింత చేరువయ్యాడు. అల్లు అర్జున్, మహేశ్ బాబు పాటలు, విడియోలకు వార్నర్ స్వాప్ విడియోలు అభిమానులను అలరించాయి. బుట్టబొమ్మసాంగ్‌కు వార్నర్ స్టెప్పులు ఎవ్వరూ మరిచిపోరు. ఈమధ్యనే నీయవ్వ తగ్గేదేలే అంటున్న పుష్పరాజ్ డైలాగ్‌తో కూడా వార్నర్ రీల్ చేసాడు. అయితే వార్నర్ 2021 తర్వాత సన్‌రైజర్స్ రిలీజ్‌చేయడం ఫాన్స్‌కు నచ్చలేదు. 2022 సీజన్‌కుముందు మెగావేలంలో డేవిడ్‌భాయ్‌ను ఢిల్లీకేపిటల్స్ కొనుగోలుచేసింది. 2023సీజన్‌కు రిషబ్‌పంత్ దూరం అవుతుండటంతో వార్నర్ కెప్టెన్‌గా నియమించాలని చూస్తోంది. ఏడాది తర్వాత టెస్టులనుంచి రిటైర్ అయ్యే యోచనలో ఉన్నాడు. 12 నెలల క్రికెట్ ఆడాకా రిటైర్మెంట్‌పై నిర్ణయానికి వస్తానని వార్నర్ సిగ్నల్స్ ఇచ్చాడు. 12 నెలలపాటు పార్ట్‌టైమ్ వ్యాఖ్యాతగా కొనసాగే యోచనలో ఉన్నట్లు ఒక క్రికెట్‌నిపుణుడు కూడా ట్వీట్ చేసాడు. వార్నర్ డ్యాన్స్‌లపై స్పందించిన నెట్‌ఫికల్స్ ఇండియా వార్నర్ రిటైర్ అయితే తెలుగు సినిమాల్లో నటించడం ఆతనికి సెట్ అవుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన వార్నర్ లాఫింగ్ ఎమోజీలతో బదులిచ్చాడు. నెటిజన్లుకూడా ఫన్నీగా స్పందించారు. డేవిడ్‌భాయ్ తగ్గేదేలే అని ఓనెటిజన్ పోస్టుచేసాడు. వార్నర్‌ను ఎంతోమంది ఇష్టపడతారని, తెలుగు బిగ్‌స్టార్లతోకలిసి స్క్రీన్‌పై చూడాలని భావిస్తున్నట్లు కొందరు పోస్టులు చేసారు. పుష్ప2లో డేవిడ్‌కు గెస్ట్‌రోల్ ఇవ్వాల్సిందేనని ట్వీట్‌చేసారు.

## కపిల్ వరల్డ్‌కప్‌తో క్రికెట్‌కు క్రేజ్

### మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్



**న్యూఢిల్లీ:** టీమిండియా దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్‌దేవ్ పుట్టినరోజు నేడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్‌గా కపిల్‌పేరు గుర్తుండిపోతుంది. కపిల్‌దేవ్ నేతృత్వంలో 1983 ప్రంచకప్‌లో అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ అంచనాలు తల్లకిందులు చేసి ఫైనల్‌కు చేరింది. అత్యంత బలమైన వెస్టిండీస్‌ను ఓడించి కప్‌ను సొంతంచేసుకుంది. 1959 జనవరి 6న చండీఘడ్‌లో జన్మించిన కపిల్‌దేవ్ 1978 అక్టోబరు ఒకటిన పాక్‌తో టెస్టుద్వారా ప్రపంచక్రికెట్‌లోకి వచ్చాడు. 131 టెస్టులు ఆడి 434 వికెట్లుతీసిన కపిల్ 5248 పరుగులుచేసాడు. క్రికెట్‌క్రేజ్ పెరిగేందుకు కపిల్‌కృషి కీలకం. 1983లో కపిల్ జట్టు కప్‌గెలవడం ఎంతోమందికి స్ఫూర్తి నిచ్చిందని, వారిలో తాను కూడా ఒకడినని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు. పదేళ్లకుర్రాడు 1983లో కపిల్‌దేవ్ ప్రపంచకప్‌ను ముద్దాడటాన్ని చూసాడు. మరో కప్ గెలవాలని కలలు కన్నాడు. ఆకుర్రాణ్ణి నేనే. హ్యాపీ బర్త్‌డే కపిల్ అన్న. మీరు ఇలాగే కోట్లాదిమందికి స్ఫూర్తినివ్వాలని అని సచిన్ ట్వీట్‌చేసాడు. కపిల్‌దేవ్ స్ఫూర్తితో క్రికెట్‌లోకి ప్రవేశించిన సచిన్ టెండూల్కర్ ఆటకు ఎనలేని క్రేజ్ తెచ్చాడు. ఇండియాలోక్రికెట్‌ను ఒక మతంలా మార్చేసాడు సెంచరీల సెంచరీ నమోదుచేసిన సచిన్ 2011లో సొంతగడ్డమీద జరిగిన ప్రపంచకప్ గెలిచి తన కల నెరవేర్చుకున్నాడు.

## వొడాఫోన్ ఐడియాకు నిధుల కష్టాలు

**ముంబై, జనవరి 6:** వొడాఫోన్ ఐడియా కష్టాలు మరింత పెరిగిపోయాయి. తక్షణం తనకు రూ.7వేల కోట్ల నిధులు సమకూర్చాలంటూ ఎస్‌బిఐ, పిఎన్‌బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ తదితర బ్యాంకులను వొడాఫోన్ ఐడియా కోరింది. ఈ సాయం వ్యాపార కార్యకలాపాల కోసం కాదు. ఇండస్ టవర్స్‌కు బకాయిలు చెల్లించేందుకు అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. 'నిజమే, వొడాఫోన్ ఐడియా నిధుల కోసం మమ్మల్ని సంప్రదించింది. మేము ఎటువంటి హామీ ఇవ్వలేదు' అని ఓ బ్యాంకుకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వం వాటా తీసుకునే విషయంలో స్పష్టత కావాలని బ్యాంకులు కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా అన్ని రకాల రుణాలు కలిసి రూ.2.2 లక్షల కోట్లకు చేరాయి. సంస్థవద్ద కేవలం రూ.190 కోట్ల నిధులే మిగిలి ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియా రూ.9,600 కోట్ల రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. నిజానికి వొడాఫోన్ ఐడియా సంస్థకు ఇప్పుడు కాగితాలపై ఎలాంటి విలువ లేదు. అంటే నెత్తిన రూపాయి పెట్టినా అర్థ రూపాయికి కూడా ఎవరూ కొనరు. ఎందుకంటే ఈ సంస్థ నెట్ వర్త్ మైనస్ 76వేల కోట్లకు చేరింది. నెగెటివ్ నెట్‌వర్త్ ఉన్న కంపెనీలకు బ్యాంకులు సహజంగా రుణాలు ఇవ్వరు. రుణం పుట్టకపోతే వొడాఫోన్ ఐడియా మూతబడక తప్పని పరిస్థితి. మరోవైపు రెండు రోజుల క్రితమే వొడాఫోన్ ఐడియా చైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. దీనిపై మంత్రిని మీడియా ప్రశ్నించగా, ప్రభుత్వం వొడాఫోన్ ఐడియా నుంచి రావాల్సిన బకాయిలను ఈక్విటీగా మార్చుకోవడం ముఖ్యం కాదని, వొడాఫోన్ ఐడియాలోకి నిధులు తీసుకురావడం ప్రధాన అంశంగా చెప్పారు. సంస్థలోకి ప్రమోటర్లు అయిన కుమార మంగళరం బిర్లాతోపాటు, వొడాఫోన్ తాజా నిధులను పంప్ చేస్తే, అప్పుడు తన బకాయిలను ఈక్విటీ కింద మార్చుకుంటాననే సంకేతాన్ని ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో వచ్చే యేడాది పాటు వొడాఫోన్ ఐడియాకు జీవన్మరణ సమస్యే కానుంది.



## చైనాలో 40% తక్కువ ధరకే టెస్లా కార్లు

**బీజింగ్, జనవరి 6:** ప్రపంచంలో అతిపెద్ద విద్యుత్ వాహన విపణిగా ఉన్న చైనాలో టెస్లా తమ కార్ల ధరలను తగ్గించింది. మోడల్ 3, మోడల్ వై కార్ల ధరలను మరో సారి తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది.



అలాగే ప్రీమియం విభాగంలో పట్టు పెంచుకునేందుకు కొత్తగా మోడల్ ఎస్ సెడాన్, మోడల్ ఎక్స్‌ను ప్రవేశ పెట్టింది. మోడల్ వై ఎస్‌యువి ధర 2,88,900 యూవాన్ల నుంచి 2,59,900 యూవాన్లకు టెస్లా తగ్గించింది. ఈ కారును టెస్లా తొలుత 65,900 డాలర్లతో మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దాంతో పోలిస్తే ధర ప్రస్తుతం 43 శాతం తగ్గింది. మరోవైపు తాజా తగ్గింపుతో మోడల్ 3 ధర మొత్తంగా 30 శాతం దిగొచ్చి 2,29,900 యూవాన్లకు చేరింది. చైనాలో ఈవీ రంగంలో పోటీ పెరుగుతోంది. దాన్ని తట్టుకొని మాస్, ప్రీమియం సెగ్మెంట్లలో పట్టు నిలబెట్టుకోవడం కోసమే టెస్లాధరల తగ్గింపు వ్యూహాన్ని అమలు చేస్తోంది. ప్రముఖ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ మద్దతు ఉన్న బివైడి కంపెనీతో పాటు ఎక్స్‌పెంగ్, నియో, పోర్షే ఏజీ, మెర్సిడెస్ బెంజ్ నుంచి టెస్లాకు గట్టిపోటీ ఎదురవుతోంది. తాజాగా ప్రవేశపెట్టిన మోడల్ ఎస్‌లో ఇంటీరియర్‌ను కొత్తగా తీర్చిదిద్దినట్లు టెస్లా తెలిపింది. దీనిధర చైనాలో 7,89,900 యువాన్లుగా పేర్కొంది. మరోవైపు కేవలం 2.1 సెకన్లలోనే 100 కిలోమీటర్లు/గంటకు వేగాన్ని అందుకోగల ప్లెయిడ్ వెర్షన్ ధరను 1.01 మిలియన్ యువాన్లుగా నిర్ణయించింది. అలాగే మోడల్ ఎక్స్ ఎస్‌యువి ధర 8,89,900 యువాన్లుగా, ప్లెయిడ్ వెర్షన్ ధర 1.04 మిలియన్ యువాన్లుగా పేర్కొంది. చైనాలో మూడు లక్షల యువాన్ల పరిధిలో ఉన్న టెస్లా కార్లకు మంచి ఆదరణ ఉంది. షాంఘైలో ఉన్న తయారీకేంద్రం నుంచి టెస్లా యేటా 4,50,000 కార్లను ఉత్పత్తి చేస్తోంది. 2021 జనవరి నుంచి 'మోడల్ వై'లను కూడా ఇక్కడినుంచే ఎగుమతి చేస్తోంది. 2022లో షాంఘైతయారీకేంద్రం నుంచి టెస్లా 7,10,000 వాహనాలను ఎగుమతి చేసింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా టెస్లా విక్రయాల్లో 54 శాతానికి సమానం. డిసెంబరులో మాత్రం సరఫరా తగ్గింది. గిరాకీ తగ్గడం, పరికరాలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఉత్పత్తిని నిలిపి వేయడమే ఇందుకు కారణం.

## 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల డేటా లీక్

**వాషింగ్టన్, జనవరి 6:** మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ నుంచి పెద్ద ఎత్తున యూజర్ల డేటా లీక్ అవ్వడం కలకలం సృష్టిస్తోంది. సుమారు 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు అపహరించినట్లు ఇజ్రాయెల్‌కు చెందిన సైబర్ ఇంటెలిజెన్స్ కంపెనీ హడ్సన్ రాక్ తెలిపింది. ఈ డేటాను ఆన్‌లైన్ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచినట్లు వెల్లడించింది. 23.5 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత రికార్డులు, ఇ-మెయిల్ ఐడీలకు సంబంధించిన డేటా లీక్ అయింది. దీంతో ఆ ఖాతాలపై భారీ ఎత్తున హ్యాకింగ్, ఫిషింగ్, డాక్సింగ్ జరిగే ప్రమాదముంది అని హడ్సన్ రాక్ సహ వ్యవస్థాపకు డు అలన్ గాల్ లింక్డ్ఇన్‌లో రాసుకొచ్చారు. సుమారు రెండు వారాల క్రితమే ఈ హ్యాకింగ్ ను గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ట్విట్టర్ నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ట్విట్టర్ ఎలాంటి చర్యలు చేపట్టిందన్న దానిపై కూడా స్పష్టత లేదు. ఈ లీక్ ఎవరు చేశారన్నది ఇంకా తెలియలేదు. అయితే 2021 చివర్లోనే ఈ హ్యాకింగ్‌జరిగినట్లు సైబర్ నిపుణులు భావిస్తున్నారు. ట్విట్టర్ ఎపిఐలో లోపం ద్వారా యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్ అపహరించాడని హడ్సన్ రాక్ తెలిపింది. లీకైన డేటాలో యూజర్ల ఇ-మెయిల్, పేరు, యూజర్ నేమ్, ఫాలోవర్ల వివరాలున్నట్లు తెలుస్తోంది. జర్నలిస్టులు, ప్రముఖుల ఖాతాల వివరాలు కూడా హ్యాకర్ల చేతికి వెళ్లినట్లు సమాచారం. ట్విట్టర్‌లో పెద్దఎత్తున డేటా లీక్ అయినట్లు ఇటీవల వార్తలు రాగా, 40 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించి ఉంటారని కథనాలు వెలువడ్డాయి. అయితే తాజాగా ఆ సంఖ్యను 23.5 కోట్లుగా పేర్కొంటూ హడ్సన్ రాక్ తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన ఆధారాలను కూడా బయటపెట్టింది. కాగా ఈడేటా లీక్‌పై యుఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్, ఐర్లాండ్‌లోని డేటా ప్రొటెక్షన్ కమిషన్ దర్యాప్తుచేస్తున్నట్లు సమాచారం.



## రీ కెవైసిపై బ్యాంకు కస్టమర్లకు ఊరట

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకు ఖాతాదారులకు ఆర్‌బిఐ ఇచ్చిన అప్‌డేట్‌తో దేశంలోని బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న వినియోగదారులకు ప్రయోజనం కలుగనుంది. బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ కస్టమర్ల కెవైసిని అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని రీ కెవైసి అని పిలుస్తారు. అయితే దీనిని పూర్తి చేయడానికి గతంలో వ్యక్తిగతంగా కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లాల్సి ఉండేది. అయితే తాజా మార్గదర్శకాల ప్రకారం నాన్-ఫేస్ టూ ఫేస్ ఛానెల్‌ల ద్వారా కస్టమర్లు స్వీయ-డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. రీకెవైసి ప్రక్రియను పూర్తిచేసేందుకు ఎవరైనా కస్టమర్ నేరుగా బ్యాంకు శాఖకు వెళ్లకుండా రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, సదరు బ్యాంకు ఎటిఎంలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి మార్గాలను వినియోగించుకోవచ్చు. ఇది కస్టమర్లకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆర్‌బిఐ నుంచి విడుదలైన ఒక పత్రికా ప్రకటన తెలిపింది. దీంతో కస్టమర్లు తిరిగి కెవైసి ప్రక్రియ కోసం బ్యాంకు బ్రాంచ్‌లను సందర్శించాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఇది వారికి పెద్ద ఉపశమనాన్ని అందిస్తుంది. ఎవరైనా బ్యాంకు కస్టమర్ తన చిరునామాను మార్చుకోవాల్సి వస్తే, పైన తెలిపిన ఏ మార్గంలోనైనా ఆ వివరాలను బ్యాంకు వద్ద అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత రెండు నెలల్లోగా డిక్లేర్ అడ్రస్‌ని బ్యాంకు వెరిఫికేషన్ చేస్తుంది.





బ్యాంకులు తమ కస్టమర్ల డేటాను అప్‌డేటెడ్‌గా ఉంచుకునేందుకు కెవైసి ప్రక్రియను చేపట్టాలని రిజర్వ్ బ్యాంకు గతంలో దేశంలోని అన్ని బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీని కోసం చెల్లుబాటయ్యే పత్రాలను కస్టమర్లు బ్యాంకులకు ఇవ్వాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, ఎన్‌ఆర్‌ఇజిఎ ద్వారా జారీచేయబడిన జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిస్టర్ ద్వారా జారీచేయబడిన లేఖను బ్యాంకులు కస్టమర్ల నుంచి అంగీకరిస్తాయి. రీ కెవైసిని వీడియో ఆధారిత కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ ద్వారా రిమోట్‌గా చేయవచ్చని ఆర్‌బిఐ తెలిపింది.

## దక్షిణాసియా వాణిజ్యం పై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 6:** ద్వైపాక్షిక వాణిజ్యానికి రూపాయితో చెల్లింపుల అంశంపై దక్షిణాసియా దేశాలతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. అలాగే ఆర్‌బిఐ తీసుకొచ్చిన డిజిటల్ కరెన్సీ విషయంలోనూ ఆచితూచి అడుగులు వేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సదస్సులో ఆయనిక్కడ మాట్లాడారు. దక్షిణాసియాలో ప్రాంతీయ వాణిజ్యం కారణంగా వృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయని శక్తికాంత దాస్ చెప్పారు. ఉమ్మడి లక్ష్యాలు, సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర బ్యాంకుల స్థాయిలో పరస్పర సహకారం అందించుకుంటున్నట్లు తెలిపారు. రూపాయి ద్వారా చెల్లింపులు సిబిడిసి విషయంలో ఇప్పటికే ఆర్‌బిఐ ముందు కెళ్లిందని, ఈ విషయంలో భవిష్యత్‌లో సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొవిడ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పరపతి విధాన నిర్ణయాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సవాళ్లను దక్షిణాసియా దేశాలకు ఎదుర్కొంటున్నాయని శక్తికాంత దాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, పరపతి విధాన నిర్ణయాలు, సరఫరా అవరోధాలను అధిగమించడం, వాణిజ్య విధానం, పాలనాపరమైన చర్యలతో వీటిని ఎదుర్కోవాల్సి ఉందని చెప్పారు. కమోడిటీ ధరలు తగ్గడం, సరఫరా అవరోధాలు అధిగమించడం వంటివి ద్రవ్యోల్బణం తగ్గడానికి ఉపయోగపడనున్నాయని అన్నారు.

## ఒకరోజు లేటయినా ఓకే..

### డెలివరీ ఛార్జీలకు నో..

**ముంబై, జనవరి 6:** ఆన్‌లైన్‌లో గ్రోసరీల కొనుగోలు నేడు ఎక్కువ అయింది. స్టోర్ వరకు వెళ్లి, కావాల్సినవన్నీ ఒకేసారి కొనుగోలు చేసి తెచ్చుకునేంత తీరిక, ఓపిక తగ్గిపోతున్నాయి. అందుకే ఈ రోజుల్లో ఎన్నో సంస్థలు గ్రోసరీపై దృష్టిపెట్టాయి. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, బిగ్ బాస్కెట్, రిలయన్స్ ఇలా ఎన్నో సంస్థలు ఉన్నాయి. అంతేకాకుండా ఆర్డర్ ఇచ్చిన 10-20 నిమిషాల్లోపే డెలివరీ చేస్తామనే జొమాటో బ్లింకిట్, స్విగ్గీ ఇన్ స్టామార్ట్, బిగ్ బాస్కెట్‌నౌ, డంజో, జెప్టో కూడా ఉన్నాయి. అయితే



ఆన్‌లైన్‌లో గ్రోసరీ కోసం ఆర్డర్ చేసే వినియోగదారులు, డెలివరీ ఛార్జీలు చెల్లించేందుకు ఇష్టపడడం లేదు. అవసరమైతే గంటల తరబడి, ఒకటి, రెండు రోజుల తర్వాత తెచ్చిచ్చినా ఫర్వాలేదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా ఉన్నట్లు లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. అర గంటలోపు కావాల్సిన సరుకులను పొందేందుకు అవసరమైతే డెలివరీ ఛార్జీ చెల్లించడానికి సుముఖమేనన్న వారు కేవలం 3 శాతమే నని ఈ సర్వే వెల్లడించింది. ఆన్‌లైన్‌లో గ్రోసరీ ఆర్డర్లు ఇచ్చే వినియోగదారుల్లో మూడింట ఒక వంతు మంది 3 గంటల నుంచి 24 గంటల్లో డెలివరీ కోరుకుంటున్నారు. పైగా డెలివరీ ఫీజు ఉండకూడదన్నదే వీరి అభిమతంగా ఉంది. ఇక మూడు గంటల్లోపే డెలివరీ చేస్తేతక్కువ మొత్తం డెలివరీ ఛార్జీ చెల్లిస్తామని 11 శాతం మంది చెప్పారు.

## స్టాక్ సూచీలను వీడని నష్టాలు

**ముంబై, జనవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణి కనబరచాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇన్వెస్ట్‌మెంట్లను వెనక్కి తీసుకుం టుండడం మార్కెట్లపై ప్రభావాన్ని చూపుతోంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 452 పాయింట్లు నష్టపోయి 59,900 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 132 పాయింట్లు నష్టపోయి 17,859 పాయింట్లకు చేరింది. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సూచి తప్ప మిగిలిన అన్ని సూచీలు శుక్రవారం నష్టాలను చవి చూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐటిసి, ఎల్అండ్‌టి చొప్పున లాభపడ్డాయి. టిసిఎస్ 2.97శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 2.81శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 2.63శాతం, టెక్ మహీంద్రా 2.40శాతం, బజాజ్ ఫైనాన్స్ 1.95 శాతం చొప్పున నష్టపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.